UNIVERSAL
LIBRARY
OU_204529
UNIVERSAL
LIBRARY

OSMANIA UNIVERSITY LIBRARY

Call No. T 81.6 S62T

Accession No. T 739

Author శివరామశాస్త్రి, వేలూరు.

Title తెలుకుట్టువము.

This book should be returned on or before the date last marked below.

త్రాలుకుట్టనము

వేలూరి [illegible] శాస్త్రి

శతావధానిచే

రచియింపఁబడి

చంద్రికా ముద్రాక్షరశాలయందు

ముద్రింపింపఁబడియె.

1913.

As. 4

రపాటను కొందవున్న మీరిపరీధావివత్సరపుఁ బత్రికలలో నెన్నిటియందో యిట్లే ప్రకటించికొనియున్నారు. ఇది ప్రమాదమనుకొందము, తిరుపతి వేంకటేశ్వరులు నాయవధానవిషయమై శ్రమపుచ్చుకొనుటనుగూర్చి మీరంతగా విచారించితిరేమి, గురువులు శిష్యులయెడల దయగల్గి వారి శ్రేయమునకు యత్నించుటతప్పా? కృతఘ్నుఁడనైనచో నేనువారు శ్రమపుచ్చుకొనలేదని వ్రాయఁగలుగుదునుగాని లేనిచో నెట్లు వ్రాయఁగలను; వారివిద్యవారిదయవలన నాయందుఁ బ్రవేశించికదా? నేనాయవధానమును జేయఁగల్గితిని అట్టిచో వారు శ్రమపుచ్చుకొనిరనినఁ దప్పేమి లేదువారేచేసినాకాయశము నిచ్చిరందురా? అట్లనివారుచేసి మీకునునీయవచ్చునుగా? మిమ్ముఁ గుహనావధానులనిజగమేఁ చెప్పికొనియెడిని అనామకుఁడుకూడ నేదో వ్రాసెనుగాని నన్నుఁ గుహనావధానియని వ్రాయలేదే? వ్రాసినచోఁ బేరుపెట్టియుక్కునింజూపుఁడు- మఱియు నాయనామకుని వ్రాఁతను బ్రకటించికొని పశ్చాత్తాపపడి దిద్దుబాటును బ్రకటించిన కేసరిలోని ప్రకటనకు మీరేమియర్థమును జెప్పుచుంటిరి। మొగమెత్తుఁడు.

A Correction.

దిద్దుబాటు

గుంటూరు అవధానము.

"గుంటూరు అవధానము" అను పేరట సత్యవాదియను ఉపవిలేఖరి మాకు వ్రాసిన లేఖను వెనుకటిపత్రికలో ప్రచురించి యున్నారము. అందు వేలూరి శివరామశాస్త్రిగారిచే చేయబడిన శతావధానము సరిగా చేయబడలేదని సత్యవాదిగారు వ్రాసెను, ఇది అసత్యమగు లేఖగా మాకుతరువాత తెలియవచ్చినది. మఱియు శివరామశాస్త్రిగారిని శివరాముడనియు సత్యవాదిగారు వ్రాసిరి. మేము ఈపేరు కవిత్వము చెప్పుటయందు తమనమ్రత (Modesty)ను జూపుటకు వహించిన నామమని దలంచి, దిద్దుబాటుచేయకుండ ప్రకటించినారము. వీరినిగూర్చి మేము యెప్పుడును వినియుండకపోవుటచే ఇట్టిపొరపాటు తటస్థించినది.

తొలిపలుకు

క॥ "కాకేమి తన్నుఁ దిట్టెను
గోకిలతన్నేమి ధనము కోకొమ్మనెనే
లోకము పగయగుఁ బరుసని
వాకునఁ జుట్టమగు మధురవాక్యమువలనన్"॥

అని సంకుసాలనరసింహాకవి వచించినదెంతయు ననుభవము. "గన్నవరమున వేలూరి శివరామశాస్త్రి నిబరాభవము చేసితిమని యేమేమో పెడప్రల్లదముల స్వకరపల్లవములతో వ్రాసినమన కొప్పరపుసోదరుల గ్రామ్యసంభాషణకంటె మా వెంకటరామకృష్ణకవుల యప్రసక్తప్రసంగములేసుప్రశస్తములు. ఏమందురా! కనుకలిమాత్రఁ గొప్పరపుసోదరులు నాకుఁబరాజయము చేసిరి. శ్రీవెంకటరామకృష్ణకవులో వినుకలిమాత్ర నేనాసక్తనుగనిపట్టిరి. గ్రామ్యనాగరవిభవములకీమాత్రము భేదముండుటబ్బురము కాదు. ఔరా! యనాత్మజ్ఞత! శివరామశాస్త్రి యనఁగా బిడాలోపాఖ్యానకర్తయే నా "యని యందలిరహస్యమును దాముగుత్తించినటులు చెప్పించియు నన్ను దూషించుట మిగుల నసహ్యము కద. కానిండు. ఈ దోసపుగాలి యెంతవఱకు వీవవలెనో. వీరియట్టహాసమునఁ గొన్నిపంక్తులకే నేను ప్రత్యుత్తరమీవలసినను, విద్యావిషయముగుట మిగిలినదియు నప్రసక్తము కాదు. తొలుదొల్త నాకు మిగుల సంబంధించిన విషయమును, నటుపై శేషమును నచ్చొత్తింపఁబడినవి. అట్టహాసాంతర్గతమగు పత్రికాప్రహసనము కట్టినగుడ్డయగుటచే నిందుఁ జేర్పఁబడలేదు. సహృదయులు క్రమముగ విచారింతురుగాక.

సహనావవతు ।
సహనౌభునక్తు
సహవీర్యంకరవావహై ।
తేజస్వినావధీతమస్తు
మావిద్విషావహై

వేలూరి శివరామశాస్త్రి
శతావధాని.

మనకుఁగా నవతరించిన యభినవసరస్వతికిఁ బ్రచ్ఛన్ననామములగు దొంగలవ్రాఁతలు బయటఁబెట్టి యథార్థమును నివేదించుట పాడికయగునా! అదియీవిషయమై వ్రాసిన వ్రాఁతలలో మీరు ఖండింపఁదగినదొక యక్షరమేనియున్నచో సప్రమాణముగ ఖండింపుఁడు. అప్పుడు దానిఁద్రోసివేయవచ్చును. ఊరక దొంగలు దొంగలుఁగలసి యూళ్లు పంచికొనినట్లు వ్రాయుటయు నొకతెలివా! ఎప్పుడేని సత్యమునకే పాటు పడవలయును గదా మీకవితకిప్పటికిని సప్రచ్ఛన్నలవ్రాఁతలయందలి సత్యమెఱుఁగరాకున్న యదిగాని యాంధ్రపత్రిక వ్రాసియేయున్నది చూడుఁడు. ఇంతయగౌరవముగా నీప్రచ్ఛన్నులను గౌరవాధికులు మానుచుండమి, కవితయొక్క యసూయ, పొగలెగయుటకుఁ గతమే మేజబాబొసఁగుఁడు. కృష్ణలో దొం. యదార్థవాదియిచ్చిన ప్రత్యుత్తరమేమేనియున్నదా! ఇట్లనేకప్రాజ్ఞులు నిరసించుచున్న యసత్యపుఁ బురాణమును మరలఁ బ్రకటించికొనిన ఫలమేమి «కర్తా కారయితా» యను శ్లోకమున కుదాహరణమగుటకా! మీకవితయవివేకమును జాటవలెను చూపితిని. ఇంకను జూపవలసినవి కలవు. గ్రంథవిస్తరభీతిచే నుపేక్షింపఁబడియె. ఇంకఁ బ్రస్తుతమవధరింపుఁడు.

ఉ॥ నేనవధానముల్ సలుపనేరనటంచుమృషోక్తులాడు మీ
కేను జవాబు వ్రాయుటిది యెంతయుఁ బ్రస్తుతమయ్యె రాగి యే
గానికి మాఱునట్టి యలకాకవులంబలె వేసికొన్న దో
కోఁ నిజమెట్టిదో తెలిసికొందురుగాక వివేకులియ్యెడన్॥

ఉ॥ నాయవధానముం గని మనంబున సంతసమందియిచ్చు నా
యాయి మహానుభావుల యథార్థపు లేఖలు గప్పిపుచ్చి యే
వాయిరొయొ పేరుమార్చికొని వాగినవాగుడుఁబట్టి యేదియో
గోయిరొయొకండు త్రవ్వికొనఁగూడునె యందునఁగూలనెంచుచున్॥

ఉ॥ సోదరులార! నాపయి యసూయవహించెదరేల! మీవలెం
గాదవధానముల్ సలుపఁగాఁగల "గాఁగలనంచుఁ జెప్పికోఁ
గాదిటు లేనునన్నుతించి గర్వముగాఁదలపోయువచ్చు మీ
శ్రద్ధోయుపాయమేర్పఱచి యీవిశయమ్మునదీర్చికోఁదగున్॥

ఉ॥ రమ్మనువారొ మీకడకురండని నేను లిఖింపనా సమీ
పమ్మునకీరువచ్చెదరొ భారముగాఁ దలపోయకుండ రం
గమ్మదిటమ్ముచేసికొని క్రన్ననఁదెల్పుఁడు నావధానపుం
గమ్మదనంబుజూపెద వికస్వర సుస్వరభాస్వరమ్ముగన్॥

చ॥ కలిగినవట్టుశక్తినినొ కానొక చో సభచేసిమీకొగిఁ
దెలిపెదమీసుశక్తిసభ దెల్పుఁడటంచడుగన్ భయంబుమీ
కలవడుహేతువియ్యెడల నాస్త్రిజవాబునొసంగుఁడేదియో
గిలుకకరెంటనొక్కటికొగిన్ బహులీరు లిఖింపుఁడొప్పగున్॥

ఉ॥ కన్నులుదేవుఁడిచ్చె నవిగల్గినయందులకున్ ఫలమ్ముదాఁ
దిన్నగఁజూచివ్రాయుటయె దేఁబెలకూఁతలు నిక్కువంబులో!
అన్నలు! తక్కుపండితుల యయ్యయివ్రాఁతలె నిక్కువంబులో!
క్రన్ననమీరుచూచెదగు గాకబహూక్తులు వ్రాయనేటికిన్॥

శా॥ లేదా చక్కఁగబుద్ధితెచ్చుకొని చాలింపుఁడుమీగోలసీ!
కాదంచుం గవివర్యులిచ్చెడివషట్కారంబులం జూచికొం
డీదారిన్ విడువుండు బాగుపడుఁడో తేయెయ్యు శ్రీసూర్యరా
ట్ప్రీభర్తన్ బట్టియునేనిఁగల్గవటయిస్సీ! మీకెహా యోగ్యతల్॥

ఉ॥ ఎల్లరుయోగ్యుఁడంచు నుతియింపఁగఁ బొంపిరివోవుసూర్యరా
ట్తల్లజుఁడొక్కమాఱు కవితంగనెనేనియు మీరువ్రాయు నీ
ప్రల్లదముల్ సహింపఁడవి పల్కెదనాకిటుతోఁచెనిక నే
నల్లనృపాలుఁడా కవితనారయు సంఘటనంబు గావుతన్॥

ఉ॥ ఆతఁడుచూచెనేని వృథయైనప్రసంగమువ్రాసి ద్రవ్యపుం
దాతకుఁగూడ దుర్యశముదార్చెదరంచుఁ దలంచి చక్కనౌ
నీతినిఁ జెప్పనంచు మదినేదలపోసెద నిప్పుడేనియా
నేతభవత్ప్రసంగము విసీవినవగ్గు క్షమింపకుండుతన్॥

మరియు సత్యవాదిగారు విద్యాధికులనియు లేఖల వ్రాయుటయందు తమజవాబుదారి గ్రహించినారనియు మేము భావించుటవలన వారి లేఖను ప్రచురము జేసినారము ఇట్టి పొరబాటు గల్గినందులకు చింతిల్లుచున్నారము. [ఆంధ్రకేసరి]"

ఇవియేకదా కేసరిలోనిపంక్తులు, ఈపంక్తులకు మీరుప్రకటించిన తాత్పర్యము నొప్పికొనియెడి దద్దమ్మకూడ జగమునందుండెనని యోచించితిరా? ఇంతియకాక వారి జాబుకూడఁ గనుఁడు.

J GURUNADHAM, B A.
Editor, Andhrakesari.

Rajahmundry,
Dated 13th October 1911

SIR,

Re-your registered card dated 11th October 1911, You are requested to refer to the 'Andhrakesari' dated 29th September 1911, page 6 column 3, when a 'correction' was published regarding the matter you have written to me about I am advised to add that nothing more can be done.

M. R. Ry.
R. Hanumaiah Pantulu Garu, B. A
First Grade Pleader,
Guntur.

I am
Yours faithfully
GURUNADHAM,
Editor.

పిల్లికనులుమూసికొని పాలుద్రావిన నితరులు గుర్తింపరనుకొంటిరా? ప్రత్యుతము గాకున్నను మీరసత్యమునాడుటకుజంకరనుటకిఁకనొక మీవ్రాఁత కృష్ణాపత్రికలో మీరుప్రకటించిన గీరతవ్యాసము చూచినఁ జాలును ఈవ్రాఁతయెంత తెల్విగనున్నదో యీవ్రాఁతయునంతే తెల్విగనున్నదని తెలిసికొనుఁడు. బ్ర॥ జయంతిభగీరథశాస్త్రులవారివద్ద మీలో వెంకటరామశాస్త్రిగారు కొన్ని విశేషములను దెలిసికొనిరేమండి, అంతియకాని కామదిలోను త్తరార్థము మొదలిడి పాఠముచెప్పవలేదేమండి, ఇంతకన్న శాస్త్రులవారికే కొన్నిసంగతులను బోధింప వారి యొద్దఁబ్రవేశించిరనిన యుక్తముగానుండును "పిల్లికనులుమూసికొని" అనుసామెతనుమ సల్లక్షప్తికిఁ దెచ్చికొనుఁడు ఈకారణముననే బ్ర॥ శ్రీ॥ మధునాపంతుల వెంకట

సుబ్బారావుగారు మిమ్ముంగూర్చి ప్రకటించియేయున్నారు. (అభినవ) వీరు మీకు ముఖ్యబంధువులని నేను వ్రాయుట పునరుక్తము మీతత్వము చిన్నప్పటినుండియు నెఱిఁగిన యిమ్మహామహుఁడు మీకుఁదగినబిరుదమునిచ్చెనని సంతోషింపవలసియున్నది. వెంకటశాస్త్రులవారికిని మీకును వివాదముగాన వారివద్దఁజదివినదిలేదనుటకవసరముగల్గినదికాని భగీరథశాస్త్రులవారికిని మీకును అట్టిదిలవమును లేకే ఆయీధోరణింబట్టి ప్రకృతము నన్నుఁగూర్చివ్రాసిన యప్రస్తుతాట్టహాసము పట్టపగటిదొంగతనపు సామెతకుదాహరణమని నొక్కి పలుకక తప్పదు. దానికిఁదథ్యముగా కృష్ణనుండియేమి దేశమాతనుండియేమి యితరమునుండియేమివారందుసంగ్రహించిన వ్రాఁతలన్నియు ననామకులవి అనఁగాఁ బేరు దాఁచిప్రకటించినవొంగలవి యగుటఁగూడఁబ్రబలాధారము దర్బారునుండికూడ మీరేవో సంగ్రహించియున్నారు, అయ్యవి నాకు సంబంధించినవికావుగాన విమర్శింపకమిన్నకుంటిని ఈపంక్తులఁగనుఁడు అభినవసరస్వతి॥ (రోషముతో) వారివిషయమై యిట్టిమాటలు నీవననవలయుఁగాని మఱెవ్వరుననరు.........కృష్ణ॥ అభినవసరస్వతి మాటలకేమిలే దానికేమేని వ్రాసియిత్తురని వారినట్లూరక పొగడుచుండును॥ ఈప్రసంగమెందులకుఁ జేయవలెను. అభినవసరస్వతి మీకేమపకారముచేసినది, సరస్వతినోటనుండి వచ్చినమాటలుగాక అపభ్రంశనామముగల పత్రికలమాటలా మీకుఁబ్రమాణము ఇదిగాక కృష్ణ యీప్రసంగముచేసినట్లు వ్రాసితిరిగదా! అందులకుఁబ్రమాణమీయఁగలరా! మఱియు నీమొండిప్రసంగముగూడ శోచ్యస్థితిలో నేయున్నయది దేశమాత॥ ఎందులకూరకకలహించెదరు ఆవిషయమై కవియు రాజును మంత్రిప్రగడభుజంగరావుగారి నిష్కృష్టాభిప్రాయమొకటిచాలును॥ ఈవ్రాఁతలో సత్యతత్పరుఁడన్నవిశేషణము మీరువేయుమఱచితిరి. అదిగదా ప్రకృతముకావలసియున్నది. ఆయనవ్రాసిన యప్రసక్తపువ్రాఁతకు దిరుపతి వెంకటేశ్వరులిచ్చిన ప్రత్యుత్తరమునుగూడఁ బ్రకటించి దానిపై శ్రీభుజంగరావుగారికుత్తరమునొసఁగక మిన్నకుండిన పిదపఁగూడ దేశమాతయిట్టిమాట నెట్లుపలుకు నోనాకరయరాకున్నది లేదా యాదేశమాతచేమరల నీమాటబలికింపఁగలిగితిరేని కొంతయుక్తము, మీరులేశమును సంశయములేక యేదోవ్రాసికొందురనుటకుఁబ్రమాణములనేకములుకలవు. "తెలియమే రామకృష్ణులతో విరోధించి శృంగభంగముగన్న భంగియెల్ల" ఈపద్యములెవరో శాఖాఖమాని వ్రాసినవ్రాయుఁగాక మీవ్రాసిన శృంగభంగము నిదివఱకు దెగడినవారేగాని పొగడినవారొక్కరును లేరుగదా ఏవిధముగా నీపద్యములు ప్రకటింపఁగలిగితిరో సెలవొసగుఁడు అభినవసరస్వతిగౌరవమెట్టిదో దర్బారుగౌరవమెట్టిదో మీకుఁదెలియకపోవుఁగాక లోకమెఱుఁగుఁగదా? ధర్మ

ఉ॥ పత్రికయన్న సత్యమునుబల్కుట కేర్పడెనంతెకాని యే
కృత్రిమపుంబ్రసంగము లిఖించుచు సత్యముగప్పిపుచ్చి స
ర్వత్రచివాటులందినెడి పత్రికపత్రికయౌనె? "కాదుమా
పుత్రికయంచుఁబల్కెదరొ పుత్రికయిట్టిదిపుట్టియేమగుఁ॥

(గారపుబిడ్డ)

ఉ॥ నేనవధానముఁ సలుపనేరనెయంచును జింతఁబెంపుఁడ
ద్దాననెయౌదురొక్కొ యవధానులుమీరలునాయశక్తిచే
లేనిసుశక్తి మీకెటులవెలింగెడి దొంగలవ్రాఁత లింకపై
నేనిస్వపత్రికం గొనకుఁడెవ్వరు నవ్వెదరయ్య సోదరుల్॥

ఉ॥ దొంగతనమ్మొనర్చునయదూరుఁడుమాత్రమెదోషిగాఁడువాఁ
డొంగడినమ్మ వస్తువుల నార్జనచేసినవాఁడుగూడ స
త్సంగతుఁడయ్యు దోషియగు సత్యమెఱింగి పరిగ్రహించెనే
నింగణియింపశక్యమగునే? యపరాధముచర్చసేయుఁడీ!॥

ఉ॥ చాలువృథాప్రసంగము ప్రసక్తికిఁగాని ప్రసక్తిగాననుఁ
బాలిశుఁడొంచువ్రాసినయపాత్రపువ్రాఁతకుఁ దప్పుదిద్దికోఁ
జాలిన పత్రికల్ దెలిసి చట్టనన్ శివరాముఁ డన్నయా
వ్రాలునెటుల్ లిఖించితిరి వారికిఁదప్పుయిమీకుఁ గాదొకో?॥

మ॥ శివరాముండనువ్రాఁత తప్పనుచు వ్రాసెంగాని భ్రష్టయ్యెనా
యవధానంబనుమాట కాదనుచుమీ రర్థంబుగల్పించుచుఁ
శివరాముండను నక్కరంబులను నిస్సీయెట్టువ్రాయించి స
త్కవులందేర్పఁదలంచినారొ యవివక్షాణింపుఁడో సోదరుల్॥

చ॥ శివుఁడనొ లేక రాముఁడనొ చేసెదనో మఱిచేయలేనొనా
కవనముచూపఁగాఁ దలఁపుగల్గిన జాబు లిఖింపుఁడూరకే

VIII

సువిసువ్రుఁగక్కు పద్దెముల సూరులు నవ్వాలిఖింపనేల? యే
కవితయొ తేరఁగా నొకటి గల్గుటకున్ ఫలమిట్టిదా నొకో!॥

ఉ॥ తక్కినదానికేమి యవధానము నాయది యెట్టిదో భవ
ద్వాక్కునఁ బల్కఁజేయుటకుఁ దద్దయుఁ గోరెద మీరు పత్రికా
భుక్కులు గాన యత్నమిది పోలకపోదిదె మ్రొక్కుదున్ 'శివ
మ్మ్రొక్కినచోట మ్రొక్కకెటు లేదికిఁ దీరదు' నాఁగవింటిరే॥

మ॥ సభకున్ రావలె నోరువిప్పవలెమీ సామర్థ్యముంజూపి వా
గ్వైభుతంగాంచవలెన్ వృథాగ నొకచక్కిన్ డాఁగి నానాఁట రా
సభముల్ గోకిన పాశ్చాత్యలకు దాసత్వంబు గావించుమీ
కుభయాంబా! మతిభక్తియా! యుఱకెట్లో ఘోషింతురిచ్ఛాగతిన్॥

ఉ॥ వచ్చెద రమ్మటన్న నృపవల్లభునాజ్ఞను బొందిమీరలే
వచ్చిననింతకన్నను శుభంబుసేయుఁడు లేదయోని యే
పిచ్చియొ వెళ్ళఁగక్కుఁడు పెద్దలు నవ్వుచునున్న వారు మీ
కుచ్చితపుం బ్రసంగములకుం జెవియొగ్గఁడు ప్రాజ్ఞుఁడొక్కఁడున్॥

తాలుకుట్టనము

"సరసపరిషత్కర్ణశ్రావ్యాంకవిత్వరసాయనం
విరసమనసాం నేతుం నేహామహే శ్రవణాన్తికమ్
మృగమదరసంబింబోష్ఠీ నాం కఠోర కుచోచితం
జఘననికటే క్లిన్నే లిమ్పేజ్జరన్మహిష స్యకః"

ఉ॥ కొండల బండలన్నదుల గొప్పసముద్రముల న్వెలుంగు బ్ర
హ్మాండము మ్రింగ నెంచి భవదాస్యబిలంబుననుండి వచ్చునీ
కొంవాక యట్టహాసమునకుం గగురీతిగఁ దాలుకుట్టనం
బొందు రచింపఁగావలసె నుక్కిరిబిక్కిరి కాకయుండుటన్.

ఉ॥ దగ్గినఁ దుమ్మినందనకు దాపున వారికి నోటి తుంపరల్
వెగ్గలమై మొగానఁబడి పెల్లుదయింపఁగఁ జేయుఁ గోపమీ
పగ్గియదెట్టిదో కడునెపంబులు పంబిన యట్టహాసపుం
గొగ్గితలల్ గనుంగొనిన గోలె నసహ్యము తానపుట్టదే?

శా॥ కైలాసాచలసానుసీమలను శ్రీకంఠుండు తాఁదాండవ
వ్యాలోలుండయి దిక్కటాహములు శ్వైత్యంబందఁగాఁ జేసెను
ద్వేలప్రక్రియ నట్టహాసమును దద్విక్రాంతిఁ జూపింపఁగాఁ।
బోలెన్ వీరలు కూడఁ జేసి రిటులం బో! అట్టహాసంబునన్.

గీ॥ అతిశయము మాకె కాదు మా హాసమునకుఁ
గూడఁ గలదంచుఁ దెలిపెడి మాడి "*కట్ట"

అట్టహాసము.

చ॥ కదిసిన సొరవోవుచును గబ్బపుదొంతుల సత్పదార్థముల్

"*అట్టావతిశయత్వేహా"

యనుపదంబును దగిలించుకొనుట లెస్స
యతిశయమ్మున కతిశయ మ్మార మీకు.

ఉ॥ పిచ్చివిమ్రగ్గు మానవుఁడు ప్రేలునెటో యెదురున్నవాఁడుతా
సచ్చరితుండు నైనను బ్రసక్తికిఁగాని ప్రసక్తిగా వృథా
కుచ్చితపుం బ్రసంగముల గొణ్గును, నవ్వును వెఱ్ఱినవ్వుఁ జే
రిచ్చకమాడుఁ గూడదనె నేనియుఁ ద్రోయును ఝాలఱప్పలన్.

శా॥ మేలా నాలుగు పిప్పి ముక్కలను నెమ్మిన్నేర్చి యెవ్వారిపైఁ
గాలుంద్రవ్వఁగ నీతి యింతవలదా! కయ్యంబె వియ్యంబుగా
నాలోచించి రజఃకణంబులను దానట్టిట్టులం జిమ్మి డీ
కోలుం జేసెడు నాలపోతు బలె మైకోల్పేఁత యేపాడియా?

ఉ॥ "దారిని దప్పిపోతిర"ని ధార్ఢ్యముగా వచియించినట్టి వే
టూరి ప్రభాకరుండు భవదుత్తరపాత్రుఁడు కాక శిష్యధి
క్కారము నొందఁ బాత్రతనుగాంచెనొకో, "నయ"మింతచాలు నీ
గారవముం బ్రశిష్యునికి కారము పంపఁగఁ జేయలేదుగా.

చ॥ తిరుపతి వేంకటేశులకె తిన్నఁగ జాబునొసంగ గౌరవ
స్థిరతకు లోటుగాఁ దమరుతేల్చెడు నప్పుడు వారిపాదపం

కదుకుచు సెట్టివారిఁ బొడఁగన్నను గుఱ్ఱనిస్నేహసౌఖ్యముల్
మదికి నసహ్యమౌ కునకమార్గమునం జరియించుచున్న దు
ష్పృథకవులెల్ల మత్కృతిఁ దప్పులుపట్టక యూరకుండుఁడీ.

శా॥ గాఢార్థ ప్రతిపాదన క్రమకళాకౌశల్యముల్లేక వా
చాటక్కార్కుటితోడఁ దామతముమర్ఘ్యాయించుఁ గైవారముల్
ప్రాభింజేయుచుఁ బ్రాజ్ఞులన్నగుచు గర్వగ్రంధులైయుండు న
మ్మూర్ఖప్రాంతులు మెచ్చకుండుటయెసమ్మోదంబుమాకొంట్లకున్.

కరుహారజఃకణంబులవి కన్పడునే పయిపైని బండిపై
నరుగఁగఁజాలునట్టి తమయంతటి వారలకన్నుదోయికిన్.

చ॥ అలవడకుండుఁగాక తమయంతటిపాండితి లేకపోవుఁగా
కలఘుకవిత్వవిస్ఫురణ యబ్బకపోవునుగాక యిందిరా
కలుషదయాప్రసారము చకారగుడుల్ తమ నోటనైనన్
వెలువడఁజేయఁగాఁ దగు వివేకమొకించుక లేని వాఁడొకో?

మ॥ కవితావాసనయింతకల్గినను బింకంబూని సర్వజ్ఞుఁడం
చవలోకింపఁగఁ జన్న?మాలకరి యొయ్యంబూవులం గ్రువ్వరీ
తి విశేషంబొకో! మాటలల్లుపనినాదేశంబు గాపాడుటో
కువిధంబియ్యది యెంత చెప్పిన నహో! కుక్షింభరిత్వంబెనో!

ఉ॥ పద్దెములన్నమాత్రమునఁ బామరులందఱు బ్రహ్మవిద్యయే
యిద్దనుకొందు "ఇంత యిది యెందుకు" నీచపదార్థపుంజము
న్ముద్దొడఁగూర్చునట్లు కవిముఖ్యుఁ డొనర్పఁగవచ్చుఁగాని యం
దొద్దిక బుద్ధిచొప్పఱచి యోజనచేసినఁ దేలకుండునే?

ఉ॥ చాలఁగదోషముల్ దెలియఁజాలక యల్లికలల్లనేర్చుటల్
కేలుబవల్లు సత్కవులరీతిని నిక్కన కాకవుల్ ధరన్
బోలరు సత్కవీశ్వరుల పోలిక రాజమరాళపుంజముల్
పాలును నీరువేర్పఱచు భావముకాకములందుఁ గల్గునే?

చళ్లపిళ్ల వేంకటశాస్త్రిగారు స్వీయనామముతోఁ బ్రకటించు పాశుపతమువలెఁ గాక యాచార్యనామధేయప్రణీతమ్మయిన యత్యద్భుత విమర్శనము గర్ణకఠోరములగు వాక్యములచేనిండియున్నది. ఇందుఁబరనిందలు నాత్మస్తోత్రములుదక్క వేఱువిషయము లెవ్వియుఁ లేవు. కావున దీనికిబదులు వ్రాయనక్కఱయే లేదు.

ఉ॥ మెచ్చియొకింతగౌరవము మెచ్చకయుండి లఘుత్వలేశముల్
దెచ్చుటకున్ సమర్థులె కృతిక్రియకుం గుకవిత్వగర్వితుల్
తచ్చరితంబుపేతుకుచితంబగుఁ గాకనగంగనైనవా
క్రుచ్చియజాగళస్తనస గోత్రులువారలనెన్న నేటికిన్

ఉ॥ దొంగతనమ్మొనర్చు నయదూరునికైనను దీపమార్పుచో
ముంగలనున్న పెంధనము మ్రుచ్చిలుచో నెలుఁగెత్తఁబీఁకె ను
క్కుం గమకించుచోఁ దెలుపుఁగాదని కూడదటంచు నాత్మయా
వెంగలి లొంగఁ డాత్మకవివేకపు మాయయె యావరింపఁగన్.

చ॥ తెలియక కాదు మీరలిటు తిట్టితిరయ్యయి వారలంబసం
దులు దులకించు మాటలను దొప్పలుదోరలుగాఁ గవిత్వపుం
దళుకు బడాయిచూపెడు విధంబది మీమది నెంతయున్నదో
బళిబళి! యెంతయుండినను బాగొకొ యింతటినోటివట్టముల్.

మ॥ జననంబాదిగ సంగడంబొ మఱిశిష్యత్వంబొ యింకేదియో
పెనుసంబంధముకల్గి యేదొయొకఁడో ద్వేషంబు దోషంబుచే
తను నవ్వాని రహస్యసంగతులపుంతన్ లోకముంగూర్చితె
ల్పినచో వానికి నట్టిదుష్టునికి నోలింగల్గునే నిష్కృతుల్.

చ॥ తనకువిరోధమున్నదని తక్కొరుఁడెవ్వఁడో ద్వేషినిందచే
సిన విని సంతసించి పగచేఁ దమపక్షమువాఁడటంచుఁ బె
ల్చనుసివమెత్తి యాడుటయుఁ జంకలుగొట్టుట యట్టహాసపుం
బనులును నోటివట్టమును బైల్పఱించె నిదెంతవింతయో.

అనుపింగళినూరనార్యుని వచనమనుసరింపఁ దగినదియే. ఐనను ''వేసినబొల్లనూరకున్న వెఱ్ఱివాఁడే గెలుచు'' ననుసామెతను దలచి యాపొల్లువ్రాఁతలకు జవాబుచెప్పఁ బూనినారము. సహృదయులుమన్నింతురుగాత! శాస్త్రిగారూ! వేంకటరామకృష్ణ గ్రంథమాలలోని మొదటిపీఠిక యత్యద్భుత శతావధానమునకే సంబంధించునదిగావున రాజానురంజనమునకు మొదటనుండగూడదనికదా? మీకుశంక! వినుండు.

శ్రీ పీఠికాపురమ్మున మామొదట మేమొనరించిన యవధానములకు రాజానురంజనము పద్యరూపమగు నుపోద్ఘాతమనఁదగి యున్నది. కాని యందు ఘంటాశతవిషయము మాత్రము ప్రస్తావింపఁబడలేదు. అంతకుమున్నె మేము శతవిధానమునొనరింపఁదలంచుకొనకుండుటయే దానికిఁగారణము. ఐననుభవితవ్యతాబలమ్ముచే ఘంటా

గీ॥ తమవిరోధికి నింత శాత్రవుఁడొకండు
దొరికెనంచును నింత సంతోసమేల?
సున్నపైసున్న లెన్నైనియున్న నేమి
పెరుఁగునొడలి బలంబుసూపింపనోటు?

ఉ॥ అట్టివిరోధివైరి తమకాప్తుఁడఁటంచును దత్కృశక్తికిం
బట్టముగట్టి తాను నలవారలకన్నను మిన్నయయ్యె నె
ట్టెట్టులొ దాసభావమొమఱేదియొ చేసెడిరీతి గల్గువా
గ్ధట్టుల నీతియింకఁదమ గౌరవమేమి నెఱుంగఁగోరెదన్.

గీ॥ తనకు మేలును గీడువిన్ననువృపఱచు
శక్తిచేతను దీపారుసంగడీంద్ర
నట్టుపడుఁజూవె సంపాదనంబుచేయు
నోటిదుడుకున్న ద్వేషులు కోటిమంది.

వ॥ అది యేమో గ్రహచారమొక్కని మొగంబావంతగాంచంగఁ బె
ల్లుదయించున్ గడు నీసా, లేక మఱిసొంపో, యేదొ షష్టాష్టకం
బొదవన్ శత్రులకేమి లోటియఁటఁ జేయూపంగనే దారిని
ట్టెమరా వారలు నల్ల శాత్రవులు కానేలా! ప్రయత్నింపుమటల్.

సీ॥ తమయిచ్ఛవచ్చువృత్తములఁ బృచ్ఛకులయాం
కాంక్షదీర్పఁగ నొక్కగంటయుంట
చెప్పిన వొప్పునఁ దప్పులులేకుండఁ
గ్రాయు మఱియొకగంటయుంట

శతబీజమందు నాఁటఁబడియే యున్నది. అత్యద్భుత శతావధానక్రమమును దెలుపు నీపద్యము నరయుఁడు.

ఉ॥ చేయుటకొక్కగంటయది చెప్పినచొప్పునఁ దప్పకుండఁగా
వ్రాయుటకొక్కగంట సరి నారలలో నవధానపాండితీ

ధారణానూనావధారణచేఁ జక్క-

గాఁ జదువుట కొక్కగంటయంట

అరుదెంచు సభ్యుల యంతరాంతర ప్రసం

గంబు చేయుట కొక్కగంటయంట

గీ॥ వెరసి నాలుగుగంటలపేక్ష్యములఁట

తగునఁ టత్యద్భుత శతావధానమంట

ఔర! యియ్యదె విమతభయంకరమఁట

దండ మత్యద్భుత శతావధానులార.

చ॥ తమకుఁ దమంతఁ జెప్పికొను దార్ఢ్యము నూపిన భావమీయదీ

యమలవివేకముం గలిగినట్టిరయేని భవద్విధానముల్

విమతభయంకరంబులని లెక్కను జేర్పఁగ వచ్చుఁగాని చో

నెమిలికడానియీఁకెలను నేర్పుగఁ దాల్చిన కాకమౌఁగదా.

గీ॥ నూఱుపద్యమ్ములొకగంట నూటిపోయ

వచ్చుఁగాక ట్ల చెప్పినవానినట్ల

మఱలఁ జదివెనుపట్లనుగుటికి బారె

డెచ్చుఁ దగ్గించు సందేహ మెసఁగునయ్య.

స్థేయతకొక్కగంట యరుదెంచిన పెద్దలగారవింప నొం

డోయరగంటయో? వ్యర్థియుండవలెఁ ధరణీపురందరా!

శతావధానము నాలుగుగంటలలోఁ జేయుదుమనియు, నందుఁ గవిత్వము చెప్పుట కొక గంటయనియు, లేకరులు వ్రాయుటకొక గంటయనియు, మేము ధారణచేఁ జదువుటకొకగంటయనియు, సభ్యులతోఁ గలుగు నంతరాంతరప్రసంగమున కొకగంట యనియు సుజ్ఞాయింపుగాఁ బంచి యిందుఁ జేర్కొంటిమి. ఒకదానికాల మొకదాని కాలముతోఁ గొంతకలిసినను మొత్తముమీఁద సరిపడి నాలుగుగంటలలో నవధానము పూర్తికావచ్చుననియు, మధ్య ప్రసంగమంతగా రాకున్నచో నాకాలము గూడివచ్చుననియు నూహించితిమి, అంతియకాని మేము కేవలము గంటకు నూఱుపద్యములు చె

చ॥ ప్రకృతము సత్కవీశులు సభాస్థలిఁ జేయు శతావధానముల్
ప్రకరణమందనంగ నొకపాదము వెంబడి నొండుపాదముం
బ్రకటనచేసి యంతయును బారమునప్పనచేయు వేళయం
దె కలుగుఁదొట్రుపాటులని తెల్పఁగనేలబుధుల్ గ్రహింపరే?

చ॥ ప్రకృతశతావధానమునఁ బాదము చెప్పెడివేళయందు భ్రాం
తికలిగి స్థానపుంగుఱుతు తెన్నిడినన్ మఱిఁగొంతకొంత పృ
చ్ఛకుని విశేషమొక్కొకట సాయము చేసిననుంబొసంగుఁ గొం
త కసమసల్ గదా నవవిధానమునం దివియేని లేవుగా.

గీ॥ శతవధానముచేయంగ శక్తిలేని
వానికెట్టులఁ దెలియు నుపాయమట్లు
కాన యత్యద్భుత శతావధానమెఱుఁగ
నట్టివార లనుదురంచు నందురేమొ.

శా॥ వేగంబూనుచు నూఱుమందికి భవద్విధ్యుక్తమౌరీతి ధా
రాగాంభీర్యము పొంగిపొర్ల రచనారంభంబునుం జేసి వా
చాగాథం దగ ధారణం జదువ నుజ్జాయింపుగా నేకసం
ధాగ్రాహిత్వము నాఁగ దీనికణుమాత్రంబుల్ భిదల్లేవుగా.

వ్రాతలంపుతో నీపద్యమునందలి మొదటివాక్యము లిఖించియుండలేదు. ఈయర్థము నీ పద్య స్వభావమే ధ్రువపఱుచుచున్నది. మేమును బ్రహ్లాదవంశ పీఠికలో నీయభిప్రాయమును వెల్లడించియున్నారము, కావుననే యందు "మేమెప్పుడు నిట్లుచేయుటకుఁ గలలోను బ్రయత్నించియుండలేదు" అని నిష్కర్షించితిమి.

చ॥ అతులవివేక! మీరలొక యష్టవధానముగాఁగ నెంతురో
తమను మనమ్మునన్ శతవధానముఁ జూడఁగ వేడ్కగల్గునో
వినుతభయంకరమ్మగు నవీనవిధానము చిత్తగింతురో
నిముసములో నొనర్చెదము నేఁడిదిగోరితిసంచుఁ జెప్పఁడీ.

సీ॥ *ఒకమాఱు విని కళానికరంబులెల్ల నే
రిచి ప్రోడయౌ వరరుచియొకండు
†తురకమూవంతు పోటరుల కయ్యపుబాస
బోధచేసిన జగన్నాథుఁ డొకఁడు
‡నరసభూపాలీయ నామకాలంకృతి
గ్రంథసంధుఁడు మూర్తికవియొకండు
§చుళుకిత షట్ఛాస్త్ర జలధియౌ నెలకూచి
బాలసరస్వతీ ప్రాజ్ఞుఁడొకఁడు
గీ॥ తగినవట్టున కేక సంధాగ్రహత్వ
బిరుదపరికరులైరి యాపరమగురులె
యేకసంధాగ్రహత్వ మింతింతయొక్క-
వానినాలుక శారదవరలవలయు.

సీ॥ ఎవని నాలుక శారదేందు బింబస్ఫుర
ద్భాసురాంబరకు హల్లీసకంబు
ఎవని నెమ్మొగము బంహిష్ఠామర జ్యేష్ఠ
చతుర్థవాణికి మహా చత్వరంబు
ఎవని సత్కృతి కళానివహాపర్యంకికా
భ్యర్ణస్థితకు నవ్యపర్ణశాల
ఎవని యభ్యూహ యుత్కృష్టశబ్దాహ్వయ
దీపదీపితకు ఘంటాపథంబు

ఇందు రెండవపాదమునందుఁ జెప్పఁబడిన శతావధానము చేతియొకపాద

---

*కథాసరిత్-లంబ 1చూ2-3. †రసగంగా--పీఠిక, చూ. ‡సీ॥ఏకసంధోచిత శ్లో
భాషాకృత్యచతుర--నరస॥ §వాడుక.

గీ॥ ఎవఁడు పూర్వజనుస్సత్ర సవననిర్వి
శేషసంతర్పితాశేష శిష్యలోక
గీర్యథావత్త్స్వతామల కీర్తిసితప
తాకుఁడవ్వాఁడ యేకసంధాగ్రహుండు.

ఉ॥ కావున నెంతవారికెని గష్టమటంచును నొక్కి చెప్పఁగం
కావసరంబు లేద, యిటులద్భుతులెందఱొ లేకపోవుటే
యీవిధిచాలఁగష్టమనియెంచఁగనిశ్చయసాక్ష్యమాద్రిలో
కీవిజయైకతానులకె కేవలసాధ్యము దీనినమ్ముఁడీ.

గీ॥ ఉక్తనియమప్రకార సంయుక్తముగను
దగఁగ సత్యద్భుత శతావధానసరణి
నెవఁడు నిర్వహణము సేయ నెచ్చుగాఁడె
యేకసంధాగ్రహత్వంపుఁ బోకడలకు.

చెప్పనవధానమని తెలియనగు. మూఁడవపాదమునందుఁ జేర్కొనఁబడిన విసుతభయంకరమగు నవీనవిధాన మత్యద్భుతశతావధానమే. కాని శతవిధాన మెంతమాత్రమును గాదు. మీరు ముందొకచో నీపద్యమునకుఁ జేతగాని యర్థము చెప్పుకొని శతవిధానమునకన్వయించి "ఇవి వీరు మొట్టమొదట శ్రీవారియొద్దఁ జేసిన ప్రతిజ్ఞలుగదా? అంతయునున్న చేసి చూచుకొనకుండ నెట్లు ప్రతిజ్ఞసేయుదురు? ఇంటగెల్చికదా రచ్చను గెల్చుట? రాజానురంజనము పూర్వమా? విధానరచన పూర్వమా?" అని శంకించి మీ వెఱ్ఱియంతయు బైటఁబెట్టుకొంటిరి సుఁడీ!

చ॥ * * * * మీసభాస్థలముఁజేరి వధానము నాచరింపఁగాఁ
గుతుకము గల్గియుండె సముహూర్తపునుత్సవది చూడఁ జాల న
ద్భుతమెటులన్నఁ బృచ్ఛకుఁడు దోఁచినవర్ణనఁ గోరుమండ నా
చితిగల సత్కవుల్వినుతిసేయఁగ సోయగమైనపద్యముల్
శత మొకగంటలో సలుపఁజాలుదు * * * * *

ఇదియు సత్యద్భుత శతావధానమును దెలుపునదియే. ఇట్లే రాజానురంజనము మా మొదటి యవధానములగుఱించి పెక్కువిషయములఁ దెలుపుచున్నది. గద్యరూప

ఉ॥ ధారణతప్పకుండఁ గవితల్లజులందఱు సూచుచుండ మీ
గోరినపద్దెముల్ గొనియొకోవిదులందనియించుచోఁ గడుం
గోరి కెలుల్లసిల్లఁ బలుకుంజవరాలి వరాలురాలు బం
గారురువారపుందళుకు గద్దియఁబట్టము మీకుఁగట్టమే.

ఉ॥ నూటిని జెప్పి ధారణననూదితముందగఁ జేయఁబోవఁ బో
రోటు! పృథక్కృతిన్నములు నొక్కొకపద్దెమునొప్పఁజెప్పఁగొం
బాట యి దొక్కఁగొప్ప యలవాటుపడంగడఁగన్ గడింది స
య్యాటగ "మూలనున్న ముసలమ్మయుఁ" జేయు విగేయపద్ధతిన్.

శా॥ ఆచార్యుండన లేదటంచుఁ బదివేలందింపఁగానేల? నే
నాచక్కందగ దెల్పుదున్ మొదట సాహస్రప్రతుల్ మాత్రమే
మూచూపంగత మేమి? యీయదొకతప్పంగాదొ యత్యద్భుత
ప్రాచుర్యార్థ శతావధానములు పొల్పంబోలవే, లక్షలేన్.

సీ॥ కడుమెచ్చియును గుణగ్రహణ పారీణులా
తురత నీబిరుదంబు తొడిగిరంట

మఁగు పీఠికయు నాయవధాన తంత్రమును గొంతసంగ్రహముగా బోధించుచున్నది. క
ని యొక్కయద్భుత శతావధానమునే సంబంధించి యుండలేదు. మఱియు నది రాజ
నురంజనమును గుఱించియు ముచ్చటించియున్నది. విచారింపుఁడు కావుననే మొ
మొదట నవధానచరిత్రమును దెలుపు గద్యరూపమగు పీఠికయుఁ బిదప నవధాన లక్ష
ణము మున్నగు వివిధవిషయములను దెలుపు రాజానురంజనమును గూర్పఁబడినవి.

ముఖపత్రము దళసరిగా లేదనియుఁ గాగితములు పలుచగా నున్నవనియు శం
సనందులకు మీకుఁబదివేలు. ఆహా! ఎంతచక్కని శంకచేసితిరి! హా! హా! హా! ఎం
తమంచిశంక!! హా! హా! హా! హా! ఎంతదొడ్డ శంక!!!

"చరికొండ ధర్మకవి నాఁటినుండి లేని యీయత్యద్భుత బిరుదము, వీరియవధా
మున కెందుకు రావలెనో?" యని మీరు విచారించిన నేమిలాభము? గుణగ్రహణ ప
ణులచేనొసఁగఁబడిన యీబిరుదమునకు విచారమేల? అల్పజ్ఞులు, వసూయాగ్రస్తులు,

అల్పజ్ఞులును నసూయాగ్రస్తులంబోలెఁ
బండితులను మెచ్చుకుండెడియంట
చరికొండ ధర్మనసత్కవీశాదులా
వారల నట్లుంపవలయునంట
కవులమంచను నహంకారులు తిర్పతి,
వేంకటేశ్వరులు పిర్వేఁకుదురఁట

గీ॥ గుణవిదుల్ బిరుదులు తొడుగుదురుగాక
పండితులె మెచ్చెదరుగాక దండికవుల
టుండ నెవ్వారుచేయ లేరోటుమీరు
పోలఁజేతురు కాఁబోలుఁ బోలుఁబోలు॥

ఉ॥ మీరలుచేయ లేరనిన ''మేమెయటంచును విఱ్ఱవీఁగు న
వ్వారలె చేయఁజాలరలవారలు తిర్పతివేంకటేశులం"
చారయఁజెప్పియెవ్వరినో యాఱడివెట్టుట లచ్చునంబోకో
ధారుణిఁ "దేరగుఱ్ఱమును దంగెటుబఱ్కె"యనంగ నిట్టిదే॥

హంకారావిష్టులు విచారింతురని సరసులు పండితుల మెచ్చకుందురా? ధర్మనాదులన ట్లుంపుఁడు! ప్రస్తుతము మేమే కవులమని విఱ్ఱవీఁగు తిరుతితి వేంకటకవులెన్నఁడైన నిట్టియవధానమును జేయఁగలిగిరా? గోరంతలు కొండలుచేసి యిరువదిమందికి, ముప్పది మందికిఁ జెప్పినవన్నియు శతావధానములేయని పేరుపెట్టి యాగుట్టు బయటఁబడకుండ శతావధానసారమను నొక గ్రంథమునుబన్ని యందొక్కొక్క యవధానమునకుఁ బదిరెూ యిరువదిరెూ (అందుఁ గొన్ని యింటియొద్దఁ జెప్పుకొనినవే) పద్యములుమాత్రము వ్రాసి మేమానాఁడాసభలో నావిధముగఁ జేసిన శతావధానములోనివని తప్పవ్రాసి లోకులఁగనుబ్రామినయవధానములకంటె సర్వవిధముల నీయవధాన మత్యద్భుతముగ నుండకపోలేదు. కావున నీయత్యద్భుతబిరుదమట్టిశతావధానములకుఁ జెల్లదు గాని నిరాఘాటముగ రాజసభలోఁ బలువురుపండితుల సమక్షమునఁ బృచ్ఛకులు సభ్యులునను మోదించునట్లు నాలుగుగంటలలో నొనరించిన యీసంపూర్ణావధానమున కది తగియే యున్నది.

చ॥ గురువులు కార యాదురని గొణ్గఁగ నేల? కవీశ్వరుల్ ధురం
ధరులును బొల్వఁగా నవవిధానము మీర లెచేసి నెగ్గుచోఁ
దిరుపతి వేంకటేశ్వర సుధీమణులే తమశిష్యకోటిలోఁ
బరగుదురింత నిక్కమని పండితు లెంతురుగాక యింతటన్.

శా॥ ఈడంబోవక వెంటవెంటఁబడి యేదేనొక్కఁడేమాటమా
టాడంబోవ, విమర్శనాలుపది వ్రాయంబోలు మీబోంట్లకీ
జాడల్ లెక్కయె మూడలెక్కుడఁటయాశ్చర్యంబునిండారఁగొం
డాడంగాఁదగు గ్రంధరాజమది మీటాత్మాలకుంజంకునే?

క॥ ఆనందమనుట యిది ప్రా
సానకుఁబడు పాట్లు నాఁగ సత్యము జెప్పన్
మానియు మీరొన్డువున వి
జ్ఞానపుఁ దాత్పర్యదండకంబగు నొక్కొ॥

అమాయికలోకమా! శతావధానసారములోనివన్నియుఁ దిరుపతి వేంకటేశ్వరుల చేఁ దువముట్టింపఁబడిన సంపూర్ణావధానములేయనియు నందుదహరింపఁబడిన పద్యములాయవధానములసారమనియుఁ దలంపకుము! అందందు వారుచేసిన యష్టావధానప్రాయములగు కొన్నియవధానములకు శతావధానప్రతిష్ఠ నిలువుటకై యీగ్రంథము పాటుపడుచున్నదన్ని తెలిసికొనుము!! విస్తరమాగ్రంథవిమర్శమున వ్రాయఁబడుచున్నది.

ఆచార్యా!

శా. సందర్భమునుజూచి చెప్పెద మెడన్ శార్దూలవృత్తంబుమా
కెందైనందగియున్నచో నపుడు మత్తేభంబు నిర్మింతుమా
నందంబందినఁ జంపకోత్పలములన్ సంధింతుమీప్రయత్క్రియన్
గందంబొక్కఁడఁ గీతమొక్కఁడను వక్కాణింతు మిచ్ఛాగతిన్

పైసందర్భపద్యము మీకసందర్భముగాఁ గనుపట్టుట వింతకాదు. "ఆనందంబందినఁ జంపకోత్పలములన్ సంధింతుమనుట కర్థమేమో? ఇది సంధించుటవలెనే కనుపట్టుచున్నది" అనవ్రాఁతయే మీ తెలివి తేటలను వెల్లడిసేయుచున్నది. అట్టిస్థితిలోనున్న మీకిది యొక్కటియేకాదు! ప్రపంచమంతయు నసందర్భముగ నేయుండును. స్వల్పకా

ఉ॥ ప్రాసను నన్వితార్థకపుఁ బెట్టను వేయుటయందొకంటవా
క్యాసనుఁడైన నన్నయయఖండ మహాకవి "తద్ద"నాఁగ వి
న్యాసముచేసెనంచు నొక నానుడి లోకమునందు విందుమ
భ్యాసితగాథకాళికడఁ బద్దెము నల్లఁగఁబోవ మాటలా?
ఉ॥ తిక్కనయజ్వయాదికవి తీర్థులుసైతము ప్రాసవేయుచోఁ
గక్కటితొక్కచోటఁబడు కష్టమెఱుంగమె చెప్పరాదుగా
కక్కవికోటినుంజికిలి యందపు బంగరుజాళువామలా
మక్కవితాలతాంగికిసి నంతటఁబూయుటఁ గానరాదుగా.

లములో నెఱవేర్పఁబడు నీయవధానమునందుఁ బృచ్ఛకులు విషమవృత్తములచేఁ గాలక్షయము సేయనుంకింపక సంతుష్టిగలవారయియున్నచోఁ జంపకోత్పలములఁ జెప్పెదమని దానియభిప్రాయము. దీనికై యానందమందినప్పుడు చంపకోత్పలములను జెప్పవలయుననియు విచారమందినపుడు వేఱువృత్తములను జెప్పవలయుననియు నేలక్షణజ్ఞుఁడును వ్రాసియుండనక్కఱలేదు. ఈప్రసంగమొకపద్యరాజ్యమును జ్ఞప్తికిఁదెచ్చుచున్నది.

శా. ప్రత్యక్షంబుగనుండి యెల్లప్రజలన్ బాలించుచున్నట్టి పు సం
రక్షింపంగొనియాడినాగమిఁక స్వర్గస్థాత్రియై కంటిచే
వీక్షింపఁబడరానిదై.........

చాలు! చాలు! కడుపునిండినది. ఇఁక నుదాహరింపనక్కఱలేదు. ప్రథమకబళమున మక్షికాపాతమును బవరుక్తిద్వయమునా? యనుట కిది వేఱొకపాదద్వయముచేఁ బ్రచ్ఛాదితమైనది. ఎవరితప్పు వారుదిద్దుకొనుట యొకతప్పిదము గాదుగదా? అది యటుండగాక "మ. యతియో ప్రాసయొ తప్పఁజేరికిని రాదా?" అను పాణిగృహీతోక్తి యిందులకేకదా యవతరించినది! బహుగ్రంథములఁగూర్చునపు డెందేని పొరపాటురావచ్చునుగాని పదిపద్యములఁ వ్రాయుచు నందులో మొదటిపద్యములో మొదటి పాదములోఁ బ్రాసమునఱచు నుందమతులుండరందురా? పోనిండు దానికేమి? ఈసవరణను వినుఁడు.

శా॥ (ర)క్షింపంగొనియాడి (నాము)కద సామ్రాజ్యంబుగై కొంచుఁ బ్ర
త్యక్షంబై మము నేలు(నాడి)పుడు దివ్యాకారయై (కంటిచే)
వీక్షింపంబడరానిదై..............

కం॥ మీపద్దెములోదోసము
చూపిన నెవ్వారితప్పొ చూపించినచో
మీపద్దెములో దోసము
పాపుకొనఁగ బీజమగునె? పాండితియపురా!

కం॥ ఏపిరియోయొక కబ్బపుమును
మొదలన్ రేఫాక్షరంబు మూఁచూపంగా
డదనియెయుండెఁ జదువకుఁడు
ముదముగఁ బిడుగునకు బియ్యమునకేనొకటే.

గీ॥ అగ్నిబీజంబు రేఫతానయిననేమి?
యిట్టి దోషశతంబులెన్నేనియున్న
రక్షసేయుమటంచుఁ బ్రార్థనముసేయ
నెన్ని దోసమ్ములున్నను నెగిరిపోవె?

ఈపద్యము వ్రాసిన మహాకవి యెతఁడోయని యాలోచించుచున్నట్లున్నారు. ఈయని పోలవరము సంస్థానపండితుండు దివాకర్ల తిరుపతిశాస్త్రి శతావధానిగారు. పేరుతోఁ గలిపి వ్రాయకున్నచో శతావధానిబిరుదము పెట్టుకొన్న దగునేమోయని యట్లువ్రాసినారము. వేఱొకలాగునఁ దలంపకుఁడు. ఇప్పుడో? మొలచినయట్లున్నది. పరియాచకమునకేమి గాని యీపద్యము వెనుకటిదానికన్నను దుస్థితిలోనున్నది. ప్రాసముపోయినను బునరుక్తియున్నను గొంతవఱకాపద్యమే బాగుగనున్నది. ఏమందురా? ఇది యగ్నిబీజమగు రేఫాక్షరముతోఁ బ్రారంభింపఁబడినది. ఇట్టివెఱ్ఱి మీకునుఁగలదా? యనినచో మేమట్టిపట్టుదలకలవారము కాము గాని; వారేతాదృశనియమసముద్రములోఁ దేలుచు మునుఁగుచున్నట్లు వ్రాసికొందురు గావ నిది యెన్నినారమని చెప్పెదము. బాణుఁడు రేఫాక్షరమును మొదటఁ బ్రయోగించి చెడినాఁడని చెప్పుదురు. విస్తరమప్పకవీయాదు లెఱింగింపఁగలవు. మఱియు నిందు నాలుగుతప్పులు చూపట్టుచున్నవి. అందులో నొకటి వ్యర్థమను దోషము. ఇట్టితప్పులతడకను బ్రకటించినందులకుఁ గొంకి యేకాఁబోలు విశేషజ్ఞుఁడనిపించుకొనుచున్న వేంకటశాస్త్రిగారిపద్యమును దోసిరాజని కృష్ణాపత్రికలోఁ దక్కినపద్యములను మాత్రము ప్రకటించియున్నారు. ఇంతకుఁ జెప్పవ

సీ॥ *"వామనుండనియె ద్విత్వవిశిష్టజాతిప్రా
యికముగాఁ గ స్తనాదులకునటంచు"
నెమకి "ప్రాయోగ్రహణముచేత రక్షిత
మనుట యుక్తముగాద"టంచుఁ బలుకు
టాశ్చర్యమాసూత్రమం దుదాహరణంబు
పోల్చిననిట్లు వాపోవఁబోరు
"ప్రాయేణ"యనియెడు పదముంచుటకును "స్త్రీ
ణాంచక్షు"వనుచు యోజించిచూపె
గీ॥ దీనిగనినంత మీమాటదిద్దలెస్స
పదియుఁ బద్యంబులనువ్రాసి బ్రమతపడుట
కాద, యిదియొక సూత్ర మర్యాదయిందుఁ
జెపుటచూడంగ నాయంతసిగ్గుపడుదు.

లసినయంశ మేమన నిందు "కంటిచే వీక్షింపంబడరానిదై" యనుదాని కేమైనసర్థము గలదా? ఒకరుమాత్రము కంటితో వీక్షింపక తుంటితో వీక్షింతురా? అని శంకింపవచ్చునా? "స్తనాదీనాం ప్రాయేణద్విత్వవిశిష్టాజాతిః" అని వామనుఁడు చెప్పుచుండఁగా నీయేకవచన మెట్లుసమర్థింపఁబడునో? ప్రాయోగ్రహణముచే రక్షితమనుట యుక్తముగాదు. దీనికి జ్యేష్ఠభ్రాత బందరుశతావధానములో నిట్టియొకపద్యముగలదు.

చ॥ సరసుల్ కాంతలగుబ్బ చం(టిగవ)తో సాటిం గుబాలింప) న
బ్బురపుం బచ్చనినిమ్మపండు చెలఁగుక్ మోదానుసంధాయియై

ఇందుఁ గుబ్బచంటికవతో నొకనిమ్మపండుపమింపఁబడినది. వేలువేలుగ నన
యింతురుకాఁబోలు! అతివృష్టియో యనావృష్టియో యేలచేయవలయును? గ్రామ్య
కవులుసైత మట్లుచెప్పినవారుకారు.

క॥ "ఇంతలు బదరీఫలములు। ఇంతలుమారేడుపండు, లీడుకుజోడా
బంతులు, తామరమొగ్గలు। దంతికుంభములఁబోలు తరుణీకుచముల్"॥

---

*"స్తనాదీనాం ప్రాయేణద్విత్వావిష్టాజాతిః"--ప్రాయేణకిమ్--"స్త్రీణాంచక్షుః" కావ్యాలంకార సూత్రాణి.

మ॥ పదిపద్యంబులువ్రాయుచో మొదటిదాపద్యంబునందందుము
మ్మొదలా పాదములోనఁ బ్రాసమఱుపుంబొందఁగమందాత్ములుం
డుదురాయంచవహేలచేసితిరి విడ్డూరంబుసూత్రంబులో
నెదురై కన్పడుఁగంటికిద్ది తమకిట్టింకిం కెనే జంకునన్.

శా॥ ఈరీతిందలపోయఁగూడను కళాహిందోళనాందోళితుల్
మీరల్ భాష్యవిదుల్ కనంబడనిహ్మల్లీలల్ వెలింబెట్టు వా
గ్ధీరుల్ పండితులిట్టియాతమకు నేకీభూతయోగంబు నిం
డారంగన్గానుమాత్ర కాలమదిలేదా స్థానికుల్ కావుటన్.

మ॥ పయికిం గన్పడుదానికిన్మొదముగూర్పన్ లేక ప్రచ్ఛాదితం
బయియున్నట్టియుఁ బేలికెత్తికనియందానందముంగొంతఁబొం
దియు నామాత్రనదృష్టతీరకసమర్థింపన్ బసల్లేక వ
న్నియు వాసింగనువారికెందెవరొకో నేర్పంగలర్ణీతులన్.

గీ॥ కన్నుదోయికి మఱియును జన్నుగవకు
నొక్కయుపమాన వస్తువునుంచి సాటి
చెప్పి మతిఁగన్నయట్టి ప్రాచీనకవుల
విమతమైన ప్రయోగముల్ వేనవేలు.

ఉ॥ దంపుడుపాటపాడెదరు తప్పకయొప్పుడునంతసూ గుబా
ళింపననంగ నిందులవలేశము దోషములేదు మ్రుగ్గులో

సరసులగు కవులుగాని యట్లుపోల్పలేరఁట! వారు తిరుపతి వేంకటేశ్వరులేకాఁబోలు! హా! హా! హా! ఎంతసరసులు! హా! హా! హా! హా! ఏమిసరసతిరుపతి వేంకటేశకవులు!

మఱియు నిందు «చంటిగవ» యనుచో గకారాదేశ మజ్ఞానమూలకము. చనుంగవలో గకారముండఁగా నిందేలయుండరాదని వ్రాసినట్లున్నారు. 2 «గుబాళించు» ప్రకృతార్థమురాక చెడినది. మఱియొకలాగున నన్వయించినచోఁ బ్రక్రమభంగమగును.

దింపఁగ నీయదర్థమని తేల్పక షోపుట పాడిగాదు "ఘో
షింపుట" దీనికర్థమని సిద్ధములాక్షణికంబు చూచుఁడీ!

ఉ॥ డంబముగొట్టవచ్చును హడావిడిచేయనువచ్చుఁగాని బిం
కంబునునిల్పుకోఁగఁగడుఁగష్టము ధారణాశోధననిర్విశే
షంబుగనిర్వహించు సరసంబయియొప్పు శతావధానకా
ర్యంబదియేడ! హస్తిమశకాంతరభేదముకాదె యెన్నఁగన్.

గీ॥ భాష్యవేత్తలు మీరలు పలుకుపలుకు
లకును నర్థము తెలియఁగలమె నిజముగ
నిష్పాదొప్పరికించుట యెంచ వెనుక
యూహయయ్యదియేకదేశ్యుక్తియేమొ.

ఉ॥ గొప్పఁగ రాజసత్తములు కోరినపద్యములేక్రమంబునుం
దప్పక చెప్పువారలటు "ధారణమాటయటుండనిచ్చి యం"
చిప్పగిదిన్ లిఖింపఁగనునేల? పరస్పరభేదవాక్యముల్
తొప్పలు దోరలెక్కువలు తొంబదితొమ్మిది కుప్పతెప్పలున్.

క॥ మూలస్థానేశ్వరశతి
మూలస్థానేశ్వరమసి మూలుగనేలా!

అవధానమైనపుడు పద్యములన్నియుఁ జదువక శ్రీవారుకోరినవిమాత్రమే చదువుటెటువంటిది. అని యింకొకచొప్పదంటు శంకయాచార్యులవారికిఁ దోఁచినది. ఈయవధానము నాలుగుగంటలలోఁ జేసినదిగాని నాలుగు మూఁడురోజులు గుంటరువ్వులు వేసి వల్లించియుఁ గడకు బప్పులోనడుగు వేయుఁచుండువారి యవధానములవంటిది గాదని మాయాచార్యులూహించుకొందురు గాక! ధారణమాట యటుండనిచ్చి యింత స్వల్పకాలములోఁ దిరుపతివెంకటకవులు నూఱుపద్యములనైనను జెప్పినట్లు కనుపట్టదు. మూలస్థానేశ్వరశతకము మూలస్థానేశ్వరశతకమే. అట్టియెడ మేము నాలుగుగంటలలో నవధానము ముగించి శ్రీవారుగోరినపద్యములనైనఁ జదివితిమిచాలదా? మేము చెటికొక పాదమును జెప్పుచుఁ బదిగంటలలో నొనర్చిన ప్రతియొక సంపూర్ణావధాన మీగ్రంథమాలయందే ప్రకటింపఁబడియున్నది. దానినిగూడఁ జూచి మీ వెఱ్ఱినడంచుకొనుఁడు

చాలుంజాలును బాండితి
నాలుగుగంటలకుఁ జేసినారఁట భళిరా!

చ॥ ఘనమతిశక్తిమైని బదిగంటలకాలములోన మేము ని
ర్వ్యరమును నిర్వహించితిమిపో! యని వ్రాసితిరట్లుచేయుటె
సరియగుచో మఱొక్కపరిసల్పుఁడి యచ్చటికాగితంబులన్
బోరిఁబోరి నింటికింగొనుచుఁ బోవక వర్ణనచేయుకొంతయున్.

ఉ॥ మాకెటనుండియొకఁడునమానుషరీతినిగమ్మ్రయొందుటాఁ
బ్రాకటరీతివచ్చెనని వ్రాసితిరిందును బూతులెన్ని వే
లోకను బట్టఁజేసితిరలో! పెఱవారల నెత్తిఁబెట్టనే
లా! కరమూనితొమ్మిదవయక్షరముయొక్కరుపీరుపెట్టరే.

రాజకార్యధురంధరులును, ప్రకృతిసుకుమారుఁడగు నృపశిఖామణియుఁ దిలకించుటకయి స్వల్పకాలములో నవధానముఁజేయుతలంపుతో "సీసము మొదలగు పెద్దపద్యములనుగోరి కాలక్షేపముసేయవలద" ని పృచ్ఛకులతోఁ జెప్పుటదక్కఁ దక్కినవిషయములయందు వారివారియిష్టము ననుసరించియే నుడివితిమి. కావుననే "పృచ్ఛకులు గోరినరీతి" నని వ్రాసియున్నారము.

కవిరాజవిరాజితము తోవకము మున్నగునవి యిందుఁ గొన్నివృత్తములే కలవనియుఁ దక్కినవి సామాన్యపద్యములనియు మీయాక్షేపము.

సామాన్యపద్యములనఁగానేమి? శార్దూలము, మత్తేభము, ఉత్పలమాల, చంపకమాల మున్నగునవి వృత్తములుగావా? తఱచుగాఁ గవులు వాడినంతమాత్ర వానికి వృత్తత్వహానిలేదు. అవి కందగీతములవలె జాత్యుపజాతులలోఁ జేరినవిగావు. వానినిగూడ లెక్కించుకొని చూచికొనుఁడు. అట్లుగానిచోఁ దిరుపతివేంకటకవులు దీర్ఘావకాశముఁగైకొని యొనరించిన యవధానాభాసములకుసైత మీతఱాయి తగులకమానదు. వారి బందరుశతావధానమును గుఱించిన యీలేఖార్థమును జదివిచూడుఁడు.

"అవధానకాలమందు అడిగినవిషయమునకుఁ గొంచెముఇంచుమించుగాఁ దోఁచినవిషయముమాత్రమే చెప్పిరి. చెప్పినవిషయములకుఁ దగినహెడ్డింగులుపెట్టి యచ్చువేసినారు. యథార్థముగా నవియన్నియు నేవియో చెప్పుటకుఁ గాలయాపననుబట్టి మఱి

సీ॥ పదిమందిపెద్దలు పదఁపడియందఱే
కగ్రీవముగ బల్కఁగలిగి రేని
అలజడిచచ్చిచేయుఁగల విన్నప
ములుగాఁగ నవధానములరేనేని
తిరుపతి వేంకటేశ్వరుల గెల్చెదమని
దండిగా బైసిమీకుండెనేని
ఏయభిష్టుఁడో మీకుసిరీతిగాఁ గమ్మ
వాస్తవమ్ముగఁ దానవ్రాసెనేని
గీ॥ అట్టిమేధావిపేరు పైఁబెట్టరాదె
గెల్చెదమఁటనియహమున్న గెల్వరాదె
అందఱకుఁ దెలిసిన రహస్యంబిదికద
కార్యశూరులుకారాదె కాఱులేల!

పుదగిలినది...మీ పేరెత్తిన నాయునబట్టయూఁషునట్లు గంతులువైచుచు 9 అట్టముయా కరువుపెట్టును...ఈశతావధానము 9 దినముల దీర్ఘావకాశముఁ గైకొనిచేసినదైనను గంటలలెక్కను మీరుచేయునట్టి యవధానమందు శతాంశమంతయైనను రసవంతముగా నుండి శతగుణితముగా దోషయుక్తమయినదని పెద్దమనుష్యులందఱును ఏకగ్రీవముగా ననుచున్నారు

" మొదటి 50 చరణములును రెండవ 50 లోని రెండవచరణములలోఁ గొన్ని యును మాత్రము వెం. శా. గారు చెప్పిరి. తక్కినవన్నియు తి- శా- గారివే వెం-శా- గారు పూర్వపు నానారాజసందర్శనపద్యములఁ జదువుచుఁ గాలక్షేపముచేసిరి " --

వీరియవధానప్రక్రియ దెలిసినదా? మాకిగవురకు భేదములేదని తి. శా. గారిని ముందునకుఁద్రోసి వెం. శా. గారు వెనుకటిపద్యములఁజదివి యంగఁజేయుచు నెట్లో " చేయంగలవిన్నపములుగా " నవధానమునీడ్చి మఱికొన్ని నాళ్ళకుఁ గొన్నిపద్యములు చేర్చియు మఱికొన్ని మార్చియు నొక యపూర్వగ్రంథమును బ్రకటింతురు. " తెల్లనివన్నియుఁ బాలు నల్లనివన్నియు నీళ్ళు " నని తలంచునూఁలుపిల్లలు కొందఱును, బనో

ఉ॥ ఊఱకుమమ్మ! యింతకున యోగ్యులు తిర్పతివేంకటేశ్వరుల్
కాఱియఁ బెట్టినారు కసుగందులు నైనను రామకృష్ణులే
వీఱికులై కవీశ్వరుల వ్రేటికిఁ గొట్టి ముడంబు నీకుఁ జే
కూఱఁగఁ జేయువారలదిగోఁ గనుగొమ్మ శతావధానమా!

శా॥ క్రోఁతిం ద్రిప్పినయట్లు త్రిప్పిరి నినుం గుక్షింభరిత్వంబునన్
లాఁతుల్ కొందఱు వారి నాఁటలిఁక నేలా! రామకృష్ణాహ్వయుల్
బ్రాఁతిం బాజరమందుఁ జిల్క గతి మర్యాదం గనుంగూర్తురీ
చేఁతల్ లేఁబార కాయకోఁతలని సంశీలింబడం బోకుమీ!

శా॥ ఊడంబోరు కవిప్రకాండు లెవరే యోజింపనీమాత్రపుం
గండల్ సత్కవితాభిరాములు కళాకప్రాకృతుల్ పాండితీ
శౌండుల్ నూతనదివ్యసద్బిరుదభాస్వత్కీర్తు లంచంచునుం
దండూరా తెగఁగొట్టుఁడింక నవధానజ్ఞానవిజ్ఞుల్ బుధుల్.

తుమునందలి వారును, జంకలు తాటించుకొనుటయే వారికిఁ బరమానందము. వీరిన్ని లావాదేవీలుపడినను యథార్థజ్ఞుల యభిప్రాయ మెట్లున్నదో! శతావధానమా! యూఱడిలుము!—

శా॥ చేతఃప్రీతిఁ బురాతనుల్ కవివరుల్ సృష్టించి పోషింప వి
ఖ్యాతుల్ దేవులపల్లిసోదరులు నిన్నాస్థానికెక్కింప న
య్యో! తర్వాతను గాకవీశ్వరులు మాయోపాయు లింటింటికిం
గ్రోఁతిం ద్రిప్పినయట్లు త్రిప్పిరి నినున్ గుక్షింభరిత్వమ్మునన్.

దైవవశమున నాదుర్దినములెల్లఁ గడచనినవి—

శా॥ ప్రీతిన్ దేవులపల్లిసోదరులు సుశ్రీమించు నాస్థాని నే
భాతిన్ నీకు యశఃప్రసూనమిడిరా ప్రాఁద్రోవ నారాయణా
ద్వైతిచ్ఛాత్రులు రామకృష్ణులు మహత్త్వంబిచ్చి నీకెంతయున్
ఖ్యాతిం గూర్తురు దిక్కటాహముల నింకం జింత నీ కేటికిన్,

మ॥ అదె కాంబోలును నిన్న నెల్లరకు నూహింజేయలేనంత జో
కదలిర్పంగను బ్రేమోన్మోసెనఁ టమాఘుంటాపథంబాదుఁదా
మిదమిత్థంబని చెప్పఁగాఁ దెలియలేరెవ్వారలుం గానిబి
ట్టుదయిందెల్పెను "నట్టహాస" మదెదండూ రాయటంబొప్పఁగన్.

శా॥ సింగారంబుగ రెండు పద్దెములచేఁ జేతఃప్రియాభ్యాహాస
ర్వాంగీణావయవాభివృద్ధియగు నట్లాత్మస్తుతిం జేసికో
నంగీకారమె కాని యట్లగుకురా! యందెంచు మన్నాము మేల్
సంగీతాలకుఁ బంతకాయులవి రాలంబోలు నేమెన్నఁ జేన్.

సీ॥ ఒకకొబ్బనమున కేలి ప్యక్త్రవృత్తి తెలియది
యెమ్మెలగు పదేష్ట కొంతదప్ప
వినుకలి మాటమాంటనువదింపఁగ లేని
యెఱుకు పకవధాన మేడకేశ
మొగమోటమింగలుంచి బూమెలాడుకొనెడి
నింతవారికి విద్దె యేమివరుస
ఎనగైనవాం ప్రజరనెల్ల దూఱెడివారి
కీహింతంబగునీతి కేమివావి

ఆ॥ తమవిధంబుఁ దెలిసి తమ్ము దెలిసియాం
కిసమును మీఁద నెఱులు కసిమసంగ
డంగు కలువజేని డాకాలఁ దన్నంగ
నరయుచున్నవార లక్కటకట!

తోవకవృత్తమును గుఱించి మీరు వ్రాసిన పంక్తులు:—

“తోవకవృత్త మప్పకవీయమున నెచ్చటను లేదు. అందు దామరసవృత్తమును నామాంతరముగల తోదకవృత్త మొకటి కలదు గాని యది గతిచే దీనికి సరిపడినను నీగణ ఘటనకలది గాదు కావున నీవృత్తము గూడ నూతనసృష్టియని యూహింపనయ్యెడిని”

గీ॥ భారతమున సుదక్షిణా పరిణయమునఁ
బ్రోదిఁగాఁగూర్చు తోటకదోదకముల
వృత్తములు సత్ప్రయోగంబులిచ్చినార
లున్న దానికి సంతోషమూనవలదె.

ఈవ్రాఁతవలన నప్పకవీయము గాని వృత్తము చెప్పఁగూడదనియు నప్పకవి చెప్పిన వృత్తమే పురాతనస్పృష్టమనియుఁ దేలుచున్నది. అగుఁగాక! ఇహీ! హీ! ఇట్టిపిచ్చితంకలకెల్ల మేము సమాధానము చెప్పవలయునా? మీరే మఱియొకసెలకుఁ గన్నులువిప్పకొని యిట్లు తెలిసికొంటిరి:—

‹‹ ఛందోవిషయమునఁ బ్రౌఢగ్రంథ మప్పకవీయముగాని సులక్షణసారముకాదు. లక్షణసారముయొక్క యసారతనుగూర్చి యిఁకవ్రాయుట యప్రస్తుతము. అందెన్నో తెలివితక్కువలు కలవు. తోవకమును వీరితరలయు నప్పకవిమతమున దోదకమును విచికిలితయు నగుచున్నవి. నామాంతరసద్భావమునకుఁగూడ నతనిసమ్మతిలేదు. ఉన్నవానికిఁ జూపుచు నేయున్నాఁడు. ఈవృత్తద్వయమునకు భారతాదిప్రమాణముగూడ మృగ్యము. తోవక మించుక భేదముతో నామసామ్యముగలదియేయైనను వీరితరలకు లక్షణసార మాధారము కావలయునే కాని యప్పకవీయము బొత్తిగా సంబంధింపదు ››

అప్పకవి యొకానొకచో లక్షణసారోక్తి నంగీకరింపమిఁ గని ‹‹ మగఁడుగొట్టిన మధుకరపువాఁడును గొట్టె ›› ననుసామెతగా మీయకూడ నందెన్నో తెలివితక్కువలు గలవని యాక్షేపించితిరి. కానిండు. తోవకవృత్తము మొదట నప్పకవీయమునందు లేదనుకొని యప్పకవీయమే సర్వప్రమాణమనియు నది యిందులేదనియు నధిక్షేపించితిరి. పిమ్మట నదియే నామాంతరముతో నున్నట్లు గ్రహించి క్రిందఁబడినను మీఁదఁబడినవాఁడనే యని నామాంతరమునకై యిప్పుడు పెనఁగులాడుచుంటిరి. వినుండు.

‹‹ ధోధకవృత్త మిదం భభభాగా ›› అని వృత్తరత్నాకరము. ఇది సర్వసంస్కృత కవిసమ్మతము. దీని నప్పకవి దోదకవృత్తమని వ్రాసినాఁడు. మీరు నట్లేగ్రహించితిరిగదా? లక్షణసారవేత్త తోవకమని చెప్పెను. మఱియొకచోఁ దోటకమనికలదు. వేఱొకఁడు తోదకమనియెను. ఇందఱిలో నప్పకవియే విశిష్టుఁడా? అట్లే తరలయు శ్లాఘ్యమైనది. మీయప్పయు విచికిలితమను మాఱుపేరు నొప్పకొనియేయున్నాఁడు.

క॥ "కామాంబా" యనుశ్లోకము
నేమముతప్పినదె ద్వంద్వనిష్ఠపదంబుల్
నోము నెయన్వయమింకొక
సామాసికపృథగనర్థ శబ్దము గోడన్.

శా॥ "ఆద్యన్తౌ టకితౌ" యన గంబట భాషాకంపి కసూత్రము
దాద్యాహీశ్వరుఁ డెట్లు ప్రాసెనల భాష్యంబందుఁ దద్భాష్యకృత్
ఖద్యోతోక్తి యథావమస్త మిత తాత్పర్యంబు పస్విన్న చో
సద్యం బేయుదితప్పటంచ నెరిఁ గాశాసరూప రేమిరారో.

సీ॥ *అల భాష్యమందు "నజానిషని" యను
నవిశేషణ మొక "దేవదత్త
యజ్ఞదత్తౌ" యననలరు ద్వంద్వమునకుఁ
దార్చిన యెడ నజాధన మెవరిదగు

ఆప్తకవియొబుంగని పాఠాంతరములు గలవు. మం సువృత్తతిలకము. ఇంక మీకుఁ
బ్రయోగము చూపవలసియున్నది.

తోటకవృత్తము. దేవకృతంబులు ధీరులకైనన్, భూవరమాన్యుఁ గబోలునె యెట్లుం
గావున శ్లోకము గాదనవాలుఁగం, గావలదేవునతి గౌరవమొప్పన్.

ఇది యానందముద్రాక్షరశాలా ముద్రిత భారతప్రయోగము. ఆదిప్రయోగముఁ
గూడఁ జూపుదుమా?

తోదకవృ॥ నాగనయ పోషజ నప్రభుఁ జోలిన్, నాగమయాన్ లలనామణియందున్
రాగముతోఁ జిన రాజనఁ గాంచెన్, రాగవతీరతి రాజసమానున్.
సుదక్షిణాపరిణయము.

శ్లో॥ కామాంబా సూరాంబే నారాయణశాస్త్రి రామచంద్రబుధౌ
మాతరపితరౌ తు(ద్విర్వచనార్థకః) యయోస్తౌ, వేంకటరామ రామకృష్ణకవీ.

---

*"సమాసనిర్దేశోఽయం తత్ర నజ్ఞాయతే క ఆదిః కోఽన్త ఇతి। తద్యథా। అజావిధనౌ దేవదత్త యజ్ఞదత్తావిత్యుక్తే, తత్ర నజ్ఞాయతే, కస్యాజాధనం కస్యావయ ఇతి। యద్యపి

యవిభనమెవరిదో యనివిభాగంబుగాఁ
వెలియఁగాఁబడదంచు ఁగలద మఱియు
నిదిలోకదృష్టాంతమేయనియున్వ్రాసి
ప్రకృతసూత్రమునద్వంద్వమునకన్వ.

ఆ॥ యంబునిట్లు చెప్పెవలవ్వఁ గలోకదృ
ష్టాంతమునకుసూత్రచాఁనంబు
తగపవర్తకముయభాసంఖ్యసూత్రంబు
కలదుగానయర్థ కలితమంచు.

క॥ *నాగేశభట్టుకూడఁ బ్ర
యోగమిది యసాధువంచుయోజించిమహా
భాగుఁడు వ్యాఖ్యానంబున
నీగతి యేయమనసరించి యొకకడచేసెఁ

వేంకటరామకవికిఁ గామాంబానారాయణశాస్త్రులు తల్లిదండ్రులనియు, రామకృష్ణకవికి సూరాంబా రామచంద్ర బుధులు తల్లిదండ్రులనియుఁ, బ్రథమకత్యంజదువు విద్యార్థులుసైత మీశ్లోకమును సక్రమముగా నర్థముచేసికొనఁగలరు. అబ్రత్తుపురావీణముమ గీరతప్రయోగములను బట్టి యన్వయము చేసికొనవలసిన దుష్కాల మింకను రాలేదు. లింగ వచనవిభక్తిజ్ఞానము లేక యపార్థములు చెప్పఁజూచువారి కమర్యాదయే గాని శాస్త్రిమర్యాద యక్కఱలేదు. మేము గ్రంథాంతగద్యమునందు శాస్త్రి

తావత్ లోకఏవదృష్టాంతః। దృష్టాంతస్యాపి పురుషారంభోనివర్తకోభవతి। అస్తిచేహకశ్చిత్పురుషారంభః। అస్తీత్యాహ। కః। సంఖ్యాతానుదేశోనామ ఇతి" "ఆద్యస్త సూత్రభాష్యే"

* యద్యప్యత్రమిలితస్య నైకత్రాన్వయఇతిద్వంద్వో నప్రాప్నోతి। తథాపిసమాహారోరన్వయబోధోత్తరం యథాసంఖ్యమితి సూత్రారంభసామర్థ్యాత్ప్రత్యేకాన్వయః లోకేత్వేవంరీత్యా ప్రయోగోఽసాధురేవేతిభాష్యేస్పష్టం "శేఖరే"

మ॥ *విషమిూకారుఁడుద్వంద్వగర్భితబహువ్రీహ్యర్థమాద్వంద్వతా
విషయార్థంబునకన్వయింపదని తెల్పెన్ భాష్యసారస్యమిూ
విషయంబుండఁగ విశ్వనాథబుధుఁడొప్పెంద్వంద్వముంద్వంద్వతా
విషయార్థంబున కన్వయించునని స్వప్రీతిన్ విడంబించుచున్

క॥ జాతినివచింతుమంచును
నూతనమగు నొండుత్రోవనుంబట్టినచో
బూతగును దెలివితక్కువ
యే తెలియునుగాన చెప్ప నేలా! వితగన్.

ఆ॥ వీరుసూపినట్టి విషయమే కాదు మిూ
రూని చెప్పఁగల ప్రయోగమిదియుఁ
దరలిపోవవలయు ద్వంద్వైక దేశస్థ
పదములకును వేఱుపథముగాఁగ.

బిరుదముల నామముల తుదఁ దగిల్చికొంటి మంటిరి. నిజమే మేము మొన్నటివారము గాన మొన్నటినుండియే పెట్టుకొనినారము. ఇక్ష్వాకులనాఁటి వృద్ధకవులప్పటినుండి యుఁ దగిలించుకొన్నారు. అభిజనమునందుఁ దిరుపతయ్యగారని పిలువంబడు మొదటికవి తిరుపతిశాస్త్రిగారు కాలేదా? వేంకటాచల మనంబడు రెండవకవి వేంకటశాస్త్రిగాను, పెరసిద్ధైనపుడు వేంకటేశ్వరుఁడు గాను మాఱలేదా? వారివలె శ్రీకింకవీంద్రఘటేత్యాది సర్వాబద్ధబిరుద మేదోయొకటి పెద్దాపురము చేద త్రాడంతపొడవుగా మేము ప్రతిగ్రంథమునందున వ్రాసికొనుచుండుట లేదు. పైసంస్కృతశ్లోక మాంత్రము నడుమ నన్వయింప దనుట యజ్ఞానవిలసితము.

---

*తథాచ, తీర్ణదగ్ధాబ్ధిలంకః" ఇతిప్రయోగోఽసాధురితి కేచిత్। అన్యేత్వత్రాబాధనా దేవదత్తయజ్ఞదత్తావిత్యుక్తేర్నజ్ఞాయతే కస్యాబాధనం కస్యాన్వయ ఇతిభాష్యస్వరసాత్। ద్వంద్వగర్భబహువ్రీహ్యర్థస్య సమూహస్య ద్వంద్వార్థసమూహేన, అన్వయోత్తరం నప్రత్యేకమన్వయః। పరస్యద్వంద్వార్థయోస్తుప్రత్యేకమన్వయో భవత్యేవేత్యాహుః॥ "విషమిూ"

క॥ ద్వంద్వసమాససమూహము
ద్వంద్వద్వంద్వైకదేశవాస్తవ్యపద
ద్వంద్వపదాన్వయ మెటువ్రిం
దుంద్వాదృశులకె యదియును దోషఁ వలయుఁ.

ఉ॥ ద్విర్వచనార్థకంబనుచుఁ దెల్లముగాలిఖియించినారలే
గుర్వవరోధమీపలుకు గూర్చెదునెందును ద్వంద్వమిప్పుడే
నిర్వరఁగూర్చిచెప్పఁగద, యింకొకభావము, యేకశేషగా
నిర్వహణంబుచేయ ధరణింగొనితేవలెఁ గ్రొత్తసూత్రముఁ.

ఆ॥ వెట్టిశంకజేసి విసిగింపఁబోము ప్ర
త్యుత్తరంబు చెప్పనోటు! మీజ
వాబుచూడఁ గానవాబుదర్బారుద
ర్బారుకవివరేణ్య లీరలగుట

అత ఏవోక్తం వికృతివివేకే „ప్రబంధకేవలాద్యస్య ప్రయోగస్తున దోషకృ"
దితి

సీ. దంభోళిధగసతీ ♦ తాంబూలపేటీషు
దహనబింబాధరా ♦ స్తనభరేషు

శ్లో. హరయే జితమరుదరయే... దేవాయనమః" ఇద్యాది ప్రయోగాః ప్రబంధేషు బ
హవః ప్రవర్తంతే. కించ. తత్రైవ " వినానుకరణంకేచిదాద్యశబ్దప్రయుంజతే „

అని "అనుకృతేస్తినాక్యంశు" అను సూత్రమునకు వ్యాఖ్యానముఁజేయుచు న
ముఁజేయుచు నహోబలపండితుఁడు చెప్పినాఁడు. దీని పిండితార్థమది—అనుకరణస
హితమైనను గాకున్న సమర్థమగు సంస్కృతపద సముదాయ మాంధ్రమునఁ బ్రయోగిం
ప వచ్చును. అనుకరణరహితమగు కేవలపదము బ్రయోగించునప్పుడు శ్రవ్యతఁ నపే
క్షింపవలయును. కావుననే విశాంపతులు మున్నగు తిరుపతివేంకటకవుల ప్రయోగ
ములు మీరు వ్రాసిన "అహంతావ దీసభలో కేనచిత్కారణేన (స్వసూక్తులుపిల్లలుత్వే

క॥ ఇత్యాదులంచు నెటులో
ప్రత్యుత్తరమిచ్చురీతి పరికింపంగా
నత్యుత్తమమగుమార్గము
ప్రత్యక్షప్రమితిచూప రాదో కో యున్నన్.

క॥ ఎంచుచునర్థరి శబ్దరి
యంచుఁబ్రయోగించినాఁడవగునేయనయో
జించియుఁగర్తరిభర్తరి
యంచుఁబ్రయోగంబు లిచ్చెనంటబళీ రే!

ని) ఆకొంతయును జంకులేక కానిచిత్ప్రద్యాని చెప్పఁగలను'' అను దానివలెఁ బరిహాసపాత్రములు. ఈప్రసంగమునం దనవసరముగా «ఒక కవి పదునైదవాబ్ధంబు, అని ప్రయోగించె. ఆగ్రంథమునకు నద్భుత బిరుదము మాత్రము కలదు» అని యద్భుతోత్తర రామాయణమునందలి «సీ. పదియైదవాబ్దంబు మొదలుగాఁగవినయి» అనుపద్యమును బురస్కరించుకొని నాదెళ్ళ పురుషోత్తమకవి గారి నాక్షేపించితిరి. అది ముద్రాప్రమాదము. శుద్ధపత్రికయందలి «21 వాబ్ద. వబ్ద'' అను సవరణను జూడక యాక్షేపించుట శ్రేయస్కరము గాదు. అట్టివి మీకుఁగావలసినచో «వేదసంతలు'' మున్నగు తి॥ వే॥ ప్రయోగములులేవా?

«రత్నాకరభామినులకు'' అని కోమటి, స్త్రీలను నర్థమునఁ బ్రయోగించియున్నారు. రత్నాకరశబ్దమునకుఁ గోమటులనునర్థ మేశాస్త్రమువలన వచ్చునో?'' ఏశాస్త్రమువలన రాదో?

«వందితబుధజనలోకం'' ఇందు «వందిత'' యనుచో నేదో వెజ్జిత్రోవఁదొక్కనగును గాని యదియు నిల్వదు''

ఆతప్పేదియో వ్రాయరాదా? నిల్చునో నిల్వదో తెలిసికొనవచ్చును «తనకుఁ దెలియనివన్నియుఁ దప్పులనుచుఁ గుకవిహాస్యంబు గావించు''

విద్యా! వద్యా! అనఁగాఁ బండితులుగలవాఁడా! యనియర్థము.

విద్యావతః యాతి. ఆతో సుపసర్గేకః. కృదంతము తద్ధితాంతగర్భము.

«ప్రజ్ఞాశూరా'' యనునది శౌర్యశూర ఖడ్గశూరాదులవంటిది.

ునాము

౨౮ పుట. సం

గీ॥ బూతులాడుపదము పొగడుటయందు ని
రూఢమగునుగాక రోచకంబు
దోఁపఁ జేయుచుండెఁ దొవలరాయనిబూతు
లాడుచుండెననఁగ నన్నలార!

ఇట్టి వెఱ్ఱిశంకలు సేసి విసిగింపక యీశ్లోకముఁ బఠించుకొనుడు. పై మీసందేహములు మంచువిడినట్లు విడిపోవును.

శ్లో॥ శక్తిగ్రహం వ్యాకరణోపమాన కోశాప్త వాక్యాద్వ్యవహారతశ్చ
వాక్యస్య శేషాద్వివృతేర్వదంతి సాన్నిధ్యతస్సిద్ధపదస్యవృద్ధాః.

"పూర్ణశశితోడ నెమ్మోము బూతులాడు" ఇట బూతులాడు-అతిశయోక్తులుపలుకును గావుననే వంది "బూతు" అనఁబడుచున్నాఁడు.

భారతమునందు.

ఆ.గీ. బూతువొగడినట్లు పొగడెదుపొగడంగ, వలయునేని సుగుణవంతులైనఁ
గర్ణశల్యులాది గాఁగలవీరులఁ, బొగడుచుండరాదె ప్రొద్దువోవ.
"బూమెలాడు" అనియుం బాఠాంతరము.

ఉ. తొల్లిటి సత్కవీశ్వరులు ద్రొక్కినదారులఁదక్క నూఱుగా
వెళ్లినసొప్పరీనియమవేదులు వారలదారిఁ జేరఁగా
నెల్లరుఁ "గోడిగ్రుడ్డులకు నీఁకలఁబీఁకెడువారి" నవ్వులో
చెల్ల! యిఁకం బ్రబంధములఁ జేయుట యెట్టులొ చెప్పఁడీ బుధుల్.

ఇందలి సామెత లోకప్రసిద్ధమైనది. "ఈఁక" శబ్దమున కపార్థములేదు. (ఈఁక-పక్షిరోమక) కావున నించుకయు నశ్లీలాపాదకముగాని ఈసామెతతో నేకదేశమును గ్రహించి పలుచోట్ల "నిది యీఁకలఁబీఁకుపాకమా" యని ముదలకించుట యేమిరమణీయము?

ఇట నశ్లీలార్థదాయకములగు దుష్పాకములఁ గొన్నింటి మీకుఁదెలుపుట యప్రస్తుతముగాదు:—

(1) "నిక్కినాము" పాకము. నా॥సా॥ సంద॥ 58 పుట.

ఇది యాత్మవిశేషణమై తప్పక యనౌచిత్యముఁ జేయుచున్నది. అన్యత్రప్రయుక్తమైనచో నీదోషముగలుగదు. "నిక్కిన కాకవుల్ ధరంబోలరు సత్కవీశ్వరుల"

సీ॥ తొలినుండి తనకువిద్దెలఁజెప్పనొజ్జను
బోరిఁబోరి దరిఁజేరిబూతులాడె
ప్రవరాఖ్యుఁడువిశాల వనివరూథినిగోర
మాటాడకయెమేరమీఱిద్రొబ్బె
పోటుబంటయ్యును బాలసుదిండినిగాంచి
యంగవించుచుఁ గాలుపంగళించె
తెలవారుపట్లమొ క్కాలముగాగుహ్యప్ర
దేశమ్మునంగడు నాశనొందె
గీ॥ ననిప్రయోగింప నిందుదొష్ట్యమ్ములేదు
కానివాడుకయందు హాస్యానకమరుఁ
గానయిట్టిప్రయోగంబులూనిచెప్ప
నేలయోబూతులాడుకో నేలయయ్య!

(2) ‹‹ భాంచోద్ధలంకోరు ›› పాకము. 1911 సం॥ డిసెంబరునెల సరస్వతీ సంచిక.

ఈపదములకర్థ మాబాలగోపాలము నెఱింగినదియే. అనుకరణముందేని ఇట్టి అప భాషితములఁ జేర్పరాదు. లజ్జనువిడిచి త్రిలోకీ విజయము సేయువార లిదిపాటింపకపో వుదురు గాక!

మేమవధానమునఁ గోహినూరువజ్రమును వర్ణించుచుఁ బరిమాణమున దానిని నింబ ముతో నుపమించితిమి. మీ రానింబశబ్దమునకు వేపకాయ యనునర్థముఁజేసికొని కో హినూరువజ్రమునకు వెట్టివేపకాయతో సామ్యమెట్లుకుదురునని యాక్షేపించుటయే గాక ‹‹ నింబమంటే నిమ్మకాయ. ఆవజ్రము కోడిగ్రుడ్డంతయుండునని కొందఱువ్రాసియు న్నారు. వీరు దానింబట్టి చెప్పియున్నారు. నింబశబ్దమునుండియే నిమ్మపుట్టినదని కవు లయాశయము. అంబనుండి యమపుట్టలేదా? ›› అని మాయభిప్రాయమును వర్ణించియు విదూషకముఖమున ‹‹ నిమ్మయనునది తద్భవము గాదు. దేశ్యము ›› అని నిర్ధారించితిరి. ఆహా! ఏమిపరిజ్ఞానము? ఇటుచూడుఁడు:—‹‹ లకుచోలికుచో నింబోదహూర్జంబీర నామ క॥ స్యుర్జంబీరేదంతశఠ జంభజంబీరజంభలాః ›› అభిధానరత్నమాల. 28 పుట. సం

ఉ॥ భావవిరోధమైన పలుపల్కులు "లజ్జనువీఁడియుంద్రిలో
కీవిజయంబు సేయు"నని కేరడమాడుట కెందునిష్కృతుల్
లేవిటు లెవ్వఁడేని సవలీలగ నొజ్జఁదృణీకరింపఁగ
వ్యావళి యెల్లనింతగని యక్కట! యేమను వారలోకదా!

గీ॥ వమ్మునకునర్థమును బాగ వ్రాసినార
న్యాయమును నెవ్వరేనియు నరయుకుండె
మీరలిచ్చు ప్రయోగమ్మె లే రచించె
నఖిలపూజ్యంబు శబ్దరత్నాకరంబు.

గీ॥ ఈప్రయోగాల జేసి మీ కేమిఫలము
నాపసుపరిశ్రమమ్మెల్ల నాశమాయె
ననఁగ సాఫల్యమబ్బెనే! యౌర! "పంచ
పాండవులు కోళ్లసామెత"వలె నెనుండె.

స్కృతము. "నింబః" కన్నడము. "నింబే" తెలుఁగు. "నిమ్మ" అని యడలియను క్రమణిక దేశ్యమనుట ప్రామాదికము.

మాపడినశ్రమంబెల్ల నొక్కపరివమ్మయ్యె—ఇట వమ్మయ్యె- నాశమయ్యెనని యర్థము. ఇది వైకృతవిశేష్యము.

ఉద్యోగపర్వమునందు.

"సొమ్ము నిష్ప్రయోజనముగ వమ్ముసేఁత"

విరాటపర్వమునందు.

"అకట యీలుడి వమ్మయిపోయె దుర్జయంబైన బలంబు" విశేషణమైనప్పుడు గాని "వ్యర్థమైనది" యను నర్థములేదు. పిడుగునకు బియ్యమునకు నొకటేమంత్రము చదువవఁడు.

ఏనాములో మే మవధానము సేయునపుడు బ్రహ్మశ్రీ చళ్ళపిళ్ళ వేంకటశాస్త్రి గారు నాఁటిసభ నలంకరించియున్నారు. గురుదేవతాప్రార్థన మొనరించిన పిదప మేమా యనపై నొకపద్యము చెప్పినారము. అందలియభిప్రాయము:— "పలుచోటుల నవధా

శా॥ *శ్రీనాథాదిమహాకవీశ్వరులు ప్రాచీనార్యవాగ్దేవతా
సూనుల్ మున్ను లిఖింపఁ జేర్వఁడయునా శ్లోకాలు శ్లోకాళివి
జ్ఞానంబొప్పఁగ స్వీయపుస్తకములన్ సంధించియున్నారల
య్యాని ర్ణీతిని పేరుదొంగలని వ్రాయంజెల్లునే యేరికిన్.

ఉ॥ వ్రాసినకల్పనంబులును పల్కులునెత్తినమెత్తుఁగూడ వి
న్యాసముచేయువారలల గారిరి వేనకువేలుసత్కవుల్
దోసమెయద్ది వారికిఁ గుతూహలమాదరముంటఁజేసి యా
వ్రాసినకల్పనంబులుకు పల్కులునెత్తినమెత్తుచేకొనన్

ఉ॥ ఇంతియెకాక యొక్కకవియింతకు మున్ను రచించినట్టి వృ
త్తాంతముకల్పనల్ మఱియునక్కరముల్ సయితమ్ముగాఁగనా
ద్యంతముపూసగ్రుచ్చినటులన్యకవీశుఁ డదృష్టపూర్వత
ద్వృంతుఁడునన్ రచించుననఁ దప్పెగుణాగ్రణత్వముండినన్.

నిమ్మై పరఁగిన వేంకటశాస్త్రిగారియవధానమందొకసభ్యుఁడు పృచ్ఛకుఁడునై యుండుటంజేసి మాకవిత్వము మఱింత ప్రకాశింపఁగలదు" అని.

ఇట్లు తనసభ్యతను బొగడినందుల కాయన మమ్మభినందించెను గాని యపుడు గురువుగాఁ జెప్పలేదని గ్రుద్ధులాడలేదు. ఆపొగడికచే వారికి శిష్యులైనట్లు తేలినదఁట! వహవా! ఈబాదరాయణసంబంధకల్పన మచ్చముగా వేంకటశాస్త్రిగారిదే. ఏమన?

సీ॥ ఏనాతికొకగుబ్బ గానశాస్త్రిమ్మ రెండవగుబ్బ సాహితీడంబరంబు
ఏనాతియిలు సత్కవీశాననంబు రెండవయిల్లు చతురాననాననంబు
ఏనాతి ప్రియశిష్యుఁ డానాళసంభవుం డటుమీఁదిశిష్యుండు వ్యాసమౌని
ఏనాతిపుత్రుల య్యేడ్వురుమునులు దేవమనుష్యులెల్లరుఁ బౌత్రభూతులు

---

*ఉద్దామద్యుమణిద్యుతివ్యతికరప్రక్రీడదర్కోపల। జ్వాలాజాలజటాలజాంగలతటీ నిష్కూజికోయష్టయః ... ... మురారిః

శా॥ మాళిం......ప్రాలేయాహిత సంప్రదీప్తకిరణ ప్రక్రీడదర్కోపల। జ్వాలాజాలజటాలజాంగలతటీ వాచాలకోయష్టిమై. ... ... హరవిలాసము

మ॥ *"కవితావేశముచే జనించియు సువిజ్ఞానస్వరూపంబునా
కవి నుంజూపు పరిభ్రమించు నలయాకాశంబుపైనుండియా
భువికిన్ భూమినినుండియున్ దివికి"నాన్ మున్ జెప్ప నాంగ్లేయస
త్కవివాక్యంబులఁజూచుకొండదియె శంకల్ దీర్చి మేల్ కూర్చెదున్

చ॥ "హృదయగతింబురాతనకవీశ్వరులేఁగని త్రోవ లేదఁ"టం
చుదితసరస్వతీపటుదయోదయుఁడూర్జితసదుష్కవిప్రథా
చ్ఛిదురుఁడు సంకుసాలనరసింహకవీంద్రుఁడు చెప్పఁబోఁడె జో
కదగఁగఁబ్రౌఢమైన కవికర్ణరసాయనమందుఁబొందుగన్

శా॥ †కాశీఖండమునంగలట్టియొకచొక్కంబాసమాసంబువి
జ్ఞేశానుండలకుట్టినామ కవిబంహిష్కుంచు తంజావురీ
దేశాధీశుని లక్ష్యపెట్టనిమహాధీరుండతండే రసా
వేశత్వంబునఁగాక చేర్చుకొనునే స్వీయప్రబంధంబునన్

ఇందు సరస్వతికి మొదటిశిష్యుఁడు వాల్మీకియనియు నటుమీఁదిశిష్యుఁడు వ్యాసమహామునియనియు మూఁడవపాదమునఁ జెప్పఁబడియున్నది. సరస్వతియొద్ద వీరిరువురు విద్యాభ్యాసముఁజేసిరని యేమహాకవియుఁ జెప్పియుండలేదు. అచ్చటచ్చటఁ గొందఱుకవులు సరస్వతి మాకుఁదల్లియనియును, మఱికొంద ఱుపాస్యదైవతమనియును, మఱియుం గొందఱు భార్యయనియుఁ జెప్పుకొను వాడుకగలదు. దానింజూచి యీగ్రంథకర్త వాల్మీకియు వ్యాసుఁడును సరస్వతికి శిష్యులనికల్పించెను. వీరు శిష్యులుగారు, సరస్వతి నుపాసించువారు. మొదటికవి వాల్మీకియనియు, రెండవకవి వ్యాసుఁడనియు

---

*The poet's eye in a fine Frenzy rolling.
Doth glance from heaven to earth, from earth
to heaven.

Shakespeare's Midsummer Night's Dream.
Act V. Scene I.

---

†కృతాన్త మహిషగ్రైవేయ ఘుంటారవః వ్యాసః
కృతాన్త మహిషగ్రైవేయ ఘుంటారవః భట్టః

గీ॥ *వ్యాసముని యేగనట్టి త్రోవలును గలవె
†మాఘుకవికూర్పకున్నట్టి మాటకలదె
‡కాళిదాసుండునోడువకకలదె యుపమ
కానకవిమాత్రుఁడెల్ల దొంగయె తలంప.

చ॥ §ఇతరులమాట చెప్పఁగను నేటికి మాటికి సర్వసత్కవి
ప్రతతికినొజ్జయై, పలుకుపల్కనఁ బుల్కనఁ జూచు శారదా
సతిగల కాళిదాసుఁడె విశారదమైన పురాణధోరణుల్
మతియుతులెల్ల మెచ్చఁగను మాటికొనెందన కావ్యపద్ధతిన్

మ॥ ఇటులన్యోన్యసుభావముల్ గలియఁ బోకింపారు పొత్తంబు లె
ప్పటికే యుండవు చౌర్యమీయదని యెవ్వారేని నేకాలమం
దిటులంబల్కరు పల్కువారలరరే! యేతెంచియున్నారలి
ప్పటికిన్మీరలు, సంతసంబుగలిగెం బ్రాజ్ఞత్వము ప్పొంగెడిన్.

ఉ॥ నాకుజమాని వ్యాసముని నాయకు నింబలుకుం బడంతిక
న్నాకుకొమారులన్న నిదియూనుకొతప్పుబలారెకల్పనం

హృదయముననుండుటచే నీయన సరస్వతికి మొదటిశిష్యుఁడనియు రెండవశిష్యుఁడనియు బ్రమసి వ్రాసియుండును. ఇట్లు వ్రాయుటకు మఱియొక కారణముఁగూడఁ గనుపట్టుచున్నది. ‹‹ సంగీతమపి సాహిత్యం సరస్వత్యాః కుచద్వయమ్ '' అను శ్లోకపాదార్థమును దస్కరించి “ ఏనాతికొకగుబ్బ గానశాస్త్రంబు రెండవగుబ్బ సాహితీడంబరంబు'' అని మొదటిపాదమును వ్రాసి యట్లే రెండవపాదమునుగూడ వ్రాయఁగడంగి యొకయిల్లు సత్కవీశాననమనియు రెండవయిల్లు చతురాననాననమనియుఁ గ్రమభంగముగాకుండ నేనుడివెను, కాని చతురాననశబ్దముపై నాననశబ్దము వేయుట చింత్యము. ఇంతియకాక బ్రహ్మదేవుని నాల్గుమోములందు సరస్వతి నివసించియున్నదని కవులు ఘోషించుచుండఁగా నాననంబని యేకవచనముఁ బ్రయోగించుట యప్రయుక్తము. జాత్యేకవచనము

* వ్యాసోచ్ఛిష్టం జగత్సర్వమ్. †నవసర్గేగతే మాఘేనవశబ్దోనవిద్యతే. ‡ఉపమా కాళిదాసస్య. §అశ్వఘోష బుద్ధచరితము. చూ. అప్పాశాస్త్రి విద్యావాజస్పతి మాళవికాగ్నిమిత్రపీఠిక. చూ. అగ్నిపురాణము, శివపురాణము. రామాయణములు. చూ

బేకనఁబట్టరాదనివహించితిరొక్కొ! ప్రతిజ్ఞ! నేఁటితో
మీకుఋణంబుతీఱెఁగవిమిత్రులు!మూయుఁడుమీవరాంగముల్

శా॥ ఔరా!యెంతటిదుర్వివాదములుస్వాహంభావసంసూచ్యహం
కారంబుల్కవికోటికిచ్చెను వషట్కారంబులయ్యారె ధి
క్కారంబుల్ వరవాఙ్మయంబునకున్యక్కారంబులాహా!యలం
కారంబుల్నయగారముల్కడుఁ బ్రతీకారంబులుంగారముల్

ఉ॥ చాలవిచారణంబులును జర్చలుశోధనలుంబొనర్చి "ముం
గాల"పదంబుపొంతఁగల "కాలను"ధాతుప్రదుష్టమంచు నాఁ
జాలదు, లేదుమీరెటులొసంధిలఁ జేసినసాహచర్యమీ
యేలలఁబాడనేమియగు నేవజనింపదె యావత్రావిని

ఉ॥ *సీసమునందుఁ బాదముల శేషములొక్కవిధానఁజెప్పన
భ్యాసితశిక్షలేదనుట వాదముకోసము నొప్పుకొందమీ
దోసముపూర్వపుంగవుల దోసము వారలకిట్టిదోసముం
దోసముచేసెఁగన్గొనుఁడి తొల్లిటికైసరికబ్బపుంగముల్

నుటయుం బోలదు. బ్రహ్మకు నాల్గుమోములుగలవని యెఱుంగనివారలైన సమన్వయిం చుకొందురనుటకనుజతురానశబ్దము నాల్గుమోములుగలవాఁడని మేలుకొలుపుచున్నది. ఇట్లు క్రమభంగముగాకుండ వ్రాయుటకే వాల్మీకి మొదటిశిష్యుఁడనియు వ్యాసుఁడు రెండవశిష్యుఁడనియు నుడువుట. తుదకు విసుగుఁజెంది నాల్గవపాదము నెట్లయినఁబూ రిఁజేయుటనెంచి యందుఁ గ్రమభంగమునకొప్పుకొనిరి. ఈరీతి నీగ్రంధమునఁ బలుతావుల మొదటిపాదముతో సరియైనపాదములు నుడువలేమిఁ గ్రమభంగము చూపట్టుచున్నది.

సీ॥ ముంగాల సింగారముంగా(ర) మేలుబంగారు రంగారు లంగాధరించి
దబ్బకాయలఁజూచి యబ్బగారనిబిల్చు గబ్బిగుబ్బలఁగంచు కమ్మఁదొడిగి
మూఁడు నాలుగుపాదములు నిట్లేచెడినవి. మఱియు మొదటిపాదమునందు ముంగాల శబ్ద సాహచర్యమునఁ గాలుధాతువు విపరీతార్థప్రదమై యేవపుట్టించుచున్నది.

*పాండురంగ మాహాత్మ్యము. చూ.

ఉ॥ అంబుజసూతిగేహిని దయందొరలుంగద నొక్కచోసయ
త్నంబుగఁగొంత, పైనియతనంబును జేసిన దానితోడసా
మ్యంబుగనుండఁబోవదనియందఱు సత్కవులొప్పికొంద్రుదై
వంబునుమానుషంబు నిఱువాగునుఁబోల్పవె యింత భేదముల్

చ॥ యతనములేక యొక్కొకటనగ్గలమై పరువెత్తుధార, పై
నతుకదయొంతకూర్చినను నట్టిటుమార్చినఁ గానిసుందరా
యితమయిపాఱునట్టియల యేఱులవంకలువానిడొంకల
ద్భుతమగురీతినందమునఁ బొల్చునె? కృత్రిమపుందరంగిణుల్

చ॥ రసముగఁజెప్పుచుందు కవిరాజులుశబ్దములందుడంబరం
బెసఁగఁగఁజేయనీకొనరకృత్రిమ మైచనుదెంచుశబ్దపుం
బసయొయుటన్నిలంబకును బైనిబ్రయత్నముచేయకుంటచేఁ
బొసఁగునుగొందఱేవపడఁబోలఁగఁ బోలునుగాక వారికిన్

చ॥ అహమికజేసి యందఱనుహాస్యముచేసెడియట్టహాసమ
న్వహమునుదజ్ఞకోటికిని నక్కట! యేవనుజేసెఁబత్రికా
ప్రహసనమింత కెచ్చుకనఁబట్టెడు దుస్థితియందుడిందెడున్
బహుళతరానుభూతిమెయిఁ బట్టనియీసును వెళ్లఁగ్రక్కుచున్

హాతీయము:—

సీ॥ ఏతాదృశస్థితి భూతివిఖ్యాతి విద్యాతి శయద్యోతి తాంతగుణకు
సంస్కృతాంధ్రకవిత్వ సారస్యమారంద,ధారామధుకరాయి! తశుభశాతికి
జెలమయామాత్య సంచితపుణ్యరాశికిఁ గామేశ్వరాంబికా గర్భమణికి.

ఇఁక మీరువ్రాసిన యంతర్నాటకమును ప్రతిహతము సేయ నీయట్టహాసమున
కనుబంధముగా నొకప్రహసనముపక్రమింపఁబడుచున్నది.

పత్త్రికాప్రహసనము.

చ. యతిచెడకుండఁ; బ్రాసముల నట్టిటుగూర్చెడువేళ నర్థసం
గతి చెడకుండ; భావములఁ గల్పనఁజేసెడునప్డు లోకస

ఉ॥ అక్కట! యేరో వ్రాసిరని యట్టివిధానముగాఁగ, నందులోఁ
జెక్కు చెమర్పకుండఁగను జెన్నటి వ్రాఁతలు వ్రాసినారలీ
కక్కనకూఁటినిండినఁగఁ గట్టిన గుడ్డను గట్టు, నేటికిన్
“మక్కికిమక్కి”యన్నటులు మార్పఁగ నేటికి మాయ లేటికిన్.

సీ॥ అతిగణ్యమైన విద్యావంశమును బుర
స్కరణము చేసి సోదరులు మీరు
ఒకకొంచెమేనినొప్పికొనిన నొప్పికో
కుండియున్నను సతీర్థ్యులరు మీరు
సాప్తపదీనంబు సఖ్యంబనంగ స
మాహితులైన స్నేహితులు మీరు
కవితపత్రికకుఁ బ్రాకట్యముంగాని తేరఁ
గలిగిన దర్బారుకవులు మీర

గీ॥ లగుట నింతగ వ్రాయఁగా నవసరమ్ము
నెవ్వఁడో యిటుమాఁదున్న యీనినదన కాని
నదియుఁగూడ విచారింపకచ్చువేయు
నట్టివారలెయైనచో ననవసరము.

ఉ॥ పత్రికయన్నఁ బాడరె సపాత్రపువ్యాసములెన్ని యేనిఁ దా
మాత్రము నెల్లమోయుటను మాటటులుండఁగ నెల్లవేళ స
ర్వత్రయనేకరూపములవారిఁగఁ బొందియు వ్యాప్తిఁ జేయు, దు
ర్గాత్రత నొప్పు హాస్యకరులై వడిదాష్ట్యముకావడించుచున్.

ఉ॥ “పత్రికలందగన్నడుపువారె జగమ్మును నడ్పునట్టిసౌ
భ్రాత్రము నొందువార”నికరంబును మీరు గ్రహించియున్నచో.

మ్మతిచెడకుండఁ; బండితులు మాఱనకుండ; సహావధానులై
కృతులొనరించి మించెడు కవీంద్రులకున్ యశముబ్బఁగా వృతన్.
(నాంద్యంతమున)

కృత్రిమమిట్లుచేయర యకించినతన్ బెడఁబాపికోలుకై
నెత్తును నన్నుముందినఁగ నేఁతురె దుష్పదకుంజవర్తులై.

ఉ॥ పాపముపత్రికాధిపులు వారొనరించునదేమియుండునే
దోపరబాధకై యెవరొయొక్కరుపంపినఁజూడఁబోరు ము
ద్రాపితమానదే శ్రుతివిధంబుగ మేటి ప్రమాణమానస
ద్రూపమహీపకాపశద స్థాపిత దుర్భర శాసనంబునన్.

చ॥ శకటికకేని డబ్బుకనఁజాలక వేసగున్యాయవాదిడాం
బికమొనరించురీతిఁ బకగీతి నొకించుకలేక యెవ్వరే
నొకరెదొపంపనచ్చుపడసూలొక్కనఁజేసెడి పత్రికాధిప
ప్రకరము "పోస్టు"వార్ న్యాయపద్ధతి సుద్ధతిసేయుఁగావృతన్.

సీ॥ శవగంధసంకులంబప్పు విరజకుదుష్ట
పత్రికకును భేదబాధలేదు
ముక్కుమూయించెడి మురుగుకాల్వకుదుష్ట
పత్రికకును భేదబాధలేదు
అపవాదపుట్టించు నపశదునకు దుష్ట
పత్రికకును భేదబాధలేదు
అటుడబ్బుగొనిమించు నపసాక్షికిందుష్ట
పత్రికకును భేదబాధలేదు

గీ॥ ఎవరివారని వారలునెత్తిపట్టి
లేనిపోనిప్రసంగమొంతేనిఁదాము

సూత్రధారుఁడు—(కలయఁజూచి సంతసముతో) ఆహా! నేటిసభకు విచ్చేసినవా రందఱు బడిపిల్లలే. ఇట్టివిద్వాంసులయెదుట నాయాట బాగుగసాఁగును. (తెరవంకకుఁ దిరిగి) విదూషకా! యిటురమ్ము. (ప్రవేశించి)

విదూ—ఆహాహాహా!

సూత్ర—(కోపముతో) ఏమిటి యీయట్టహాసము?

వ్రాయువ్రాయసకాండ్రఁ జేపట్టియాడు
పత్రికలఁజూచి యాదరంపడు నెవండు?

ఉ॥ గ్రామ్యము పాడు జేయునని గందరగోళము కాని పత్రికల్
గ్రామ్యపు భాషసైతమును గ్రంధుగ బాడు నొనర్చునిట్టి దు
ష్కామ్యపుఁబత్రికల్ తమ మొగంబు తెఱుంగు నెఱింగి యౌర! నీ
రమ్యముగాఁగ దూఱునఁట రాజితకీర్తుల సత్కవీశులన్.

శా॥ సామాన్యంబుగఁ బత్రికాధిపతులీషత్పాండితింబొందియాం
గ్లోమర్యాదనుగూడ నేర్చుటను నీగోలల్ తటస్థించు నీ
స్వాముల్ పూర్ణపుఁ బాండితింగనివిమర్శంబుల్ పొనర్పంగ నీ
వ్యామోహంబు నశించుఁ గాదనర యాపైనెవ్వరేనిన్ బుధుల్.

ఉ॥ వీలునుజాలు లేని యవివేకులు వ్రాసినవ్రాఁతలెల్ల మీ
మూలమునం జగమ్ములను మోసము జేసెను వావదూకులున్
శీలవదగ్రణ్యులయి చెన్నలరారిరి పండితోత్తముల్
గేలియొనర్పఁగాఁబడిరి కీర్తిఁ జెందిరి పండితబ్రువుల్

సీ॥ మందుమాకులయసామాన్యగుణంబులఁ
ప్రకటింపఁగలలోకవంచకులుగ
రంగురంగులుగఁ బత్రములందు బొమ్మలఁ
గీలించ నలమైంద్రజాలికులుగ
వెడనవ్వుపుట్టించు విషయంబులసతంబు
పాటవంబుగఁ గూర్చు నాటకులుగఁ

విదూ—(నవ్వుచు) అట్టహాస మిదివఱకేయైనది. ఇది ప్రహసనము.

సూత్ర—అలాగా? అట్లయిన నీ ప్రహసన మెవరినిగుఱించి?

విదూ—« అప్పా! యిది భూలోకమా?» యన్నట్లడుగుచుంటివే. నీవొనరించిన నాంది లోఁ దిరుపతి వేంకటకవులు గుంటూరులోఁ జేసిన ఘంటువధానము నెత్తిపొడువలేదా?

దమకున్న జ్ఞానలేశమె గొప్పయనిమదిఁ
బరికింపఁగల బ్రహ్మబంధువులుగ
గీ॥ (జేయఁగాబోకుఁ డమ్మ మీచేతిమీఁద
మీయధిపతులవారికి మేలుఁగూర్ప
వ్రాయువ్రాయసకాండ్రుర వారిపైఁ
గలితమతులారపత్రికా కాంతలార!

ఉ॥ "ఆలుపతివ్రతాతిలకమై యశమందిన, భర్తకామినీ
లోలుఁడునై యకీర్తికిపలోనగు, గేహినిఅంకుశాలునై
శేలియొనర్పఁగాఁబడియకీర్తికిలోఁగిన, భర్తయేకప
త్నీలలితుండునా"ననువిసీతియుదూరముమీకుఁబ్రతికల్!

సీ॥ బ్రహ్మసమాజవర్తనులయ్యు శాఖాభి
మానప్రవృత్తులమాన లేరు
శాఖాభిమానప్రసక్తప్రసంగంబు
మానివేయుమమని మాన లేరు
"క్రిందనేపడినను గెల్చెమాకోడి" య
న్మాటల నింకైనమాన లేరు
పంశితదూషణావ్యాసమ్ములచ్చొత్తు
మంకుతనంబింకమాన లేరు
గీ॥ మీయధిపతులు వారితో హాయిగాఁగ
నెట్లుకాఁపురముంటిరో యెఱుఁగమమ్మ
మీయపాంసులతను మేము మెచ్చవలదె
కలితమతులార పత్రికా కాంతలార!

సీ॥ తెలిసినచో యథార్థుల యథార్థములు స్ప
ష్టీకరించుచుఁ బ్రకటింపుఁడమ్మ

తెలియనిచో విమూఢుల దౌష్ట్యములనైనఁ
గొండొక ప్రకటింపకుండుఁడమ్మ
భూషించుచోఁ దాను బొరగిలంబడు
మాదిరి మీకసమ్మతమెయమ్మ
తిట్టుచో మిగులను ద్వేకంబు పుట్టించు
మార్గమ్ము మీరలు మానుఁడమ్మ
గీ॥ లోకమునకెల్ల మీకు నాలోకమిచ్చు
జ్ఞానచక్షుప్రకలిగెనుగాన మరలఁ
జెప్పనది యేమికలదు సుశీలలార!
కలితమతులార! పత్రికాకాంతలార!

సీ॥ "ఎడ్వరుటైజుమెంట్లు" ప్రకటించుట
పరమావధిగనెంచు ప్రాజ్ఞులార!
"కాలముల్" నిండింపఁజాలుటే పత్రికా
ధిపులలక్షణమను ధీరులార!
"టూలెట్ల"టంచుఁ బత్రాలలోఁ దాటికా
యలయంత వేయు పెద్దన్నలార!
"ఎడిటోరియలు" నందుఁ జెడువ్రాఁతలను వ్రాయ
సాహసించెడు మహాచతురులార!
గీ॥ పత్రికాకాంతలను వెలపడఁతుకలుగఁ
జేయనెంచకుఁడయ్య! నారాయణ విట
దూషితలుకాంతలెప్పుడు త్రోవలోని
కరుగుదెంచనివిధము మీరరయకుండ్రె?

సీ॥ వెలసెనేయొక్కఁ డాంధ్రులయందు బాలగం
గాధరునంత యగాధమూర్తి
పొడమెనేయాంధ్రుల పుడమియందు సురేంద్రు
నంతటికీరితి నలరువక్త
వెడలెనేత్రైలింగ విషయమందును లాల
మోహనునింబోలు స్ఫూర్తి
పొడసూపెనేయాంధ్ర భూఖండమందును
నరవిందునంతటి యలఘుమూర్తి
గీ॥ పుట్టెనేయప్పశాస్త్రిని బోలువాఁడు
ఏదిచూపింపుఁడొకని జే యెత్తివీఁడ
టంచుమనయాంధ్రదేశమ్మునందు నెందు
నెందులకుఁ బ్రతికల్ పుట్టియున్నవేలు?
గీ॥ ఉభయపక్షాభిమానంబు నెత్తిపట్టి
పూసికొనివచ్చి వెఱ్ఱిగ బూకరించి
కలఁతవెట్టెడు పత్రికాకులరవంబు
నోరుమూయించుతమలగుంటూరుసీమ

CHANDRIKA PRESS GUNTUR
Proprietors
B L KANTAM & SON
Artistic Printers and High Class Binders

PARVATIPARINAYAM.

A DRAMA IN FIVE ACTS.

BY

CHILAKAMARTY LAKSHMI NARASIMHAM

Author of

Gayopakhyanam, Soundaryatilaka and
Karpuramanjary etc. etc.

OSMANIA UNIVERSITY
COLLEGE LIBRARY.

2000 Copies.

Mattai Subba Row

Publisher and General Merchant

RAJAHMUNDRY.

1919.

Copy-right.]

[*Price 0-6-0.*

పార్వతీపరిణయనాటకము

ఇది

చిలకమర్తి లక్ష్మీనరసింహముచే

రచియింపఁబడినది.

2000 ప్రతులు.

రాజమహేంద్రవరము.

మట్టే సుబ్బారావుచే

శ్రీ విద్యానిలయముద్రాక్షరశాలయందు

ముద్రించి ప్రకటింపఁబడియె.

1919.

కాపీరైట్.

వెల 0—6—0

ఉపోద్ఘాతము.

చిన్నతనమునుండియుఁ దెనుఁగుబాసలో నాకుఁ గొండొక యభిరుచి యుండుటచే నీవఱకు నారచించిన వచనకావ్యములకుఁ దోడుగ నెద్దియేని యొకమహాకవి ప్రణీత మగునాటకమును గీర్వాణభాషనుండి యాంధ్రీకరింపవలయునని నేను దలపోయుచుండ నాస్నేహితులలో నొకరు బాణకవిప్రణీత మగు పార్వతీపరిణయము రసవంతముగ నున్నదనియు దానిఁ బరిగింపు మనియు నాతోఁ జెప్పిరి. అంతట నే నాపుస్తకముఁ దెప్పించి చదివి మఱియొకవ్రాఁతప్రతి యొకమిత్రునియొద్ద నుండెఁగాఁ దెచ్చి రెంటినిఁ బోల్చి చూచి పాఠములయందున్న స్వల్పభేదములను నాబుద్ధికి యుక్తమని తోఁచినట్లు సవరించి గ్రహించి యీచిన్ననాటకము నాంధ్రీకరించితిని. రసవంతముగ నున్న మూలగ్రంథమునందలి సారస్య మేమియుఁ జెడకుండఁ దెనుఁగునను మార్చవలయునని ప్రయత్నించితిని. నాప్రయత్నమును నే నెంతవఱకు నెఱవేర్చితినో చెప్పుటకు నే నసమర్థుఁడను. ఆవిషయమును గుణగ్రహణచణబుద్ధులయిన చదువరులు నిర్ణయింతురని వారికి విడుచుచున్నాఁడను. నా కీగ్రంథము నాంధ్రీకరించుటలోఁ దోడుపడిన బ్రహ్మశ్రీ యాకుండి వ్యాసమూర్తిశాస్త్రులవారికిని బ్రహ్మశ్రీ కోపూరు దక్షిణామూర్తిశాస్త్రులవారికి ననేక నమస్కారములు కృతజ్ఞతాపూర్వకముగా నొసఁగి మహాకవియగు బాణునిఁ గూర్చి యించుక ప్రసంగించెదను.

బాణకవి

ఇతఁడు సంస్కృతకవులలో మిగుల సుప్రసిద్ధుఁడు. ఇతఁడు కాశ్మీరదేశమున జననమొందెను. తండ్రి చిత్రభానుఁడు; తల్లి రాజదేవి. ఇతని తల్లిదండ్రు లిరువురును బాల్యమునందే గతింపఁగా స్వయంకృషివలన నితఁ డసమానసాహిత్యమును నిరాఘాటకవిత్వమును సంపాదించెను. ఇతని పాండిత్య మసమానము. పండితప్రకరముచేత నత్యంతముఁ గొనియాడఁబడు హర్షచరిత్రము, కాదంబరి యను వచనకావ్యముల నీబాణుఁడే రచియించెను. పద్యకావ్యము లెవ్వియు నితఁడు రచియించినట్లు కనఁబడదు. కాని పార్వతీపరిణయనాటకము, చండికాశతకముగూడ నితనిచే రచియింపఁబడినవి. పార్వతీపరిణయమునందును రత్నావళియందునుఁ గల సామ్యవర్ణనలు చూచి కొందఱు రత్నావళీనాటకమునుఁగూడ బాణుఁడే చేసి కర్తృత్వము తనప్రభువగు హర్షవర్ధనున కారోపించెనని వ్రాసియున్నారు. పార్వతీపరిణయమునుఁ జండికాశతకమునుఁ జేయుటచేత నితఁడు శివభక్తుఁడని తేటపడుచున్నది. ఇతఁడు తక్కిన సంస్కృతకవులవలెఁ బద్యకావ్యముల రచియింపకున్నను నధిక సాహితీపటిమవలనను, రసపుష్టిబాహుళ్యమువలనను శబ్దసౌష్ఠవమువలనను గథాచమత్కృతివలనను గల్పనాప్రాగల్భ్యమువలనను నీకవిశిఖామణి పద్యకావ్యముల రచియించిన మాఘ, భారవి, శ్రీహర్ష, కాళిదాసాదులతో సమానగౌరవమును గాంచియున్నాఁడు. సంస్కృతమునందు గద్యకావ్యములను

దారితీసి క్రొత్తపుంత త్రొక్కిన సాహసికుఁ డితఁడే. వీని మార్గము నవలంబించి సుబంధుఁడు వాసవదత్తను, దండి దశకుమారచరిత్రమును గద్యములుగ రచియించిరి. ఇతనియందు గీర్వాణకవులకుఁ గలిగినగౌరవ మీతని నాటకములఁబట్టియు శతకములఁబట్టియుఁ గాక కాదంబరీ హర్షచరిత్రలవలననే యయియున్నది. "కాదంబరీ రసజ్ఞానం నహారోపి నరోచతే" * యను శ్లోకోక్తిఁబట్టి విద్వాంసులు కాదంబరియం దన్నిగుణవిశేషములు కనుపట్ట నాగ్రంథకర్తను గౌరవించిరో తేటపడును. కాదంబరీశబ్దమునకు మద్యమని కూడ నర్థముండుటచే నారసముద్రోలినవారు పరవశత్వము నొందుదురని పండితులు శ్లేషించియున్నారు. "బాణోచ్ఛిష్టం జగత్సర్వం" అని యింకొక శ్లోకోక్తియున్నది. ప్రపంచమంతయు ననఁగా భాషాప్రపంచ మంతయు బాణుని యెంగిలియే యని దాని యర్థము. సంస్కృతమునందు బాణుఁడు ప్రయోగింపక విడిచినశబ్దము గాని, వర్ణింపక విడిచిన యంశము గాని లేదని దాని భావము. ఆర్యాసప్తశతి చేసిన గోవర్ధనాచార్యులవారు బాణుఁడు "పుంభావసరస్వతి" యని వ్రాసియున్నారు. జయదేవుఁడు తనప్రసన్నరాఘవనాటకమునఁ గవులఁ బ్రశంసించుచు "బాణుఁడు సరస్వతికి పుష్పబాణుఁడని" నుతియించినాఁడు ఇంక ననేకులు ప్రాచీనకవులు బాణుని బహువిధముల నుతియించియున్నారు

మనవారు పూర్వకాలమునందు దేశచరిత్రములు వ్రాయకపోవుటచే నిట్టికవిసార్వభౌములు లేనాఁటివారలో, యెందు వసియించిరో, యెట్లు తమజీవితకాలము గడపిరో తెలిసికొనుటకు మనకు శక్యము గాకయున్నది. అదృష్టవశమున నీబాణునికాలము నిర్ణయింపఁ గొన్ని యాధారములు దొరకినవి. ఈకవి కాలము నిర్ణయించుటకు వాని ప్రభువైన హర్షవర్ధనునికాలము తెలిసికొనవలయును. ఈహర్షవర్ధనునికాలము తెలియుటకు వాని సమకాలికుఁడైన యొక విదేశీయుని గ్రంథ మాధారము చేసికొనవలయును. హ్యుయనుత్సాంగను చీనాబౌద్ధుఁ డొకఁడు బౌద్ధమతమునకుఁ బుట్టినిల్లగు భరతఖండమునుండి తమమతగ్రంథములను గొనిపోవ వచ్చి యాసేతుశీతాచల మగు దేశమంతయుఁ బదునాలు సంవత్సరములు తిరిగి తాను జూచిన రాజులఁగూర్చియు, దేశములఁగూర్చియు చరిత్ర వ్రాసినాఁడు. అదియే మనకిదు ముఖ్యమయిన యాధారమయియున్నది. ఆచరిత్రముబట్టియు నితరాధారములఁబట్టియుఁ జరిత్రకారులు వ్రాసినట్లు నే నిందు వ్రాయుదును. కన్యాకుబ్జదేశమును బ్రభాకరవర్ధనుఁడు పాలించుచుండెను. అతని మరణానంతరమున వాని పెద్దకొడుకు రాజ్యవర్ధనుఁడు రాజయ్యెను. కర్ణసువర్ణ దేశాధీశ్వరుఁడైన శశాంకభూపాలుఁడు రాజ్యవర్ధనునిపై దండెత్తి వానిఁ జంపఁగా మంత్రులు వాని తమ్ముఁడగు హర్షవర్ధనునికి శీలాదిత్యుఁ డనుబిరుదుతో రాజ్యమొసఁగి పట్టాభిషేకముఁ జేసిరి. కన్యాకుబ్జము నేలినరాజులలో నితఁడు గడుఁ బ్రసిద్ధుఁడు. ఇతఁడు బౌద్ధమతమునం దత్యంతాదరము గలవాఁడయి సుగుణవంతుఁడయి యనేకవిహారములను,

---

* కాదంబరీ రసజ్ఞానము ప్రియముగాదని కామహతుఁ డయినవాఁడు ననఁడు.

వైద్యశాలలను, స్తూపములను గట్టించి ధన్యుఁడయ్యెను. చీనాదేశీయుఁ డగుహుయనుత్సాంగు కామరూపదేశమునందు నాలందమఠమునందుండెఁగా, హర్షవర్ధనుఁడు వానినిఁ బిలువనంపి గౌరవించి, రాకఁగూర్చియు, వానిదేశమునందలి చిత్రములనుఁ గూర్చియు ననేకప్రశ్నము లడిగి సంతుష్టుఁ డయ్యెను. చీనాదేశీయుఁడు మనదేశముఁ గ్రీస్తుశకము 629 సంవత్సరము మొదలు 645 సంవత్సరమువఱకుఁ దిరిగెను. కాఁబట్టి హర్షవర్ధనుఁ డాకాలపువాఁ డగుటకు సంశయముండదు. ఇదిగాక కొన్ని యితరాధారములఁబట్టి హర్షవర్ధనుఁడు క్రీ॥శ॥ 610 మొదలు 650 సంవత్సరములవఱకు కన్యాకుబ్జము నేలినట్లు చరిత్రకారులు నిర్ణయించిరి. కాఁబట్టి హర్షవర్ధనుని యాస్థానపండితకవి యగు బాణుఁడు క్రీస్తుశకము సప్తమశతాబ్దప్రారంభమున నుండెకతప్పదు. బాణుఁడు తన యేలిక యగు నా రాజుచరిత్రమును హర్షచరిత్రమును వచనప్రబంధరూపముగా రచియించి యున్నాఁడు.

పార్వతీపరిణయనాటకమునకుఁ గథాంశమును బాణుఁడు స్కాందపురాణము నుండి గ్రహియించెను. విక్రమాదిత్యుని సభలోనుండునట్టియు నించుమించుగ నూఱేండ్లు బాణునికన్నఁ బూర్వుఁడగునట్టియు కాళిదాసీకథనే స్కాందమునుండి గ్రహియించి కుమారసంభవమను మహాకావ్యముఁ జేసెను. ఈ యిరువురు నొకమూల గ్రంథమునుండియే కథ గ్రహించుటచేతనో యొకరపుస్తకమును రెండవవారు చదువుటచేతనో మఱియే హేతువుచేతనో కుమారసంభవ పార్వతీపరిణయములలోఁ గొన్ని సామ్యవర్ణనలు కలవు. ప్రాయశః బాణుఁడు తనకుఁబూర్వుఁడయిన కాళిదాసుకవిత్వమునందలి గౌరవముచేత నాగ్రంథము చక్కఁగాఁ బరియించుటచే నందలి కొన్నిమాటలు, వర్ణనలు నిందుఁ బడియుండవచ్చునని పండితులుకొంద ఱభిప్రాయపడియుండిరి. కొన్ని యట్లున్నను, స్వభావవర్ణనము, పదలాలిత్యము, రసపుష్టి, మృదుశైలి మొదలగువిషయములలో బాణుఁడును కాళిదాసునకుఁ దీసిపోవువాఁడు కాఁడని పెక్కుపండితులు వ్రాసియున్నారు. ఈనాటకమునందు నారదుఁడు మహావాయుపథమునుండి క్రిందికి దిగునప్పుడును, మూఁడవయంకమునందు వసంతము వర్ణించిన యప్పుడును, నాలుగవయంకమున శంకరుని బ్రహ్మచారివేషమును వర్ణించినప్పుడు చేయఁబడిన కల్పనలు చదువువారికామాట నిజమని తోఁచకమానదు. సంస్కృతమునం దింత రసవంతమైన యీనాటకమునుఁ దెనిఁగించుటలో నాయొనర్చినదోషములను గణింపక పండితులు గుణములేవైన నున్న గ్రహించి యీగ్రంథము నాదరింపఁ బ్రార్థించుచున్నాఁడను.

ఇట్లు విన్నవించు;

విధేయుఁడు;

గ్రంథకర్త.

ఈనాటకమునందువచ్చు పాత్రములు.

పురుషులు.

శంకరుఁడు—కథానాయకుఁడు.

హిమవంతుఁడు—పార్వతితండ్రి.

నారదుఁడు—దేవఋషి.

మహేంద్రుఁడు—దేవతలరాజు.

దేవనంది—ఇంద్రసేవకుఁడు.

బృహస్పతి—దేవగురువు.

దేవలుఁడు—దేవదూత.

కాముఁడు—మన్మథుఁడు.

వసంతుఁడు—మన్మథమిత్రుఁడు.

నంది—శంకరునిసేవకుఁడు.

శిలాధరుఁడు—హిమవంతుని సేవకుఁడు.

విష్ణు—

బ్రహ్మ—

సూత్రధారుఁడు—

స్త్రీలు.

పార్వతి—హిమవంతునికూఁతురు (కథానాయిక).

మేన—పార్వతితల్లి.

వాసంతిక—వనదేవత.

రంభ—దేవవేశ్య.

రతి—కామునిభార్య.

జయ— } పార్వతి చెలికత్తెలు
విజయ— }

కౌశికి—హిమవంతుని యింటనున్న యొకయోగిని.

నటి—

ఇంకను నిందు విద్యాధరులు, కులపర్వతములు, భూతము, వృద్ధాంగనలు సందర్భానుసారముగా వత్తురు.

శ్రీ

పార్వతీపరిణయనాటకము

నాంది.

"మొదల స్త్రీమను నెఱనై హరుమొగంబుం జూచి నాసక్తమై
పొడుచు న్సిగ్గు కలంగి ధూమపు నెపమ్మం బూని మోడ్పొందె భ
ర్తృదృగైక్యంబయి త్రిప్పుట న్సరభసోద్వృత్తిన్ గను న్వ్యాకులా
స్పదమై పొల్చెడు పార్వతీపరిణయాంచద్దృష్టి మమ్మేలుతన్. ౧

మఱియును:—

తే. గీ. అన్యులగువారలకు నసమాన్యమగుచుఁ
బ్రబలుదర్పంపు రావగు పచ్చవిల్తు
నఘటితఘటనాతిసమర్థమైనప్రభుత
స్థిరమనస్కులాం దెను మేలుఁ దెచ్చుఁగాత. ౨

సూత్రధారుఁడు—(నాంద్యంతమందు సప్రణామముగ నంజలిఁ బట్టి)

క. అమితబ్రహ్మాండకుటుం
బములకు లగ్గొదవఁజేయు పరిపూర్ణాపం
దములు పురాణదంపతు
లుమామహేశ్వరులు భూతి యొసఁగుత మాకున్.

అని పుష్పాంజలిఁ జల్లి తెరవంకఁ జూచి) ఓసీ! యిటు రా.

నటి—(ప్రవేశించి) అయ్యా! ఇదిగో నేను వచ్చినాను.

సూత్ర—ఓసీ! యీసభ యిప్పుడు పార్వతీపరిణయ మను నొకానొక యభి
నయరూపకమును జూడఁగోరుచున్నది సుమా!

నటి—అయ్యా! యది యేకవి రచియించిన కృతియై యుండవచ్చును?

సూత్ర—తే. గీ. అంబుజహగర్భముఖరంగమందు లాస్య
మనిశ మొనరించు వాణి యేఘనుని నాల్క

నాట్యమును జల్పు నతఁడు బాణకవిరాజు
కలఁడు వత్సాన్వయాంభోధికౌస్తుభంబు. ౪

ఆయనచేత సంస్కృతమున రచియింపఁబడి చిలకమర్తి లక్ష్మీనరసింహకవిచేఁ దెనిగింపఁబడి విచిత్రసంవిధానమగు నీకథచేత సభ్యుల నానందింపఁ జేయుదము.

నటి — అయ్యా! యితరనాటకము లనేకము లుండఁగా దేవరకు దానియందే యభిలాష మేల కలుగవలెను?

సూత్ర — క. సందర్భశుద్ధియుం గథ
పొందిక రసపుష్టియుంగుఁ బూర్ణతఁగనియా
నందము నిచ్చుటిసభ్యుల
కందఱును గొలుపఁజాలు నంబుజనేత్రా. ౫

అందలి గుణగరిష్ఠత్వముచేతనే దానియం దభిలాషఁ గలవాఁడనైతిని.

నటి — అట్లయిన యుక్తమే.

సూత్ర — (నటినిఁ జూచి) ఓసీ! పార్వతీపరిణయ ప్రసంగమునం గూడ నీవు మనసులో విచారించుచున్న దానివలెఁ గనఁబడుచున్నావేమి?

నటి — అయ్యా, యీపరిణయప్రసంగముచేత మనపిల్ల బాలచంద్రిక కనురూప వరలాభమహోత్సవ మెట్లు కలుగునని నిరంతరము నాహృదయము చింతానల మగుచున్నది.

సూత్ర — విచారింపకుము.

తే. గీ. కన్యలనభీష్టవరులతోఁ గలుపవిధియె
జతనమొనరించుచుండుఁ దత్సమయమెఱిఁగి
మంచుమలపూఁతు పెండ్లిచేయించుకొనదెఁ
బూని పనిచేయ నారదమౌని వోలె. ౬

(నిష్క్రమించుచున్నారు.)

ఇది ప్రస్తావన.

పార్వతీపరిణయము నాటకము

ప్రథమాంకము.

(అంతట నాకాశమార్గమున నారదుఁడు ప్రవేశించుచున్నాఁడు.)

నార — ఆహా! ఈ యమరకార్యఘటనమునందలి కుతూహలము జన్మమెత్తినది మొదలు మమ్ము నిశ్చయముగా విడువకున్న యది —

మనసు — చ. పొడమినదయ్యె దక్షునకు నిజభర్తృవిరోధి నాతని
న్విడిచి గిరీంద్రునింటఁ బ్రభవించిన దాసతి గౌరినాఁగ ని
ప్పడఁతికి మంచుకొండను దపం బొనరించు మహేశుఁ గూర్చ ని
క్కడ నిపుడేఁ బ్రవర్తిలెదఁ గాఁగల నిర్జరకార్య మెంచుచున్. ౧

కొంచె మెడము దిగి చూచి) నే నిపుడు పరవహమను పేరుఁగల వాయుపథమునం దున్నాఁడను. అది యుక్తమే.

మ. అనిశం జేరలఁ జుట్టునై వికచమందారప్రసూనౌఘసం
జనితంబై పవనోపనీత మగు నీ సౌరభ్యముం గ్రోలి జు
మ్మని తేఁటుల్ చను వీణతీవలను సత్స్వార్ద్రింబుఁ గావించు ది
వ్యనదీవాఃకణరాజి నామనసు పూర్ణానందముం బొందెడున్. ౨

(తొందరతో దిగుటనభినయించి క్రిందు చూచి) ఔరా! నే నిప్పుడు భూలోకమునకు దగ్గఱగా వచ్చితిని. ఎట్లనిన :...

చ. పొడముచు నున్నశృంగములఁ బోలిచి చూపెడు నగంబులయందుఁ గ్రోఁ
చెడు నవి, తోఁచుఁ దేట జిగిచే నివి పాఱెడు నేఱులందుఁ, గ్రోఁ
చెడు నివి కార్ముకశ్రీసిరిఁ జేకొని చెట్లని మండలాప్తి ని
ప్పొడవున ధాత్రి చూపెఁ దన వైఖరి దాల్చెఁ గ్రమక్రమంబునన్. ౩

(ఆశ్చర్యముతో మఱలఁ జూచి).

తే.గీ. క్రమతఁ బొడసూపినట్టి శైలములతోడ
నదులతోడను బట్టంపుఁ బొలములతోడ

వసుమతీచక్ర మెల్ల నాకసము మీఁది
కెగయునటులఁ దోఁచెఁ గ్రిందికి దిగుచునుండ. ౧౦

ఒక్కముహూర్తమున హిమవత్పర్వతసమీపభూమికి దిగినవాఁడను.
(కొంచెము మెడను దిగిచూచి) ఈశైలరాజేగదా!

ఉ. ఉన్నతతావిహీన భువనోపమశృంగముల న్నభోంతరం
బెన్నక యొత్తగింపకొని యేగెడునో యన భాసమానుఁడై
యన్నలవెల్గు లట్లు తెలుపై సుశిలాలత మించు సానుల
న్గ్రిన్నన నన్నిదిక్కులను గ్రమ్ముచు నుండెడు నేప రాజిలున్. ౧౧

అసాధారణమై భువనధురంధర మగుమహిమచేత మందరగంధమాదన ప్రభృతులగు మహీధరములకన్న నిది యతిశయముగ నున్నదికదా! ఎందుచేతననఁగా:..

తే. గీ. భువనగురుఁడైనపద్మసంభవుఁడు సుగుణ
సంపదకు మెచ్చియిచ్చు రాజ్యపదమూని
ప్రాభవము మీఱ సర్వపర్వతకులంబు
నేలు నమరస్వరూపుఁ డీశైలరాజు ౧౨

అందుచేతఁ గిన్నరాంగనలపాటలం జొక్కి కదలఁజాలని కృష్ణసారములతోడను తెల్లని తోఁక లల్లాడఁజేఁ గపటచంద్రోదయవిలాసమును గల్పించు చమరీమృగ సమూహముల తోడను గమ్మకస్తురితావులచే నాకాశగమనమువలననైన యాయాసము నపనయించుచు తాలిపూవు వాసనలం గను రమణీయ మగు నీచరియదారిని ప్రస్తుత కార్యసాధనము కొఱకు నే నిపు డీ యోషధిప్రస్థ నగరమును బ్రవేశించెదను. (అని యట్లు చేసి ముందుకుఁ జూచి) ఇదియే యా యోషధిప్రస్థనగరము.

చ. పొడవగు హేమశృంగములపొంత ఘసించు మొగుళ్ళఁ గల్గి యె
య్యెడ సురభూజవాటులను నింపగు ప్రాంతతలంబుఁ గల్గి మిం
చెడు సురరాజచాపము సృజించు మణీగృహకాంతిఁ గల్గి కొ
ల్పెడుఁ గడ నింపు వేడుకను విస్మయమందిర మీపురంబెదన్. ౧౩

(పురప్రవేశ మభినయించి ముందుకుఁ జూచి) ఆకసము నొరయు గోపురశిఖరములచేత నక్షత్రపథము నంటుచున్న యిదియే హిమవంతుని మేడ. (ప్రవేశము నభినయించి యాకాశమునకుఁ జూచి) ఓయీ కంచుకీ! కులాచలచక్రవర్తి యెక్కడ నున్నవాఁడు? ఏమనుచున్నావు? దేవియైన మేనకతోఁగూడ నేదియో యాలోచింపుచు లోపలి మంటపమున నున్నారనియా. అట్లయినఁ గార్యము విన్నవించుటకిది తగిన సమయమే

(అని నడచుచున్నాఁడు.)

(అంతట హిమవంతుఁడును, మేనక, కొలఁది పరిజనమును బ్రవేశించుచున్నారు.)

హిమ—దేవీ! కన్యాపితృత్వము గృహస్థుల కధికతరదుఃఖమును దెచ్చునుగదా మన కులభూషణ మగునీగౌరి పెండ్లియీడునకు వచ్చినది. అది యుక్తమే.

తే.గీ. సుదతి చనుమొగ్గలాగట్టఁ జూడ నిప్పు
డెనము నొకయింత విడువక వెదఁదబొమ్మ
గలదు లేదనఁ దగులేత కౌనునకును
నమరి యున్నది సన్నని యారుబారు. ౧౪

మేన—ఆర్యపుత్రా! తమరు సెలవిచ్చినట్లు గౌరి వివాహమంగళయోగ్యురా లయినది.

హిమ—దేవీ! యింకొకమాట వినుము.

ఆ.వె. కోమలాంగివలుదగుబ్బ లెట్టెటువృద్ధిఁ
జెందు నట్టులటులె చిక్కుచున్న
దకట నాశరీర మశరంబు నీమెకు
మగనిఁ గూర్ప మనసు మఱుఁగుచుంట. ౧౫

మేన—అహోరాత్రములం దీకార్యమునే చింతించుచు దానియందే మనసు నిలుపుచున్న నాశరీరముమాత్ర మట్లు తోఁచుచుంటె లేదా!

హిమ—(ముందుసఁ జూచి) దేవీ! వీణావిహారి యగునారదముని యిట వచ్చుచున్నాఁడు. అతని కర్ఘ్యమును దీసికొనిరమ్ము.

మేన—ఆర్యపుత్రు లానతిచ్చినట్లు చేసెదను.

హిమ—(లేచి దోసిలియొగ్గి) మహాత్మా! నమస్కరించుచున్నాఁడను,

నార—అభ్యుదయపరంపరావాప్తిరస్తు.

హిమ—(పీఠమునువైచి యర్ఘ్యము సమర్పించుచున్నాఁడు.)

నార—(గ్రహించుచున్నాఁడు.)

హిమ—(సంతోషముతో చేతులుమోడ్చి)—

ఆ. వె. కోర్కులు నశపఱచికొని, సాధనలు సేసి। పరమతత్త్వమందు భావమునను
తమ్ముఁ బోలువారి దర్శనంబు లల్ప। పుణ్యులకు లభించు మునివరేణ్య. ౧౬

నార—సర్వాశ్రమోపకారులగు మీవంటి గృహస్థులను నిస్పృహులైనను మావంటివారు చూడవలసినదే.

హిమ—తమరు సెలవిచ్చినది యనుగ్రాహ్యవిషయము.

నార—అనుగ్రహమున ననుగ్రాహ్యతయందు సందేహమేమున్నది? మఱియును బుణ్యభూమివగు నీవు మాకు దర్శనీయుఁడవే. ఎందుచేత ననఁగా—

ఆ. వె. సర్వలోకమాన్య జాహ్నవి మునుశంభు
శిరము డిగ్గి నీదు శిఖరమునలఁ
జేర నవ్వెనుమాటచేతనే గద నేఁను
భువనపావనియయి పొగడొసగను ! ౧౪

హిమ — తమయాజ్ఞానువర్తియగు సేవకుని మీరీలాగున నతిస్తోత్రము సేయనేల ?

నార — ఆ. వె. నిరుపమానరూపనిలయ లిద్దరుసుతల్
కలవు నీకు గంగగౌరియనఁగ

హిమ — ఇది నిజమే.

నార — అందుఁ బ్రథమకన్యయనురూపగుణముఁగాఁ
బడసె సుగుణరాశి వారిరాశి.

హిమ — ఇది కలదు.

నార — నీ రెండవకుమారికి వివాహ ముద్దేశించినావు ?

హిమ — మహాత్మా ! ఈసంగతినే విచారింపుచు నామనసు మిక్కిలి యనుతాపము నొందుచున్నది.

నార — ఆ. వె. నాగలోకమందు నాకలోకమునందు
మర్త్యలోకమందు మానవపూటి
కన్యకకును దొరకఁ డాజగత్త్రయభర్త
భర్త గాఁ దలంచె భవద్దుహితకు.

హిమ — అదియును మీరే సెలవీయ సమర్థులు.

నార — (తనలో) ఇతనికిఁ జంద్రమౌళిమాటఁ జెప్పక సామాన్యవచనములచేత వెళ్ళఁబుచ్చెదను. (ప్రకాశముగా) ఈయర్థమును దివ్యదృష్టితో మేము చూచినారము. ఎట్లనిన:— నీకూఁతురు విశ్వాధిపుఁడైన యొకవరునిఁ బడయఁగలదు. ఇట్టివాని నని విశేషించి కనుఁగొనము.

హిమ — విశ్వాధిపుఁ డనుమాటమాత్రముచేతనే ధన్యుఁడనైతిని.

నార — ఆ. వె. నీతనూజ తొంటినీదునోముల పంట
యనని నవతరించు నాదిశక్తి
నిరుపమానరూపనిధియైన యీబాల
నితరకన్య లట్లు లెంచవలదు. ౧౫

అందుచేత నీకొమార్తె యెవనికో యొకనికి నీయఁదగినదికాదు.

హిమ — నేను తమయానతి దాఁటను.

నార — మీయభ్యుదయమునిమిత్తము లోకహితముఁ గూడ నించుక నే నుపదేశించుచున్నాఁడను. ఏదనిన —

ఉ. ఎవ్వఁడు తాల్చు నీభువనమెల్లను రూపము లెన్మిదింటిచే
నెవ్వని లోచనత్రితయ మేర్పడె వెల్గులు మూటిచేతనే
యెవ్వఁడు దేవతల్గలుగ నెంచఁబడు న్యీశ్వరశబ్దవాచ్యుఁడౌ
నవ్విధుమౌళి నీచరణయుగలందుఁ దపంబొనరించు నిత్తఱిన్. ౧౯

హిమ — అది నిజమే.

నార — అందుచేత స్వయముగ నీయొద్దకువచ్చిన యాయిందుశేఖరు నేదో యొక పూజచేత సేవింపుము.

హిమ — మహాత్మా! ఆపూజ యేమో తమరే సెలవీయుఁడు.

నార — అనురూపసఖీజనపరివృత యగునీకూఁతురు గౌరిని బిలిచి "సమిధలు, దర్భలు, దూర్వాంకురములుఁ, బూవులు సమర్పించుచుఁ జంద్రశేఖరుని సేవింపు" మని నీవు పనుపుము.

హిమ — ఆలాగుననే చేయుదును.

నార — (తనలో) విత్తనము నాటఁబడినది. చేయఁదగినపనియు, సామాన్యవృత్తిచేత నెఱిఁగించితిని. అందువలన వచ్చినట్లె యరిగెదను. (ప్రకాశముగా) హిమవంతుఁడా! మేము చెప్పినట్లు తప్పక చేయుము. (అని యాకాశమార్గమున నిష్క్రమించుచున్నాఁడు.)

హిమ — (చూచి)

తే. గీ. పట్టపగటియందును దన ప్రభలచేతఁ
బండువెన్నెల దిక్కులఁ బర్వఁజేసి
యరుగుచున్నాఁడు దివమున కనఘమూర్తి
మౌనివిభుఁడు రెండవచందమామవోలె. ౨౦

దేవీ! మునివచనమును విన్నావుగదా?

మేన — విశ్వాధికపురుషుఁడు నాకాఁడగు నను మాట విన్నాఁడను.

హిమ — (తనలో) విశ్వాధికుఁ డను మాట జాఱవిడుచుటఁబట్టియుఁ జేయఁదగిన పని నుపదేశించుటఁబట్టియు మాయమ్మాయికిఁ జంద్రశేఖరుఁడే వరుఁడనుట సూచింపఁబడుచున్నది. (ప్రకాశముగా) నారదోపదిష్టమైన యిందుశేఖరపరిచర్యను చేయుటకు మనయమ్మాయిని నియోగింపఁ బ్రయత్నించెదను.

(అని యందఱును నిష్క్రమించుచున్నారు.)

ఇది ప్రథమాంకము.

ద్వితీయాంకము.

[అంతట వాసంతికయను వనదేవత ప్రవేశించుచున్నది.]

వాసం—"వాసంతికా! తపోనియమమునందున్న చంద్రశేఖరునకు నందనవనము నుండి పూజాపుష్పములఁ దీసికొనిరమ్ము" అని నందీశ్వరునిచేత నే నాజ్ఞాపింపఁబడితిని అందుచేత నందీశ్వరుఁ డాజ్ఞాపించినట్టు లాకాశమార్గమునఁ జని నిజసౌరభముల దిగంతముల వెదజల్లు కల్పద్రుమకుసుమములు కోయుటకు నందనవనమున కరిగెదను.

(అని యాలాగునఁ జేయుచున్నది.)

(అంతట రంభ ప్రవేశించుచున్నది.)

రంభ—తారకాసురబందిగ్రహణసాధ్వసశంకితలగు నచ్చరలు మహామేరుగుహలలో డాఁగియున్నారు. నేనో కుబేరనందనుఁడగు నలకూబరుని విడిచి క్షణమైనఁ బ్రాణములు నిలుపఁజాలను గనుక వానియొద్దకుఁ జనియెదను. (అని దిగుచున్నది)

వాసం—(రంభను జూచి) ఓహో! ప్రియసఖి రంభ వచ్చుచున్నది! ఆమెదగ్గఱకుఁ బోయెదను. (అని యట్లుచేయుచున్నది.)

రంభ—అహో! హిమవత్కటకవాసినియగు వాసంతిక యిదిగో! ప్రియసఖికి మంగళము.

వాసం—ప్రియసఖీ! యిక్కడి కేలవచ్చితివి?

రంభ—తారకాసురుఁడు చెఱపట్టునను భయమున శంకించుచు నచ్చరలు మేరుపర్వతగుహలలో డాఁగియున్నారు.

వాసం—నిజమే, వాఁడంతటి దుష్టశీలుఁడే.

రంభ—కుబేరనందనునిఁ జూడక నిముసమును జీవమును నేను నిలుపఁజాలనని నీవె చక్కఁగా నెఱుఁగుదువు.

వాసం—అది మునుపే యెఱుఁగుదును. మీ యిరువుర యన్యోన్యానురాగము ప్రసిద్ధమేకదా.

రంభ—తీయనిలుని వింటినుండి యేసె తెగక బయలువెడలు నమ్ములు పీడించు హృదయముఁ గలిగి, నెచ్చెలులకోఁ జెప్పకఁ నలకూబరునిఁ జేరఁ బోవుచు మార్గవశమున నిటు వచ్చితిని.

వాసం—అట్టి యనురాగమున కిట్టివ్యాపారము తగును.

రంభ—నీ వెక్కడి కరుగుచున్నావు?

వాసం — నిత్యానందనిజస్వరూపుఁడు, లోచనమాత్రబాణబుఁడు నగు భగవంతుఁడగు నీలలోహితునకుఁ బూజాపుష్పములను నందనవనమునుండి తెమ్మని నందీశ్వరుఁడు నాకానతిచ్చెను.

రంభ — ప్రియసఖీ! అక్కడి క్రొత్త వృత్తాంత మేదైన నున్నదా?

వాసం — మఱి యేదియును లేదు. కాని తండ్రిపంపున చెల్లెలులతోఁ గూడఁ బార్వతి దినదినము వచ్చి మహాదేవు నారాధించుచున్నది.

రంభ — ఆరాధనకు ఫలమేమి?

వాసం — పరమేశ్వరప్రసాదమే.

రంభ — బాగున్నది. అయిన నీవు ప్రస్తుతకార్యమును జేయఁబొమ్ము. నేనును సంకల్పించుకొన్న కార్యమును జేయఁ బోయెదను. (అని నిష్క్రమించుచున్నారు)

ఇది విష్కంభకము.

[అంతట విజనసభామంటపమునఁ గూర్చుండి మహేంద్రుఁడు ప్రవేశించుచున్నాఁడు.]

మహేం — (మంటపద్వారముఁజూచి) ఓరీ ! యెవఁడురా యక్కడ ?

దేవనంది — (ప్రవేశించి) దేవా ! యిదిగో వచ్చినాఁడను.

మహేం — నేఁడు మహాకార్యము నాలోచింప వలసియున్నది గనుక బృహస్పతులవారినిఁ దక్కఁ దదితరులను లోపలఁ బ్రవేశపెట్టకుము.

దేవ — చిత్తము. (అని నిష్క్రమించుచున్నాఁడు)

(అంతట బృహస్పతి ప్రవేశించుచున్నాఁడు.)

బృహ — (ముందుఁజూచి) ఏమి ! ఈ మహేంద్రుఁడు వివిక్తాస్థానమంటపమునందున్నాఁడు ! ఓహో !

శా. కాంచెం గన్నులఁ గొన్నిటం దళితరక్షశ్శ్రేణియౌవజము
గాంచెం గొన్నిట లేఁతనవ్వుల ముస్వర్గస్త్రీముఖాంభోజము
ల్గాంచెం గొన్నిట నగ్రమానవకనమస్కారంబు లిట్లుండి క
న్పించెం జాఁడు సహస్రనేత్రుఁ డెదుట నెంతెంచునట్టు ల్మదిన్. ౧

కాఁబట్టి యీతని సమీపించెదను. (అని యాలాగునఁ జేయుచున్నాఁడు.)

మహేం — (బృహస్పతినిఁజూచి) ఇందు దయచేయుఁడు.

బృహ — మంచిది. (అని భద్రాసనాంతికమునఁ గూర్చున్నాఁడు.)

దేవ — (ప్రవేశించి) దేవా ! దేవదూతియగు దేవలుఁడు తనదొక మనవి యున్నదని విన్నపముఁ జేసికొనుచున్నాఁడు.

మహేం — ఆతఁడలయిన వాని నొక్కని రానిమ్ము.

(అంతట దేవదూత ప్రవేశించుచున్నాఁడు.)

దేవ — ఈప్రభువు బృహస్పతితో నేదియో యాలోచించుచున్నాఁడు. అయిన నాతనిదగ్గఱకుఁ బోయెదను. (అని సమీపించి) దేవరకు జయమగుఁగాక.

మహేం — దేవలా! విచారించుచున్నవానివలెఁ గనఁబడుచున్నా వేమి?

దేవ — తారకాసురుని యాక్రమణము గాక మాకు వేఱు విచారకారణ మే మున్నది.

మహేం — ఇపుడు క్రొత్తయపరాధ మే మున్నది?

దేవ — హద్దుమీఱిన యసురపీడను దేవరవారితో నెట్లు మనవి చేయుదును?

మహేం — దేవలా! భయపడక వాంద్రమోద్యమమును జెప్పుము.

దేవ — చెప్పుచున్నాఁడను. వినుండు.

చ. అమరనదిం జనించు కనకాంబుజము ల్పెకలించి మా కభీ
ష్టములగు నందనక్షితిజసంతతుల న్మొదలంటఁ ద్రుంచిఁ కా
మ్యముల నొసంగు పేర్వఁగల మా సురధేనువు దొంగిలించి హా!

(అని సగముచెప్పి యూరకున్నాఁడు.)

మహేం — అవశిష్టముఁగూడఁ జెప్పుము.

దేవ — అమరసతీకచగ్రహణ మావయిఁ జేయఁ దలంతు రాఖులుల్. ౨

మహేం — కులిశసహాయ మగు మద్బాహువు జాగరూకతతో నుండ నీకింత సందేహ మేందులకు? మఱియు —

ఆ. వె. నముచి బలుని వృత్రు నామావశిష్టులఁ
గా నొనర్చి గిరులగఱుల నఱికి
జగములెల్లఁ బ్రోవఁజాలు నా కిపు డడ్డు
వచ్చెఁ దారకుని పై బ్రహ్మవరము. ౩

అయినను గొన్నిదినములలో దానికిఁ బ్రతిక్రియ కాఁగలదు. సముచితకార్యములఁ జేయుటకు నీవు పొమ్ము.

దేవ — చిత్తము. (అని నిష్క్రమించుచున్నాఁడు.)

మహేం — ఆచార్యా! ఇటుపిమ్మటఁ గర్తవ్య మేమి?

బృహ — ఇంతకుఁ బూర్వదినమందే తారకాసురుని యాక్రమణమును సహింపక దేవతాసభతోడఁగూడ మేము భగవంతుఁడగు పద్మసంభవునియొద్ద కరిగి యడుగఁ "దారకాసురుఁడు కుమారస్వామిచేత, గాక తదితరులచేతఁ జావఁడు. అతనిజన్మము కొఱ కుపాయ మిది—

తే. గీ. మంచుమలసానువునఁ జంద్రమౌళి నేఁడు
చేయుచున్నాఁడు తపము నిశ్చింతతోడ
నేయుపాయంబుచేనైన నీశ్వరునకుఁ
గలుగఁగాఁత మక్కువ యద్రికన్యమీఁద. ౪.

అనంతరము తదుభయులకు జనియించు కుమారుఁడగు సేనానిచేత మీ మనోరథసిద్ధి కాఁగలదు" అని యువ్విరించి యానతిచ్చెను.

మహేం—గిరీశుఁడు గిరిజ నేలాగునఁ బరిగ్రహించును. పిమ్మట వారికుదయించు కుమారుఁ డెన్నఁడు మన మనోరథమును సిద్ధింపఁజేయును.

బృహ—మహాత్ములపలుకులు నిరర్థకములు కావు.

మహేం—(జ్ఞప్తికిఁ దెచ్చుకొని సంతోషముతో) విరించి యాజ్ఞాపించిన మన కార్యము నంగీకరించినదియుఁబోలె తండ్రిపనుపున నెచ్చెలులం గలసి పార్వతి ప్రతిదినమును వచ్చి భగవంతు నిందుశేఖరుని సేవించుచున్నదని రంభముఖమునుండి వింటిని.

బృహ—అట్లయిన మనకోరిక సిద్ధించినదే.

మహేం—ఇంతమాత్రముచేత నేనా?

సీ. అతిమంజులమ్ములై యానందకరములౌ నప్సరోంగనల వాక్యములచేత
వీనులకొనలందు విశ్రమించుచు నున్నచారు కటాక్షవీక్షణలచేతఁ
జెలువారు వలరాజు చెఱకుసింగిణులట్లు మొదలంట వంగినబొమలచేత
జాఱినపయ్యెద సవరించుచో బాహుకమనీయకంకణక్వాణముచేత
మాటిమాటికి నప్సరోమండలంబు
సలుపు తాదృశవిభ్రమసమితిచేతఁ
గలఁకనొకయింత మనమునఁ గాంచనట్టి
మౌనిరత్నంబు సుమి చంద్రమౌళియనఁగ. ౫,

అచింతనీయుఁడు, నధికానంద సుందరుఁడు, ననాదినిధనుండు, ననంజనుఁడు, నగుణత్రయరహితునగు తన్నుదాఁ నిజాంతర్నేత్రమున సాక్షాత్కరించుకొని సముపసంహృతాఖిలద్వైతకల్పనావికల్పుఁడును, స్వతంత్రకర్తయు, చరాచరగురుఁడును నగు నా చంద్రమౌళి వశీకరణమునందు గౌరీపరిచరణ మేపాటిది?

బృహ—మహాత్మా! తక్కిన యువతులవలెనే యీమెను దలఁపకుము. ఎందుచేతననఁగా:—

తే. గీ. హాసములు దళుకొత్తు నెమ్మొగమువుఁ గల్గి
మనసు హరియించు నొకవింతమహిమఁ గల్గి

యలరుచున్నది మమ్మి యాయద్రికన్య
యలరువిల్తుని సమ్మోహనాస్త్ర మనఁగ ౬

మహే — (సంతోషముతో) అలరువిల్తుఁ డను నుపోద్ఘాతముచేత నాతఁడే యాయుమామహేశ్వరులనుగూర్ప సమర్థుఁడని నాకు జ్ఞప్తికి వచ్చినది.

బృహ — (సంతోషముతో)

తే. గీ. జగములను మూఁటి శాసింపఁ జాలునట్టి
మీమనీష యూర్జితమౌచు మెఱయుచుండఁ
గరము శాంతికపౌష్టికకర్మములనె
యేమరక నిల్చు మాబుద్ధి యెల్లయెడల. ౭

ఎఁదుచేత నన, నాబుద్ధియు నీయాలోచ ప్రెఁపరుగడయ్యె. కావున సత్వరము కాముని బిలువనంపుము.

మహేం — (మంటపద్వారమునుఁ జూచి) ఓరీ! యెవఁడురా యక్కడ?

దేవనంది — (ప్రవేశించి) దేవా, యిదిగో వచ్చినాఁడను.

మహేం — దేవనందీ! శీఘ్రముగాఁ గామునిఁ బిలువుము.

దేవ — చిత్తము. (అని నిష్క్రమించుచున్నాఁడు.)

[అంతట రతివసంతులతోఁ గాముఁడు ప్రవేశించుచున్నాఁడు.]

కాము — మిత్రుఁడా, వసంతుఁడా! ఏమి యిది యకాలమునందు స్వామియగు మహేంద్రుఁడు పిలువ నంపినాఁడు?

వసం — నే నిట్లని తలంచుచున్నాఁడను.

చ. మఱవఁగ రాని నేరమున మానిని యెవ్వతెయో మనమ్మునం
జెఱచిఱలాడి తన్ను నిరసించుట రోసముఁ జెంది తానె క్రి
మ్మఱఁ బలిమాల నోడి యభిమానవశమ్మున నేఁడితండు నీ
కఱకగుమోహనాస్త్రమునఁ గాంతమదిం గరఁగింపఁ జూచెను౯. ౮

కాము — అందఱమును దగ్గఱకుఁ బోవుదము. (అని సమీపించుచున్నాఁడు.)

మహే — (గాఢసంతోషముతో) —

ఉ. హమ్మని ముజ్జగంబులను నోరువఁగాఁ దగి మ్రోయుచుంచరీ
కమ్ములబారు నారి యయి క్రాలెడుశిల్బుజమందు మోపి మో
హమ్మున ముష్టిలోలెక్కడు ప్రియాస్యముఁ జూచుచు మెల్లమెల్ల మి
త్రిమ్మగు నవ్వసంతుఁడును దా నిటు వచ్చెడుఁ బచ్చవిల్తుఁడున్. ౯

(కాముఁడు రతివసంతులతో సమీపించి చాపగర్భ మగునంజలితో
విలాసముగాఁ బ్రణమిల్లుచున్నాఁడు.)

మహేం — (పీఠాంతికమున జేతితోఁ జూపుచు) మిత్త్రుఁడా! కాముఁడా! ఇక్కడఁ గూరుచుండుము.

(కాముఁడు రతి వసంతులతోఁ గూరుచున్నాఁడు.)

బృహ — ఓయీ, పూజనీయుఁడవగు నిన్ను మహేంద్రుఁడు మన్నించుట మిగులఁ బొసఁగియున్నది.

కామ — (దోసిలియొగ్గి)

చ. దొరవయి మూఁ జగంబులకు దోర్బలధుర్యుఁడ వైననీవు ని
ర్జరగురునాన నా లనఁ జక్కఁబడంగలకార్య మేది సు
స్థిరమగు నైజతేజమున దిగ్వలయంబులు వెల్గఁజేయు భా
స్కరుఁ డొక చిన్నదివ్వెఁ గనకాంతులు చాలక కోరఁబోవునే. ౧౦

బృహ — అలాగనవద్దు.

తే. గీ. మాన్యచరిత యలోకసామాన్యచాప
పాండితి ధరించినట్టి నీబాహు వొకఁడె
వెతలనన్నిఁటిఁదీర్చి యీశిబుధవితతి
కార్య మఖిలమ్ము సాధింపఁగలదుసుమ్ము. ౧౧

మహేం — మిత్త్రుఁడా! కాముఁడా!

తే. గీ. అచ్యుతునిచక్రమున కసాధ్యమగు నద్ది
పదను మెఱయు నాపవికి దుర్వార మద్ది
యాపనియె తీరు నీపువ్వుటమ్ము చేత
నోహొ నీవెంత భుజబలాఢ్యుఁడవో కాని. ౧౨

కామ — (గర్వముతో) ఎవ్వఁడు నీకు సాపత్న్యము నాచరించుచున్నవాఁడో యాతఁడు.

క. మునియైన దనుజుఁడైనను
మనుజుఁడయిన ముగ్ధవంచ్రిమాలియె యైనన్
విను మమరాంగనలకటా
క్షు బరీక్షణశృంఖలములఁ గట్టఁబడెడున్. ౧౩

మహే — (బృహస్పతిమొగముఁ జూచుచున్నాఁడు.)

బృహ—ఓయీ, కాముఁడా! ముగ్ధచంద్రమౌళియని పరమార్థముగ నీచేత నెవ్వఁడు పరిగణింపఁబడియె నాశంకరుఁ డిప్పుడు మంచుకొండచరియలమీఁద నిరతిశయశీతలాంతఃకరణుఁడై తపముఁ జేయుచున్నాఁడు.

కాము—తరువాత. తరువాత.

బృహ—సౌభాగ్యమహిమగు సాలభంజికయుఁ బోలె, హిమగిరిపాముము దాల్చిన సౌందర్యదేవతయో యన సఖీజనపరివృతయై తండ్రియానతిఁ బార్వతి యిపు డాశివుని సేవించుచున్నది

కాము—తరువాత. తరువాత.

బృహ—వారికలయికయందు దేవతలకు మహాకార్యసిద్ధి కలదు. అదియును నీ సహాయము నే కోరుచున్నది.

కాము—(తనలో) తనశక్తి నెఱుఁగమి నరుల కాత్మనాశముఁ దెచ్చునుగదా. ఎందుచేతనన, నాత్మశ్లాఘాపరాయణతఁ బరమేశ్వరుని సామాన్యునిగాఁ బరిగణించితిని.

వస—(తనలో) అనుకొన్న దొకటి జరగిన దొకటి.

తే. గీ. తీవియల్ కమ్మనమ్ముఁ జేదోయిఁ బూని
యేచి యబలలలోఁ చెఱకునీతఁ డెచట
విపులలాలాటనయనాగ్ని విస్ఫులింగ
భస్మితపురత్రయుఁడు శూలపాణి యెచట.

రతి—అయ్యో! ఖండపరశుఁడు జయింపఁ దగినవాఁ డనుటచే మాకుఁ గడు ననిష్టము మూఁడినది.

కాము—ఐనను బరిజనులలోఁ గడు నల్పుఁడ నగు నావలనఁగూడ దేవతలు కార్యము నపేక్షించుచున్నారు గావున నే నాత్మనాశనకమ్మైన నొడంబడి యీకార్యము నెరవేర్పఁ బ్రయత్నించెదను.

మహేం—తే. గీ. ఈవు సమ్మోహనాస్త్రంబు నెక్కువెట్టి
నిలుతువేని నిబ్బరమెల్ల నేలఁ గలిపి
మురువు దళుకొత్తు గిరిజనెమ్మొగమువంకఁ
జూడకుండఁగ నాచంద్రజూటు తరమె? ౧౫

అందువలన నీచిన్నకార్యము నుగూర్చి నీవు సందేహ మొందవలదు.

కాము— తే. గీ. ప్రియము లైననుఁ బ్రాణము ల్విడుచువాఁడ
నీ యమరకార్యమునిమిత్త మిప్పు డేను
జగతి నుపకారు లమలయశశ్శరీర
మంది మృతజీవు లగుదు రనిఘచరిత. ౧౬

కావున దేవర యెట్లు సెలవొసఁగిన నట్లు జేయువాఁడ.

మహేంద్రుఁడును, బృహస్పతియు—(చేరెత్తి)

మ. కలుగుం గావుత నీకు మంగళ మమోఘశ్రేయముల్ గూర్చు ది
వ్యలయాశీస్సులు పొంది మనిన్న శరముల్ బుంఖానుపుంఖోదయం
బులుగా నీ భుజశక్తి మించుత యశంబు న్వెల్గు లోకత్రయిన్
ఫల మొందించు స్వతంత్రకర్తవిధి మావాంఛన్ గృపాపూర్ణుఁడై. ౧౮

(కాముఁడు రతివసంతులతో శంకించుచు నిష్క్రమించుచున్నాఁడు.)

మహే—ఆచార్యా! బ్రహ్మ యాదేశమున కనురూపముగ గార్యము మనచేతనే చేయఁబడినది. కార్యసిద్ధినిగూర్చి యదృష్టము కలసివచ్చునని తోఁచుచున్నది.

బృహ—ఔనది యట్లె.

మహే—స్థాణ్వాశ్రమసమీపమునకు గూర్చి చనుచున్న కాముని యనంతర వృత్తాంతమును దెలిసికొనుటకు కెవ్వనినైన నంపఁ బ్రయత్నించెదను.

బృహ—నేను బ్రస్తుతకార్యసిద్ధికిఁ గులదేవతలఁ బ్రార్థింప నరిగెదను.

(అని యందఱును నిష్క్రమించుచున్నారు.)

ఇది ద్వితీయాంకము.

తృతీయాంకము.

(అంతట మహేంద్రుఁడును బృహస్పతియుఁ బ్రవేశించుచున్నారు.)

మహే—ఆచార్యా! కాముఁ డెట్టిబాణసాధనమునకైన ఖండపరశుని లోఁబఱచుకొనునా, లేక సంవర్తనసమయదివకరదుర్నిరీక్షుండైనయమ్మానిం దేఱియైనం జూడఁజాలక పాఱివచ్చునా? అట్లు గాకున్న గోపాంధకారిచేతస్కుండైన యతని ఫాలనయనానలంబునకుఁ బురోడాశ మగునా? ఎట్లు కాఁగలడో తెలియదు. (ఎడమకన్నదరుటను సూచించి శంకతో)

తే. గీ. అదరుచున్న దీయెడమకన్న కటకట
యమరకార్యంబు నేభంగినైనఁ జెఱుప
సిద్ధముగనున్న విధిపాటుచెయిదములను
కదిశనుగనాను నెఱిఁగించునదియుఁబోలె.

బృహ—అమంగళము ప్రతిహతమగుఁగాక. దేవా! ఈశకునము చేతఁ దద్వృత్తాంత మెఱిఁగినయొకఁడిటు వచ్చునని తోఁచుచున్నది.

(అంతట నారదుఁడు ప్రవేశించుచున్నాఁడు.)

నార—మహేంద్రుని యానతిని స్థాణ్వాశ్రమమున కరిగి యచ్చటివృత్తాంత మఖిలమును దెలిసికొని వచ్చితినిగదా. అందుచేత నీతని సమీపించి యచటు నెలకొన్నయదంత మంతయు నివేదించెదను. (అని నడచుచున్నాఁడు.)

మహేం—(చూచి) ఇదిగో మహతీవల్లభుఁడగు నారదమునియే యిట్లు వచ్చుచున్నాఁడు. అతనికిఁ బీఠము వేయఁబడుఁగాక.

[బృహస్పతి పీఠమును వేయ నారదుఁడు కూర్చున్నాఁడు.]

మహేం—(దోసిలియొగ్గి) వేల్పులకోరిక మంగళమో యమంగళమో సెలవిండు

నార—మొదటినుండి యంతయుఁ జెప్పెదను వినుండు

మహేం—సావధానమనస్కుఁడనై యున్నాఁడను.

నార—అట్లు దేవకార్యమునిమిత్తము మఱుగుచున్న మన్మథుని, వృత్తాంతమును దెలిసికొనుతలఁపున మీయాజ్ఞానుసారముగఁ దిరస్కరణీవిద్యచే వెంబడించితిని.

మహేం—తరువాత తరువాత.

నార—అటు స్థాణ్వాశ్రమముఁ జేరి కాముఁడు వసంతునితో నిట్లనియెను.

మహేం—ఏమని?

నార—"మిత్రుఁడా! ఈహిమవన్నగరప్రాంతకాంతారములయందు నీవు విజృంభింపుము" అని.

మహేం—తరువాత నాతఁ డేమి చేసెను?

నార—చ. పెనుపవన గండుఁగోయిలలపిండులఁ గూయఁగఁ జేసి వల్లెస
ల్లలయు సమీరకందళము లందల లెత్తఁగఁ జేసి తోఁటవు
ప్పొలుతుని బాహుగర్వమును వేయిమడుంగులు పెంచి యాహిమా
చలవనభూములం దటు వసంతుఁడు కోయని యార్చ రేఁగినన్. ౨

మహేం—తరువాత తరువాత.

నార—తే. గీ. మన్మథునకు గండుఁగోయిల ల్మగువ లొసఁగు
తియ్య మామిడిచిగురులు తేనెఁ గ్రోలి
మనసు కరఁగించుపంచమధ్వనులచేత
నించువిలుకానిఁ గరుణంబు మించఁ జేసె. 3

మహేం—తరువాత తరువాత.

నార — తే.గీ. ఊఁపి చందనభూజంబు లొక్కకొంత
మంచిరేటియలలఁ గౌఁగిలించి కొంత
తమ్మిపూఁదావిఁ గొని కొంత తారసిల్లె
వల్లవల్లన మలయంపుఁ జల్లగాలి. ౪

మహేం — తరువాత తరువాత.

నార — మ. తలిర ల్డాల్చె రసాలము ల్సఖులహస్తస్పర్శను ల్పాసియు
న్గలకంఠీపదతాడనం బెసలియుం గంకేళి పుష్పించెఁ ద
త్కలగానమ్ముఁ దొలంగియుం దొడిగె మొగ్గల్గోరటుల్కేసరా
ల్వాలపెచ్చుం జవరాండ్రు కల్లుమియకుండం బల్లవించె న్వెసన్. ౫

మహేం — తరువాత తరువాత.

నార — ఉ. తుమ్మెదనారి యెక్కిడినతుంటవిలుం గ్రహియించి కేలఁగ
ర్వమ్మున మందుకొండపయిఁ బంచశరుండటు లెక్కుపూర్వఁ బా
రమ్మను మీఁజెట్టి దనరానివికారమొకండుఁ జెందె మో
హమ్మునఁ జిక్కి స్రుక్కి ప్రాణియాధికత న్మృగునమ్ములన్నియున్ ౬

మహేం — తరువాత తరువాత.

నార — వేయేల ?

ఉ. ఆదినమందుఁ దవ్వనమునందు వసించెడువారిలో మను
ష్యాదుల గెల్చునమ్మునులకైనఁ గాంతలయందు ధైర్యమ
ర్యాద నశించునట్టులు మహత్తరమోహపయోనిధాన మెం
డే గరిలేక ముంచె జగమెల్ల క్షణక్షణ వేమిచెప్పుదున్. ౭

మహే — ఈవిధమున సకలజనవికారకారణమై యావలపువెల్లి చెలఁగుచుండఁ గాముఁ డేమిచేసెను;

నార — ఆకాముఁడు రతివసంతుల తన వెంటరా నున్నత దేవదారుఖండమండపమునందు తరక్షుచర్మము పఱచిన చలువతాలయరుఁగుపైఁ గూరుచుండి యంతర్ముఖనిహితచిత్తవృత్తియు, నభ్యంతరపవననిరోధనిశ్చలాననుండును, నాసాగ్రనిహితపక్ష్మాక్షిధారుఁడు నయి నిస్తరంగ మగు రెండవసముద్రముం బోలు నాయిందుశేఖరుం గనుంగొనియె.

మహే — తరువాత? తరువాత?

నార — అనంతరము భగవంతుండగు నీలలోహితుండును జ్ఞాననేత్రముచేత జ్ఞానస్వరూపుఁడగు తన్ను సాక్షాత్కరించుకొని, పర్యంకబంధమును వదలి సమాధిం జాలించెను.

మహే — తరువాత? తరువాత?

నార — కాముఁడును వాని సందర్శనముచేఁ గరతలమునుండి విల్లు జాఱిపడుటయు నటమీఁదఁ జేయఁదగినపనిఁ జేయఁజాలక చిత్తరుబొమ్మవలె నొక్కక్షణ మూరకుండెను.

మహే — తరువాత? తరువాత?

నార — మ. కృతవాసంతలతాంతభూష యగుచున్ శ్రీకంఠు నర్చింప నా
క్షితిభృత్కన్యక యంతలోన నరుదెంచెం గన్యకామండలాం
చితయై యాతనియున్న చోటికిఁ దపశ్శృంగారవీరాధిదే
వత యొయ్యారము సౌరు నచ్చుపడఁగా బ్రత్యక్షమైనట్లుగన్.

మహే — తరువాత? తరువాత?

నార — విస్మృత నాపంచబాణుఁడు పట్టుదొరకినవానివలె నిట్టూర్పు నిగిడ్చి దృష్టి కెదురుగాకుండ నాతని వెనుకకుఁ జని యదనుకొఱ కెదురుచూచుచుఁ బొంచి కూరుచుండెను.

మహే — తరువాత? — తరువాత?

నార — పార్వతియు సుఖోపవిష్టుఁడగు నాయష్టమూర్తికిఁ దన యష్టాంగములు నేలఁ దాఁకునట్లు నమస్కరించెను.

మహే — తరువాత? తరువాత?

నార — అనురూపవరునిఁ జేపట్టుమని యామె నాచంద్రమౌళి దీవించెను.

మహే — తరువాత? తరువాత?

నార — తరువాత నాక్షణమునందే యిదియే సమయమని యామదనుఁడు సమ్మోహనాస్త్రమును వింటఁ దొడిగెను.

మహే — తరువాత? తరువాత?

నార — చ. చెలువగు మందహాసరుచిచే వికసించిన చెక్కుటద్దము
ల్గల యుమమోముదమ్మి శితికంధరుఁ డొక్కటఁ జూచెఁ జూచిన
న్వలఁదియు మైగరుర్పొడువ వెల్లడిసేయుచు భావమెల్ల సి
గ్గలము ముఖేందుబింబము బయల్పడ నించుకనిల్చెఁ జెంగటన్.

అంతట భగవంతుండగు ముక్కంటి మనోవికారమును దపోబలముచే నిరోధించి తత్కారణము నరయఁగోరి నలుదెసలం బరికించి చూచెను.

మహే — తరువాత? తరువాత?

నార — చ. కనియెన్ రుద్రుఁడు చంచరీకగుణ మాకర్ణాంతము న్లాగి మో
హన మస్త్రంబు ధనుస్సునం దొడిగి ప్రత్యాలీఢపాదంబునన్

ఘనపూర్వాంగము వంచి ముందుకు భుజాగర్వంబు దీపింపఁగన్
దనమేనుం గుఱిచేసి యేయుటకుఁ బొంత న్నిల్చుపూవిల్తునిన్. ౧౦

మహే—(భయముచే) అవశిష్టమునుగూడఁ జెప్పుఁడు.

నార—అనంతరమున మహాపితుఁడైన శూలపాణి ఫాలలోచనమునుండి జ్వాలావళి యనెడు జటలుగలయగ్ని బ్రహ్మాండము నంతను మ్రింగఁదలఁచిన ప్రళయకాలానలమువలె విజృంభించి బయలువెడలెను.

మహే—(దుఃఖముతో) ఇంకమీఁద నేమిచేయుదురో కదా.

నార—ఆపురారాతినయనానలమునకు నామదనుఁడు మిడుత యయ్యెను.

(మహేంద్రుఁడు మూర్ఛిల్ల నారదుఁ డూఱడించుచున్నాఁడు.)

మ—(తేఱిడిల్లి) హా! భువనరమణీయ! పుష్పబాణా! హా సకలజనానందనా! పురందరునిమిత్తము ప్రాణములు విడిచితివిగదా.

బృహ—దేవా విషాదము నొందకుము. కాఁదలఁచినది కాకమానదు. కానిమ్ము

మ—రతి యేమిచేసినది?

నార—రతియును మోహవశయైనది.

మ—వసంతుఁ డేమిచేసెను?

నార—చెలికాఁడగు వసంతుఁడును మోహవశుఁడయ్యెను.

మ—అట్లు మూర్ఛితులగు రతి వసంతు లేమిచేసిరి?

నార—రతియుఁ దనకన్నము న్నూఱడిల్లిన వసంతుఁడు దన్నాశ్వాసింప నతికష్టముమీఁద నెట్టెట్టో చైతన్యము నొంది యెదుటఁ బరుషపవనవికీర్యబాణపాంసుపటలమై భసితమయమై పురుషాకారముతో నున్నమగనిమేను బిగ్గఁగౌఁగిలించుకొని—

తే. గీ. కడచి చనరాని తీవ్రశోకమునఁ గుంగి
ప్రియవిరహిణియౌలకుముకి పెంటివోలె
నార్తనాదయై విలపించె నంబుజాక్షి
వెడఁదచన్దోయి కన్నీటఁ దడియుచుండ. ౧౧

మ—తరువాత తరువాత.

నార—తదనంతరము హానాథ! హానాథ! యని విలపి...... రతి నశరీర వాణి యిట్లని యూఱడించెను.

"తే. గీ. విడువు నెవ్వగ నిప్పుడు పూవిలుతు రాణి!
కడచు నెవ్వఁడు విధినియోగము? ధరిత్రిఁ
గ్రమ్మఱ జనింపఁగలఁడు నీప్రాణవిభుఁడు
హరుఁడు పార్వతిఁ బెండ్లాడునవసరమున." అని ౧౨

మ—(ఊఱడిల్లి సంతోషించినట్లు)

తే. గీ. భగ్నమయ్యెను నాకోర్కె ప్రథమమందు
మొలకలెత్తెడుఁ గ్రమ్మఱ ముమ్మరముగ
కాఱుచిచ్చున మోడయ్యుఁ గారుమబ్బు
తనుప వెండియుఁ జిగురెత్తు తరువువోలె. ౧౩

బృహ—దేవా! యశరీరవాణి సత్యమయినదియే. సర్వవిధములచేతఁ గాముఁడు పునర్జన్మము నొందఁగలఁడు.

మ—తరువాత నేమిజరిగినది.

నార—అతికష్టముమీఁద నూఱడించి రతిని సమానదుఃఖుఁడైన వసంతుఁడు తన యిలు సేర్చెను.

మ—అట్లు కాముని గథావశేషునిఁగా నొనర్చి కాలకంఠుఁ డేమిచేసెను.

నార—స్త్రీసమీపమును విడువనిచ్ఛతో నాభూతేశ్వరుఁడు భూతగణసమేతముగా నంతర్ధానము నొందెను.

మ—పార్వతి యేమిచేసినది?

నార—తే. గీ. వచ్చి గిరిరాజు సందిటఁ గ్రుచ్చియెత్తి
మూర్ఛపడి కన్నుదమ్ములు మూసికొనిన
కన్నకూఁతును గౌరినిఁ గనికరించి
యల్లనల్లన నూరార్చి యిల్లుసేర్చె. ౧౪

మ—మహాత్మా! నారద! వినఁదగినది వింటిని. ఇటమీఁద మీరెందరిగెదరు?

నార—ఈవృత్తాంతముఁ గ్రమ్మఱ సత్యలోకనివాసియగు చతుర్ముఖునకు నివేదింప బోయెదను. (అని నిష్క్రమించుచున్నాఁడు)

[అంతట రంభ ప్రవేశించుచున్నది.]

రంభ—(తనలో) కుబేరభవనమునుండి వచ్చుచు నే నోషధిప్రస్థనగరమునందు విన్న వృత్తాంతమును స్వామియగు మహేంద్రునకు విన్నవించెదను.

(అని నడుచుచున్నది.)

మహేం—(చూచి)

ఆ. వె. చంచలతను బోయు చంచలాలతవోలెఁ
దిరుగ నేర్చుపూవుఁదీఁగ వోలె
మూర్తిమంతమైన మోహవిద్యయుఁ బోలె
నరుగుదెంచు నీమృగాక్షి యెవతొ. ౧౫

(నిరూపించి) ఇది రంభగదా.

రంభ—(సమీపించి) స్వామికి జయమగుఁగాక! జయమగుఁగాక!

మహే—రంభా! ఎందుండి వచ్చుచున్నావు?

రంభ—కుబేరభవనమునుండి.

మహే—అచ్చట నపూర్వవృత్తాంత మేదైనఁ గలదా?

రంభ—నీలలోహితుని నిటలానలజ్వాలలచేతఁ గాముఁడు కథావశేషుఁ డయ్యెనని యందఱు జెప్పికొనుచున్నారు. ఇంతియగాక యోషధిప్రస్థనగరంబున నింకొకవిశేషముఁ గూడఁ గలదు.

మహే—ఆ యింకొక శేమి.

రంభ—కామదహనముచేత భగ్నమనోరథయగు పార్వతి పరమేశ్వరునే పతిగా నభిలషించి కఠినతపశ్చర్యచే దనమనోరథము నెఱవేర్చుకొనఁ దలఁచుచున్నదని.

మ—ఆ విషయమునఁ దల్లిదండ్రు లేమన్నారు?

రంభ—మేనకాదేవి యిట్లు చెప్పినది.

మ—ఏమని?

రంభ—తే. గీ. తపము చూడంగ నెంతయు దారుణంబు
మేను దిరిసెనపువ్వుఁ బోలె మృదుతరంబు
బిడ్డ! కూడనిపనిఁ దలపెట్టి తీవు
దుష్కరం బిది యందును దోఁచు నాకు. ౧౬

మ—హిమవంతుఁ డేమనియెను?

రంభ—ఆకార్యము నతఁ డనుమతించెను.

మ—రంభా! మంచివార్తఁ దెచ్చితివే నీవు నీపనిమీఁదఁ బొమ్ము.

రంభ—చిత్తము. (అని నిష్క్రమించుచున్నది.)

(తెరలో)

వైతాళికుఁడు—

మ. తనసైఁ గూరిమి నుజ్జగించి యినుఁ డంతఃబోవ దేశాంతరం
బనయుం బావిరహాగ్ని కోర్వదక సంధ్యారక్తయై తేంట్లబా
రను రుద్రాక్షలపేరు మేననిడి మ్లాయత్పంకజాతాస్యయై
తనరుం బద్మిని తన్నిమిత్తము తపోధర్మంబు గైకొన్నటుల్.

మ—(విని) మేమును సంధ్యావందన మాచరింపఁ బోవుదుము.

(అందఱు నిష్క్రమించుచున్నారు.)

ఇది తృతీయాంకము.

చతుర్థాంకము.

[అంకటముని వేషముధరించి నంది ప్రవేశించుచున్నాఁడు]

నంది—"నందీ, మన్మథదాహముచేత భగ్నమనోరథయగుపార్వతి నాయందే మనసునిలిపి మహానియమము నాచరించుచున్నది. గౌరీశిఖరమనుపేరుగల తండ్రి శిఖరమునఁ దపముఁజేయుచున్నది. తపము మొదలుపెట్టి చిరకాలమైనది. కాఁబట్టి యిప్పటికి మునివేషముఁ గైకొని నీవరిగి, యామెయాయమ మెట్టిదో, యభిలాషబంధ మెట్టిదో యామె నెచ్చెలులగు జయావిజయలమొగమున నెఱింగి మఱల రమ్ము" అని భగవంతుండగు నీలకంఠునిచే నాజ్ఞాపింపఁబడితినిగదా! అందుచేత స్వామి నియోగమును జేయుదును (అని నడచి విమర్శించి) స్త్రీలమనసులు ప్రకృతికఠినములుగదా! సందేహమేమి?

చ. చిరిసెనపూవుఁబోలె మృదుదేహమునం జెలువారుచున్న యీ
సరసిజనేత్ర చంద్రికశిలాయను గన్నుల కింపుఁ బెంపుచుం
స్థిరమతులై శిలాకఠినదేహముల న్మును లాచరించుదు
స్తరతపముం బొనర్చుటకు సందియ మొందక సాహసించెనుగా. ౧

మఱియు—

తే. గీ. హంసతూలికాతల్పంబునందు మున్ను
పండుకొను నీమె పవళించు నట్టినేల
జిలుఁగుదుప్పట్లఁ దాఁచుగున్నీ చిగురుఁబోడి
కట్టుచున్నది కఠినవల్కలము నేఁడు. ౨

తే. గీ. చాయచందనచర్చలఁ జల్లనైన
విమలధారాగృహంబుల వెలయునీమె
చేయుచున్నది తపము విశేషనియతి
మంటలెగసెడు పంచాగ్ని మధ్యమందు. ౩

(ఆ తటఁ గుసుమాపచయము నభినయించుచు జయావిజయలు ప్రవేశించుచున్నారు.)

జయ—సఖీ! విజయా! తపశ్చరణమునందుఁ గృతనిశ్చయురాలగు ప్రియసఖిగౌరి మనోరథకల్పవృక్ష మెప్పుడు ఫలించునే?

విజయ—సఖీ! జయా! కాముని గాల్చినపరుషహృదయుండును, నిష్కరుణతకు మొదటియుదాహరణము నగుపరమేశ్వరునిహృదయ మెప్పుడు తగులఁబడునో యప్పుడు ఫలించును. (అని పూవులు కోయుచున్నారు.)

నంది — ఆమె ప్రియసఖు లగుజయావిజయ లిరువురును వీరలై యుండవచ్చును. కావున సమీపించెదను. (అలాగునఁ జేయుచున్నాఁడు.)

జయ — చెలీ నాపూవులసజ్జ నిండినది. నీ దెంతవఱకు నిండినది?

విజయ — (పువ్వులబుట్టనుచూచి) నాపూవులగరిడియు సగము నిండినది. కొఱత గూడఁ బూరింపఁగలను. (అని పుష్పకరండమును బూవులతో నింపుచున్నది.)

నంది — (సమీపించి) మీకు మంగళమగుఁగాక.

ఇద్దఱు — మహాత్మా! నమస్కరించుచున్నారము.

నంది — మీ రెవ్వరు? ఎందుచేతఁ బుష్పాపచయముఁ జేయుచున్నారు?

ఇద్దఱు — మేము హిమవంతునికూఁతు రగుగౌరికి చెలికత్తెలము. తపోయత్నము సేయుచున్న యామెకు దేవపూజాపుష్పములను గోయుచున్నాము.

నంది — ఆమెకు దప మెందునిమిత్తము?

జయ — అనురూపవరునిఁ బొందవలయునని.

నంది — ఈయనురూపవరుఁ డెవ్వఁడు?

జయ — తే. గీ. ఆదిపూరుషుఁ డంచు నిత్యుఁడనియు నంచు
నెవనిఁ బ్రామిక్కులన్నియు నెఱుఁగఁ జేయు
నెవఁడు ధరియించియుండునో యెల్లయపుడు
నీశ్వరాభిఖ్యుఁడును మఱి యిందులేఖ. ౪

ఆపరమేశ్వరునే యీమాప్రియసఖి పతిగాఁ నభిలషించి మహేంద్రప్రముఖు లగులోకపాలుర నవమానించి తపముఁ జేయుచున్నది. అదియుఁగాక మన్మథుఁ గాల్చిన యీశ్వరునందలి వైరమువలనఁ బుట్టినంటికిఁ జని మిగుల నుత్కంఠిత యైనది.

నంది — అది యెట్లో చెప్పుము.

జయ — తే. గీ. మిగులఁ గృశియించి పాలినమేను గల్గి
వంగియుండిన యాననాబ్జంబుఁ గల్గి
చెలువ మఱియుండెఁ బార్వతీనళిని సేఁకు
భవుని విరహంపు గ్రీష్మతాపమునఁ జేసి. ౫

నంది — తరువాత మీసఖి యెట్లున్నది?

జయ — అవ్వలికథ వినుము.

మ. తలిరుంబాన్పుల మెచ్చబోదు ముదమంది నీవచునాచందనా
చలపుం దెమ్మెర సోఁకనీ దలుక హెచ్చం గూరెడుం బంకువె
న్నెలలం దామరపాకుపచ్చడము సేనిం గప్పనీ దౌర మై
ఛలిగొంపె వ్యసియించుచుం బొరయు నాచంద్రాస్యబల్కాఁకలన్. ౬

నంది — ఇట్లు ప్రబలమదనజ్వర యగునామె పిమ్మట నేమి చేసినది ?

ఇరువురు — అనంతరమున నేవెరవుఁ గానక తపశ్చరణముచేతఁ బరమేశ్వరు నభిముఖునిగాఁ జేసికొనఁ దలఁచి తదనుగుణంబగు తపోనియమమును నెఱపుచున్నయది.

నంది — దుర్లభవస్తు ప్రార్థనానిబంధనముఁ గలదియు సందిగ్ధఫలముఁ గలదియు నగునీతప మేలయ్యెడు ? దేవతలలో నెవనినో యొకని ననురూపవరుని గ్రహింపవచ్చును. అఖండపరముం డెన్నఁడో, కోర్కుల జయించినవారిలో నగ్రేసరుండు. అందుచేతఁ బ్రియసఖు లగుమీ రామెను హితోపదేశముఁ జేయుండు.

జయ — మహాత్మా ! మాప్రియసఖి నేను బరమేశ్వరునే పతిఁగాఁ బడయుదును. అట్లు కానినాఁ డీశిఖరమునందే కఠినతపశ్చరణముఁ జేయుచు విలీనురాల నగుదు నని నిశ్చయించుకొన్నది.

నంది — (తనలో) వినఁదగినది విన్నాఁడను. ఈవృత్తాంతమును నీలలోహితులకు విన్నవించెద. (ప్రకాశముగా) కన్యలారా ! వచ్చినట్లే నే బోయెదను.

(అని నిష్క్రమించుచున్నాఁడు.)

జయ — మేమును బ్రియసఖికిఁ బూజాపుష్పములఁ దీసికొని పోవుచున్నాము.

(అని నిష్క్రమించిరి.)

ఇది మిశ్రవిష్కంభము.

(అంతట వైష్ణికునివేషమును ధరించి శంకరుండు ప్రవేశించుచున్నాఁడు)

శంక — (తన్నుఁ జూచుకొని) ఈవేషము పార్వతిని వంచించుటకుఁ దగినదే. అదియట్లే.

మ. వెలల ముప్పేటలనూలు మూఁపున మెగంపుందోలు హస్తంబున
న్వ్రేఁతమౌ మోదుగుఁగఱ్ఱ నెన్నొసటిపై భస్మోర్ధ్వపుండ్రంబు నె
దలపైఁ బచ్చనిపెంజడల్ స్ఫటికసూత్రంబొండు ముంజేత ద
ర్భలతోఁ గూర్చు పవిత్రమొక్కటియుఁ గర్ణంబందు శోభిల్లెడున్. ౨

(ఆలోచించి)

మ. ననవిల్తుం డిటు మోహనాస్త్రమును వింటంగూర్ప సాపత్రపా
ననయై చెక్కులు మందహాసరుచుల న్భాసిల్లఁగాఁ జూపు ల
జ్జను నిట్టట్టుపరగ నగుర్వాపుగా సర్వాంగరోమోత్కరూ
పునుఁ గొన్నట్లును నిల్చెనయ్యబిరో యిప్పుండు దోఁచు నానెమ్మదిన్. ౩

కాఁబట్టి గాఢతరతరణికిరణసంతప్తమైన మేదినిని, చాతకిని, మేఘుఁ డనుగ్రహించు భాగునఁ గఠినతరతపోవిశేషతప్తురాలగు నీమెను నేనిప్పుడే యనుగ్రహించెదను, జయా

విజయులవలన నామె భావబంధము నెఱిఁగినందున నాకుఁ దెలియఁ జేయుటచే, నెన్గొనంచికొనుటకువలె నేను మాఱువేసమును ధరియించుచున్నాను.

(అని వినయముతో నమస్కరించుచున్నాఁడు.)

(అంతట జయావిజయలు సేవింపుచుండఁ దపస్సు చేయు చున్న పార్వతి ప్రవేశించుచున్నది.)

పార్వ — (ఎడమకన్నదరుటను సూచించి) ప్రియసఖులారా !

తే. గీ. సముచితానందబాష్పాళిఁ జల్లనైన
యెడమకన్ను స్పష్టమదరు నిర్హేతుకముగ
మందభాగ్యురాలను నాకు నిందువలనఁ
గలుగఁదలఁచిన శుభమేమొ తెలియరాదు.

జయ — ఓసఖీ ! పార్వతీ! స్త్రీల కెడమకన్నదరుటయుఁ బురుషులకుఁ గుడి కన్నదరుటయుఁ శుభసూచకము లని పౌరాణికులు చెప్పుదురు. అట్లు మన్మథదాహమున నిష్కారణుఁడయ్యుఁ బరమేశ్వరుఁడే మునిముఖముననో నిన్ననుగ్రహింపఁగలఁడు.

పార్వ — ప్రియసఖివచనము సత్యమగుఁగాక.

విజయ — చెలియగు జయ నిజముచెప్పినది.

శంక — (పార్వతింజూచి)

క. ఇక్కలికి కోమలాంగం
బెక్కడ దారుణము నియమ మెక్కడ? సెగలం
గ్రాక్కెడు గ్రీష్మం బెక్కడ
నెక్కడ వనజమృదుపుష్పహిమకరకళయుం- ౧౦

అహో! యీమంజుభాషిణి నన్నుద్దేశించి యెంతయుఁ దపఃక్లేశ మనుభవింపుచున్నది.

జయ — (చూచి) సఖీ పార్వతీ ! మూర్తీభవించిన బ్రహ్మచర్యమువలె నొకలేఁ బ్రాయంపుమహాపురుషుఁ డిటు మొగమై వచ్చుచున్నాఁడు.

పార్వ — అతిథులై వచ్చిన మహర్షులను మీరు పూజసేయఁదగును. నేనెప్పటివలె నియమమును నెఱపెదను. (అని మౌనము నవలంబించుచున్నది.)

శంక — (చూచి)

తే. గీ. పసిఁడి మద్విరహవ్యథఁ బొలిపోయి
చెన్నువహించు నిడు నారచీరఁ గట్టి
లేఁతసంజకెంజాయలో లీన మగుచుఁ
దనరుపాడ్యమినాటిచంద్రకళవోలె. ౧౧

(అని సమీపమునకుఁ బోవుచున్నాఁడు.)

(జయావిజయలు పీఠమును దెచ్చుచున్నారు. శంకరుఁడు గూరుచుండి మార్గాయాసము నభినయించుచున్నాఁడు.)

[పార్వతి చెలికత్తెలఁ జూచుచున్నది. సఖులు బ్రహ్మచారికి వీవనల విసరుచున్నారు.]

శంక—(చేయియెత్తి) అనన్యసామాన్యమగు మీసౌజన్యముచేతనే మామార్గాయాసము పోయినది

ఇరువురు—(విస్మయముతో) మహాపురుష యెందుండి వచ్చుచున్నారు ?

శంక—ఇపుడు కైలాసమునుండి వచ్చుచున్నాము.

జయ—అట్లయిన మహాపురుషుఁ డర్ఘ్యమును గ్రహింపుఁగాక.

శంక—మంచిది. (అని యర్ఘ్యమును గ్రహించుట నభినయించి) కల్యాణులారా ! మిమ్మొకమాట యడుగ నభిలషించుచున్నాము.

జయ—మహాత్ముల కనుమరుగాక.

శంక—ఈమె యెవ్వనికూఁతురు ? మీ రెవ్వరు ? ఎందునిమిత్త మీమె కఠిన తపముఁ జేయుచున్నది ?

జయ—ఈమె మాప్రియసఖి ; హిమవంతునికూఁతురు ; పార్వతి యనుపేరు గలది ; మే మామెకుఁ బ్రియసఖులము ; జయావిజయ లనువారము. అనురూపవరలాభము నిమిత్త మీమె యీతపముఁ జేయుచున్నది.

శంక—చ. జననము వేల్పుపెద్దయగు సారసగర్భుని సత్కులంబున ;
జనకుఁడు పూజనీయుఁడగు సర్వకులాచలభర్త. మూర్తి నె
మ్మనము హరింపఁజాలునది; మాటలు ముద్దులమాట ; లిట్టు ల
య్యును విరిబోఁడియున్నవిత మొక్కటియే యతిలోకమయ్యెడున్. ౧౨

అయిన నీ ముజ్జగములలో నీమెఁ గోరఁదగిన వరుఁ డెవ్వఁడు ?

జయ—ఉన్నాఁ డొక మహాపురుషుఁడు.

శంక—తనయందముఁ జూచుకొని యంత గర్వించిన యాకఠినచిత్తుఁ డెవఁడు?

జయ—మహాత్మా ! వినుండు ; (తే. గీ. "ఆదిపూరుషుఁడంచు నిత్యయువయంచు" అనుపద్యమును జదివి) ఆపరమేశ్వరునే యభిలషించినదై మాప్రియసఖి తపోనియమమును జరపుచున్నది.

శంక—(పార్వతితో) కల్యాణీ ! ఇది నిజమేనా ?

పార్వ—(మౌనమును విడిచి) మహాత్మా ! సఖులచేత నెట్లు చెప్పఁబడినదో యట్లె నామనోరథ మున్నది.

శంక—(తనలో) ఇపుడు నన్ను నేను నిందించుకొని యీమె మనస్స్థైర్యమును బరీక్షించెదను. (ప్రకాశముగాఁ జప్పటలుగొట్టి నవ్వి.)

చ. భసితము మేనిపూఁత పెనుపాము విభూషణ మాశ్మశానమే
బస పరిచారికాగణము పాంసుపిశాచము లెవ్వఁ భిక్షువై
మసలుట వృత్తి; యిట్టెసఁగ నమంగళచిహ్నలఁ దాల్చునంధు స
ర్వసుజను లెంతు రాపురుషుపై మది నిల్పితి వేమి చెప్పవే. ౧౩

మఱియును.—

చ. వికచపయోజతుల్యముఖి విశ్వజగత్త్రయనేత్రి బాలచం
ద్రిక హిమవన్మహాధరణిభృత్కులరత్నమ వేఁడి నీవు పా
యక పులితోలు గట్టి యనయంబు వసించు వల్లకాటియం
దకట యమంగళాత్ముఁ డగునాశితికంధరుఁ డేలఁ జెప్పుమా. ౧౪

పార్వతి — (చెవులు మూసికొని) పాపము శమించునుగాక. పాపము శమించునుగాక.

శంక — ఈవిధమున నీవు మనసునందు నిశ్చయించుకొనిన పక్షమున నింక —

క. శిరమోడి యామహేశ్వరు
వరుఁగా నీవు పడయంగవచ్చును జుమ్మీ
యరియరు రాహువునోటం
జొరఁబడు నాచంద్రరేఖ చూచెదు నేనిన్. ౧౫

పార్వతి — (ముఖవైవర్ణ్యమునిరూపించి)

తే. గీ. ప్రాఁజదువులెల్ల పూజించె వందనంబు
లేమహాత్మున కొనరించు నామహాత్ము
నిందనమొనర్పఁగడఁగిన నీదునాల్క
పగులదదియేమి యొకవేయి వ్రక్కలుగను. ౧౬

ఓసీ సఖీ! మహాపురుషనింద వినువారికిఁ జేయువారికన్న నెక్కుడుదోషము గల్గును జుమా. ఇతఁడు బ్రాహ్మణుఁడు, చేయునది నిరంకుశమగు నీశ్వరనింద; కాఁబట్టి వేఱొకతావునకుఁ బోవుదము.

(అని జాఱుచున్న వల్కలముతో మఱియొకచోటికిఁ బోవుచున్నది)

శంక — (స్వరూపమునుజూపి)

తే. గీ. గుత్తమగు నీదుచందోయి గొప్పబరువు
ముదిత నిరుపేదకౌనెట్లు మోయనోపు
నీకుఁ జేయూఁతయొసఁగెదు నేర్పుగల్గు
దాసజనుఁడైతిఁజుమి నీదు తపము మెచ్చి.

(అని పార్వతి హస్తముఁ బట్టుకొనుచున్నాఁడు.)

పార్వ—(భయవిస్మయప్రహర్షములఁ దనువు పులకింపఁ జెక్కులు చెమర్ప నేమి యుఁ దోఁచకున్నది.)

జయ—పుణ్యవశమునఁ బరమేశ్వరుఁడు సన్నిహితుఁ డయ్యె నిది మాకత్యానంద మత్యానందము.

శంక—చ. అలసటచేత సంజనితమౌ చిఱుచెమ్మటఁ గల్గి యంకుర
త్పులకసమూహము ల్గలిగి తొరనునాఁ గయి సేయఁబడ్డయు
జ్జ్వలపుచమూడలిం గలిగి భాసిలుచున్న భవల్లతాంగకమౌ
యలికులవేణి నెమ్మనము హాయిగఁ బిగ్గఁ గవుంగిలించెదన్. ౧౮

అందువలన నీమెను గాంధర్వవివాహమునఁ బాణిగ్రహణముఁ జేయనభిలషించుచున్నాను.

జయ—మహాత్మా! సకలకులాచలచక్రవర్తియు నీమె తండ్రియునగు హిమవంతుని గృహమున జరుగు వివాహకార్యమున కరుదెంచి యీమెను గ్రహింపుమని మేము వేఁడుకొనుచున్నారము. మా ముద్దుఁ జెల్లింపవలయును.

శంక—(విసుగుతో తనలో) ఇంక నేనెట్లు తాళఁగలను. (ప్రకాశముగా) మంచిది లోకాచారమును దాటఁగూడదు గదా.

జయ—అయిదుదినములలో వివాహ మెట్లగునో యట్లు జాగ్రత్త పెట్టెదము.

శంక—మూడు నాలుగుదినము లనుము. అది యుక్తమే.

గీ. ఉవిద నెడఁబాసి యుంటలో నొక్కక్షణమె
యుగుచు నున్నది కల్పసహస్రకోటి
కొన్ని నాళ్ళలో జరగంగ నున్నదీని
నెట్లు సహియింపనోపుదునా హృదయమకట.

జయ—వివాహమంగళ సంపాదనమునకు మేమింకఁ బోవుదుము.

శంక—అలాగే చేయుఁడు. మేమును సప్తర్షులను వివాహమంగళమునకొఱకుఁ బంపఁబోవుచున్నాము.

(అని యందఱును నిష్క్రమించుచున్నారు.)

ఇది చతుర్థాంకము.

పంచమాంకము.

[అంతటఁ గంచుకి ప్రవేశించుచున్నాఁడు.]

కంచు — "శిలాధరీ! పరమేశ్వరునిచే నంపఁబడి యరుంధతీసమేతులై సప్తర్షులు నిన్నటిదినమునుండే వచ్చి లగ్నవర యయినవాఁ కీదినము వివాహమంగళయోగ్యమని నిర్ణయించిరి. అందుచేత నోషధిప్రస్థనివాసులగు పౌరులకు నగరమంతయు నలంకరించునట్లు నీవు నియోగింపుము" అని సకలకులాచలచక్రవర్తి యగు హిమవంతుఁడు నాకానతిచ్చినాఁడుగదా? కావున స్వామి నియోగమును నిర్వర్తించెదను. (అని నడచి యంతటఁ జూచి)

ఓహో పౌరులారా!

చ. ప్రతిగృహతోరణప్రతతి రమ్యగతి న్గయిసేయరే, మహో
న్నతి మినుముట్టఁ గేతుపతాకల నెత్తరె, పూలఁ జల్లియం
చితగతిఁ జందనద్రవము చిల్కరె వీథుల నన్నిట న్సగ
ర్వితముగఁ బెండ్లి యయ్యెడు మహీధరరాజతనూజ కిప్పుడే.

(ఆకాశమువంకఁ జూచి) ఏమనుచున్నారు? మీరు చెప్పకమునుపే సర్వము ద్విగుణముగ మాచేత రచింపఁబడినదనియా? (అంతటఁ గనుఁగొని) అహో మాయాజ్ఞకుఁ బూర్వమే నగరము ప్రవృత్తమహోత్సవ మయ్యెను. అదిగో.

చ. పొలుపు దలిర్ప పొన్నటిబోదెలునాటి యమర్చు ద్వారసీ
మల నవచూతపల్లవసమంచితతోరణరాజి యొప్పు, మ
ర్దళములు మ్రోయు శ్రావ్యగతి, రమ్యగతిన్ ధ్వనిసేయు వీణలున్
వెలవెలఁదు ల్నగల్ మ్రోయ నృత్య మొనర్తురు నిండువేడుకన్.

ఈవైపున.

తే. గీ. మిగుల వ్యాపించెను నగరుపొగలచేతఁ
గలుగుచున్నది క్రొమ్మబ్బుకారు నేఁడు
ద్వారములఁ జెక్కఁబడె నవరత్నములచేత
జననమొందుచున్నది యింద్రచాపకాంతి.

ఇదిగో నీవైపున.

క. తెలుపై, యెఱుపై, నలుపై
పొలయునపాంగములవింత ముగ్గుల నిడుచు

న్వలుపకుచంబుల బంగరు
కలశయుగ్మల నినుమడింపఁగద యిందుముఖుల్.

(అంతటఁ జూచి)

తే. గీ. కనకరజము శోణము పిశంగరుచి దాల్చు
కుంకుమపరాగమునఁ దారకోటి చల్ల
నన్నిదిక్కుల వ్యాపించి యది యొసంగు
నుదయకాలప్రభాకరునోజఁ బురికి.

అందుచేత జరగుచున్న యీపురాలంకారము స్వామికి విన్నవించెదను.

(అని నిష్క్రమించుచున్నాఁడు)

(అంతట విహారస్థానమున నున్న హిమవంతుఁడు ప్రవేశించుచున్నాఁడు.)

హిమ — చ. నారదసూనృతం బెలిసినాఁడను నున్న మహేశ్వరుండు నా
కూఁమి యల్లుఁడౌట మదిఁగోరితి నాతనిరాక యింతకు
గౌరి తపంబుచే నతఁడు నాకు లభించెను నేఁడె పెండ్లి సే
యూలోకు నంతరాయములు మాని గతించె నదృష్టవంతుఁడన్.

(అంతట శిలాధరుఁడు ప్రవేశించుచున్నాఁడు.)

శిలా — (దగ్గఱకువచ్చి) స్వామికి జయమగుఁగాక.

హిమ — శిలాధరా! నీవు నగరమంతయు నలంకరింపఁ జేసితివా?

శిలా — దేవా! ప్రత్యేకముగాఁ బౌరు లందఱు "నీయుత్సవము స్వకీయమని యభిమానించుకొనుచుండ నగరాలంకార మెట్లు తక్కువగును? అంతయు బౌరులచేత నినుమడిగఁ జేయఁబడినది.

హిమ — శిలాధరా! పార్వతీపరిణయమహోత్సవమును దర్శించుటకు సర్వపర్వతకులంబు వచ్చినదా?

శిలా — స్వామీ! అవధరింపుముగాక.

మ. అవనీరంజనకల్పకాకృతిసురాహార్యంబు కవ్వంపుఁ బ్రో
వు నాగేంద్రుని మేనిరాపిడిని సుప్రేమందరాగంబు ను
ద్దవిడన్ శృంగములం దిశేంప్రిపక్షరోఘంబైన వింధ్యాద్రి వ
చ్చె వెసన్నిన్నన గంధమాదనముఖుల్ సేవింప శైలాధిపా.

హిమ — అట్లయినఁ గైలాసగిరి యేమి చేయుచున్నవాఁడు?

శిలా — దేవా! అతఁడు పెండ్లికొడుకు వైపుగనుక వారితోఁ గలిసివచ్చుచున్నవాఁడు.

హిమ — సరే. అయిన విశ్వావసుప్రభృతులగు గంధర్వులు వధూగణముతోఁ గూడ వచ్చుచుండిరా?

శిలా — క. చనుదెంచిరి గంధర్వులు
వనితలతోఁ గూడి వేల వల్లకు లలర
న్ఘనమగు నుత్సవసమయ
మ్మున గానముఁ జేసి నిన్నుఁ గుదికునిఁ జేయన్.

హిమ — అమరులతోఁ గూడ నచ్చరలు వచ్చిరా?

శిలా — వినుండు.

చ. నవచంచల్లతికాప్రభ ల్నభమున న్మెఱచాయి నిర్మించి క
న్గవకిపం బెసలందు నుత్పలముమ ల్గప్పించుచు న్మందహా
సవిలాసమ్మున వెన్నెల ల్పగట దిగ్జాలమ్మున న్నించుచుం
దివిజానీకముతోఁ వచ్చి గిరి చేరితిన్ స్వర్గనారాంగనల్.

హిమ — శిలాధరా! అట్లయిన నీవంతఃపురమున కరిగి కలశాబ్ధయగు కౌశికితో వచ్చిన యచ్చరలచేత వధ్వయగు పార్వతిని రగ్గణమునుండి యలంకరింపఁ జేయుమనియు, నాయలంకారప్రకారమంతయు వచ్చి నాకుఁ దెలియఁజేయుమనియుఁ జెప్పుము. అదియునుఁగాక వచ్చినవధూజనమునకును బర్వతకులమునకును సత్కారమొనర్చుటకు సకల లోకవస్తుసంభారములను నీవు సిద్ధముఁ జేయుము.

శిలా — దేవరవారిచేత నాజ్ఞాపింపఁబడిన ట్లంతయుఁ జేసెద.

(అని నిష్క్రమించెను).

(నారదుఁడు ప్రవేశించి)

తే. గీ. వెనుక మనసార నేఁ దలపెట్టినట్టి
ఘనతరంబైన నిర్జరకార్య మిపుడు
దృఢతరాంతరాయముల నతిక్రమించి
చిత్రవైఖరి ఫలియింప సిద్ధమయ్యె.

(అని నటించి చూచి) అదిగో హిమవంతుఁడు వివాహమంటపముపైఁ గూరుచున్నాఁడు. అతని సమీపించెదను. (అని దగ్గఱకుఁ బోవుచున్నాఁడు.)

హిమ — (చూచి) అదిగో నారదుఁడు (అని దోసిలి యొగ్గుచున్నాఁడు.)

నార — హిమవంతుఁడా! పూజ్యుఁడవగు నీ కభ్యుదయమే?

హిమ — ఇది మీరు నాటినబీజమునకు ఫలమే. (అని ప్రణాము వేయుచున్నాఁడు)

నార — (కూరుచున్నాఁడు.)

(అంతటఁ గౌశికిప్రవేశించి కూరుచుండి పార్వతీపరికర్మ ప్రకారము చెప్పుచున్నది.)

హిమ—అమ్మా! వత్స యలంకరింపఁబడినదా?

కౌశి—దేవా! చెప్పుచున్నాను. అంతయు వినుఁడు.

హిమ—అవహితుఁడనై యున్నాను.

కౌశి—క. అసమశ్రీభూషయై తను
వసనము ధరియించుకొన్న పసఁదుక మేన
న్వాస గుమగుమయనుతావులు
కసరెను తైలంబు రాసి [illegible]సుకతోఁడన్.

హిమ—తరువాత. తరువాత

కౌశి—తే. గీ. మేలిరవనాలగద్దియమీఁద నునిచి
వేల్పుబోటికెళులతోఁడ వెలఁదులెల్ల
మంగళస్నానతఁ జేసిరి మగువ కంత
దుందుభులమై శుభశంఖనాదము చెలంగ.

హిమ—తరువాత, తరువాత.

కౌశి—చ. చారునిమజ్జనమ్మునను స్వచ్ఛతఁ గాంచిన యాలతాంగి క
ర్పూరపరాగపాండురతఁ బొల్చెడు దువ్వలువల్ ధరించెనై
నీరదరాజిచేఁ గనువినిర్మలమై తనరారు నింగి యా
శారదశర్వరీరమణచంద్రికలన్ ధరియించుకైవడిన్.

హిమ—తరువాత. తరువాత.

కౌశి—తే. గీ. లలన చరణరాజీవంబు లక్కయానెను
లేఁత నీరెండఁ బ్రాఁత చలిర్చుచుండె
నీలమణి నూపురంబుల సొపనుచేత
గండుతుమ్మెద బారందుఁ గ్రమ్ముకొనియె.

హిమ—తరువాత. తరువాత.

కౌశి—తే. గీ. పెంచి తనాలమొలనూలు మించుఁబోఁడి
ఘనతరనితంబసీమను గట్టఁబడియె
మిన్నువంకలోని యిసుకతిన్నెమీఁద
తీరితూఁగిన బెగ్గురుబారుపోలె.

హిమ—తరువాత. తరువాత,

కాశి—అయ్యా!

తే. గీ. కుంకుమముచేతఁ గెంపారు కుచయుగంబు
కరయుగముతోడ నత్తఱిసరసుఁ గట్టి
రక్తసిందూరరజముచే నరుణమైన
కామునేనుఁగు కుంభంబునందుఁ బోలె.

హిమ—తరువాత. తరువాత.

కాశి—అయ్యా!

తే. గీ. సొగసుకాణాచి రతనాలనగల తావు
నగుమఁ దనరారుచున్న యాయతివపీను
పుష్పరత్నసంతతితోడఁ బోలుపుమీఱు
శంఖనిధి నించుకేనియు సరకుగొనదు.

హిమ—తరువాత. తరువాత.

కాశి—తే. గీ. జలజలోచనకర్ణపార్శ్వములయందు
గాంచి ముత్యాలకమ్మ లమర్పఁబడియె
తారల వదనపద్మంబు సేవింపవచ్చు
చంద్రమండలద్వితయంబు చందమునను.

హిమ—తరువాత. తరువాత.

కాశి—తే. గీ. కమలపత్రాక్షి తెలిసోగకన్నుఁగవకుఁ
గాటుకను దిద్దుతఱిఁ జెలికత్తెచేయి
పెద్దయుంబ్రొద్దు నెపనెప విశ్రమించి
చివరకట్టెటో కెంగంటి చెంతఁ జేరె.

హిమ—తరువాత. తరువాత.

కాశి—తే. గీ. కాంచనాంగి లలాటభాగంబునందు
గన్యయాసమైన మంచిగంధంపుబొట్టు
దిద్దినదియయ్యె విపులకాంతిప్రదముగ
నునుమసాణపు తెలుపొందు గుబ్బగొనుగు.

హిమ—తరువాత. తరువాత.

కాశి—తే. గీ. మహిమలను దాఁకుచున్నట్టి మాగవకుచులు
మృదులమందారకుసుమగర్భితమనోజ్ఞ

వేణికాబంధముగఁ జుట్టి పెద్దపొద్దు
కన్ను మూయక చూచిరి కాంతలెల్ల.

హిమ — తరువాత. తరువాత.

కాశి — తే.గీ. మేనితొడవు లంగములకు మెఱుఁగు దెచ్చు
ననుట లోకపరివాదమే యగును గాని
యరసిచూడంగఁ బూఁబోఁడి యంగకములె
భూషణమ్ముల కొక వింతమురువు దెచ్చె.

హిమ — ఇట్లయిన పత్ని మీసాన్నిధ్యవిశేషము చేతనే యంతలెస్సగా నలంకరింపఁబడినది.

(తెరలో)

మ. విలుఠన్మందరకందరాహతివలద్విస్తారదుగ్ధాబ్ధిగ
ర్జలసద్వీచిపరంపరార్భటులకున్ ద్వైతండికంబై రోద
స్స్థలశైలేంద్రగుహల్ ప్రతిధ్వనుల సంక్షోభంబు నొందంగ ని
శ్చలనాదంబయి మ్రోగు నొక్క సురనిస్సాణాళి సాటోపమై.

(అందఱు తొందరతో నాలకించుచున్నారు.)

[మరలఁ దెరలో]

మ. చను పార్శ్వంబున నింద్రిరతోఁ జనుమా చక్రి విధీ చెప్ప స్వ
స్తి ని; వేపల్కురె రుద్రముఖ్యులు మునుల్ ! శేషాహిం ధత్రిమ్ముగ
మ్మ్రిన శీతాంశులు చామరంబులిడరే; హృత్ప్రీతిగా రండికన్
మునుమున్ రుద్రగణంబ ! యోషపన యింపుల్ పుట్ట వీవంగదే.

హిమ — మహాత్మా ! నారద ! దేవతల కోలాహలమువలె వినంబడుచున్న దేమి ?

నార — సకలజగదుత్పత్తిస్థితిప్రళయప్రకటీకృత మహామహిముఁడై సకల చ చరగురుఁడై యున్న వియల్లుఁడు శుభవివాహవేషముతో నిటే వచ్చుచున్నాఁడు. ఈ మహాకలకల మాతనిముందు నడుచుచున్న నందీశ్వరుని ప్రోత్సారణధ్వని. కావు నీవర్ఘ్యపాణివై భగవంతుఁ డగు నిందుశేఖరు నెదుర్కొనుము.

[వివాహవేషమును ధరించిన శంకరుఁడును దేవసంఘమునుఁ బ్రవేశించుచున్నారు.]

శంకరుఁడు — (విష్ణుతో) ఈ యోషధిప్రస్థనగర మమరావతికన్న మిన్న శోభిల్లుచున్నది.

విష్ణు—మహేంద్రునికన్న మహీధరుఁడు తక్కువవాఁడా యేమి?

హిమ—(అర్ఘ్యపాణియై సమీపించుచున్నాఁడు.)

శంక—(చూచి) శైలరాజు నన్నెదుర్కొనుచున్నాఁడు. కావున వాహనము దిగిపోదము. (అని అట్లు చేయుచున్నాఁడు.)

హిమ—తే. గీ. గోచరుఁడు గాఁడ చర్మచక్షులకు నేన
పౌరుషేయ వాక్కులకేనిఁ బట్టనంది
యెవ్వఁడామహుఁనల్లగా నిపుడుపహియ
నెన్ని పున్నెము ల్సలిపితి మున్ను నేను.

(అని సమీపించుచున్నాఁడు.)

శంక—(చూచి)

తే. గీ. అతిథరంబైన చరణవిన్యాసమునను
క్షితిని నిమ్నోన్నతముబలెఁ జేసి శివయ
సరణిఁ దవవారలకు నేర్పుకరణి నదిగో
న న్నెదుర్కొనుచున్నాఁడు నగవిభుండు.

(అని యెదురుగా వచ్చుచున్నాఁడు)

హిమ—(అర్ఘ్యమిచ్చుచున్నాఁడు.)

శంక—(సప్రణామముగా గ్రహించుచున్నాఁడు.)

హిమ—(సిగ్గుతో తలవంచుచున్నాఁడు.)

(అట్లుని ముందుంచుకొని హార విరించి ప్రముఖులు నడచుచున్నారు.)

బృహ—మహాత్మా! వివాహమంటప మెక్కడ?

హిమ—ఆచార్యా! ఇక్కడె నిక్కడె.

(అందఱును బోవుచున్నారు)

బృహ—హిమవానుఁడా! సుముహూర్తము సమీపించినది. అందుచేతఁ బెండ్లి ను దోడ్కొనిరమ్ము.

హిమ—(తెరవంకఁ దిరిగి చూచి) అమ్మా! ఇటు; ఇటు.

[అంతట జయావిజయలతోఁ బార్వతి ప్రవేశించుచున్నది.]

పార్వతి—(తనలో) నేఁడెగదా నామనోరథకల్పద్రుమము ఫలియించును.

జయ—(నవ్వుచు) చెలీ! పార్వతీ! ఇంతవఱకే మేము నీచెలికత్తెలముసుమా.

పార్వతి—(అనూయతో) ఓసీ! విజయా! ఇది యేమనుచున్నదే?

విజయ—సఖి పార్వతీ! ఈమె సరసాలాపకుశలత్వముఁ జూపుచున్నది.

(అని సమీపించుచున్నది.)

బ్రహ్మ—(విష్ణుతో) మహాత్మా! దేవతలందఱు భూతగణముతో సముచితాసనములఁ గూరుచుందురుగాక.

(అందఱు నట్లు చేయుచున్నారు.)

హిమ—మావైపున వచ్చిన కులపర్వతములు! కైలాసముతో నెడమప్రక్కం గూరుచుండుఁడు. (కులపర్వతము లట్లు చేయుచున్నవి.)

శంక—(పార్వతిం జూచి తనలో)

తే. గీ. మోహన వివాహవేషంబుఁ బూనుకతన
సొబగుమీఱు నీయొప్పులనాగ చూపుచేత
నామనంబందునారా మన్మథసహస్రములను
గల్పించుచున్నదివోలెఁ బొలుచుచుండె.

బృహ—శంకరా! పెండ్లికొమార్తెతో నీవీవేదికమీఁదఁ దూరుపు మొగముగాఁ గూరుచుండుము.

(శంకరుఁడు పార్వతీసమేతముగాఁ గూరుచున్నాఁడు.)

శంక—(తనలో)

తే. గీ. అసమలావణ్యకౌముదీవిసర యగుచుఁ
గూర్చిపండువు నేత్రచకోరములను
యీముదిత మేరదాఁటించు నామనమును
చంద్రముఖకళ యాదుగ్ధజలధినట్లు.

బృహ—(అగ్ని ని ప్రజ్వలింపఁజేసి) శంకరా! నీచేతితోఁ బార్వతిహస్తమును బట్టుకొమ్ము.

శంక—(అట్లు చేయుచున్నాఁడు.)

పార్వతి—(పులకోద్భేదము నభినయించుచున్నది.)

శంక—(తనలో)

తే. గీ. కేలుపట్టినమాత్రన నీలతాంగి
పులకరించినయంగము ల్గనిగి పొలిచె

నభినవవసంతసమయసమాగమమున
మొగ్గదొడిగిన క్రొమ్మావిమోక వోలె.

బృహ—వధూవరు లగ్నిహోతృనకుఁ బ్రదక్షిణ మొనర్తురుగాక.

(ఇద్దఱు నట్లు చేయుచున్నారు.)

పార్వతి—(శంకరునిఁ జూచుచున్నది.)
శంక—(పార్వతినిఁ జూచుచున్నాఁడు.)
పార్వతి—(దృష్టి మరలించుచున్నది.)
శంక—(తనలో)

తే. గీ. చూడఁ దమకించుచున్న యీసుదతిదృష్టి
మాటిమాటికి సిగ్గున మరలుచుండె.
మొదల నేటినీటివఱద కెదురుపోయి
మరలివచ్చెడు బేడిసమాడ్కిఁ దనరి.

బృహ—(పార్వతిచేతిచే లాజహోమముఁ జేయించుచున్నాఁడు.)
పార్వతి—(పొగగ్రమ్ముటచే శ్రమ నభినయించుచున్నది.)
శం—(తనలో)

ఉ. చెమ్మటచేతఁ బత్రములు చెక్కులపై దిగజారఁగాఁ బొగ
గ్రమ్ముటఁ గాటుకల్గరఁగి కన్గవ రక్తిమఁ జూపఁగా విలా
సమ్మునకై ధరించినపస తలతాంతము వాడ నీమె యా
స్యమ్ము మదీయచిత్తమున సల్పు నొకానొకరాగముద్రణ

బృహ—శంకరా! నీవుపార్వతీపాదపద్మమును జేతులతో సన్నికంటిమీఁద నుంచుము.

శంక—(చిఱునగవు మొగముతో నూరకున్నాఁడు.)

కులపర్వతములు—(సంభ్రమముతో) మహాత్మా! ప్రమాణభూతుఁడగు పురోహితుఁ డాజ్ఞాపించినట్లు చేయవలయును.

భూతగణము—(సంభ్రమముతో) కులగిరులారా! త్రిలోకనియంతయగు భగవంతుఁడు నీలలోహితుఁ డెట్లాజ్ఞాపింపఁబడుచున్నాఁడు?

బ్రహ్మ—(నవ్వుచు నుభయులను వారించి) సర్వజననియామకము, స్వతఃప్రమాణభూతమునగు వేదమే యిట్లు విధించుచున్నది. కావునఁ జెప్పినట్లు చేయుము.

శంక — (ముడుచుకొన్న చేతులతోఁ బార్వతీపాదపద్మమును సన్నికంటఁ మోపుచున్నాఁడు.)

బృహ — (విధిశేషమును సమాప్తముచేయుచున్నాఁడు.)

(శంకరుఁడుఁ బార్వతియుఁ బ్రహ్మకు నమస్కరించుచున్నారు.)

బ్రహ్మ — (చేయెత్తి)

తే. గీ. అన్ని జగముల పాలితంబు లైనమీకు
నెగడుత ననన్యసులభమౌ నింపు ప్రేమ
భువనజాలార్తిహారమూర్తి ప్రాపించుఁ గాత
తారకఘ్న, షడ్వదనకుమారుఁ డొకఁడు.

(అని దీవించుచున్నాఁడు.)

వృద్ధస్త్రీలు — (ప్రవేశించి)

తే. గీ. ఒండొరులకుఁ దుల్యసురూపయుతుల రగుచు
నతులబద్ధానురాగులైనట్టి మీకు
వెన్నెలకుఁ జందమామకు వెలయురీతి
యిట్టిదనరాని యొక ప్రేమ పుట్టుఁగాత.

(అని యార్ద్రాక్షతలు చల్లుచున్నారు.)

నార — (లేచి దోసిలియొగ్గి) దేవా! దేవకార్యమునిమిత్త మపరాధ మొనర్చి మన్మథుని మరల శరీరధారిగను దమ చరణారవింద సేవకునిగను ననుగ్రహింపుము.

శంక — మీ కెట్టు లిష్టమో యటు లగుఁగాక!

(అంతట రతీవసంతులతోఁ బూర్వాధిక విగ్రహుఁడై కాముఁడు ప్రవేశించుచున్నాఁడు.)

అందఱు —

మ. వలపుం దియ్యఁదనంబు చిప్పిలు మహోత్పల్లంబు విల్కోల రా
జిల నమ్మాధవుచేయిపట్టుకొని వచ్చెన్ వీఁడె యాకార త
త్కళులకాంతాసహితంబు రుద్రనయనక్రూరాగ్ని దగ్ధాంగుఁ డా
తఱి రుద్రుల్వెల్లుఁడై తొంటికన్నఁ గనునందంబైనరూపంబుతోన్.

అందఱు — (విస్మయము నిరూపించుచున్నారు.)

హిమ —

శా. శ్రీకల్యాణగుణావదాతఁ దనయన్ జేపట్టె విశ్వాత్ముఁ డా
శ్రీకంఠుండు మదీయపూర్వసుకృతోద్రేకంబున న్నం డెడున్

నాకశ్రేణి మనోరథంబులు స్ఫురన్నవ్యాకృతిం దాల్చుచున్
లోకానందకరుండు మన్మథుఁడు సల్పు న్వొందెఁ గన్పండువున్.

శంక — ఇంకను నీకేమి కావలయును ?

హిమ — సకలమనోరథములు సిద్ధించినవారి కింకనుఁ గోరిక యేముండును ? నిట్లగుం గాక !

భరతవాక్యము.

మ. తనరన్లోకము లన్నియుం గురియుఁగాత న్వృష్టి నింద్రుండు పం
డినసస్యమ్ముల భూతధాత్రి పులకాన్వీతం బగుంగాత స
జ్జనసంపత్తులు విఘ్నము ల్దొలఁగుచు న్బాగు న్జగత్ప్రీతిగా
ననయం బీవుత మాకు సౌఖ్యములు నిత్యానందుఁ డీశుం డొగిన్.

సమాప్తము.

శ్రీ విద్యానిలయముద్రాక్షరశాల, రాజమహేంద్రవరము:— 1919.

బ్రహ్మశ్రీ చిలకమర్తి లక్ష్మీనరసింహముగారిచే రచియింపఁబడి

విక్రయింపఁబడు గ్రంథముల వివరము.

గయోపాఖ్యానము (నాటకము) Ely. Training School Text 1916	0	10	0
ప్రసన్నయాదవము (నాటకము) Revised	0	8	0
పారిజాతాపహరణము (నాటకము) డిటో	0	8	0
స్వప్నవాసవదత్త (నాటకము)	0	8	0
మధ్యమవ్యాయోగము (నాటకము)	0	2	0
సుధాశరచ్చంద్రము (నవల) Dutt's Lake of Palms	1	0	0
సౌందర్యతిలక	1	0	0
హేమలత (నవల) Inter Text 1916	0	12	0
అహల్యాబాయి ,,	0	12	0
రామచంద్రవిజయము (నవల) S. S. L. C. Text 1915	0	10	0
మహాపురుషుల జీవితములు (మొదటిభాగము)	0	12	0
డిటో (రెండవభాగము)	0	10	0
డిటో (మూడవభాగము)	0	12	0
బెంజామిను ఫ్రాంక్లిన్	0	3	0
నందచరిత్ర	0	4	0
రాజస్థానకథావళి (మొదటిభాగము)	0	14	0
డిటో (రెండవభాగము)	0	14	0
భారతకథామంజరి	0	8	0
కృష్ణవేణి	0	6	0
మణిమంజరి (నవల)	0	6	0
గోదావరిమండలసభ	0	1	0
వినోదములు (రెండుభాగములు)	0	8	0
డిటో (మూడవభాగము)	0	6	0

వలయువారు—

సన్‌లైట్ బుక్కు డిపో,

రాజమండ్రి.